RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




05 అక్టోబర్ 2024 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:108

## తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై విచారణ..

## స్వతంత్ర సిట్ కు సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ తిరుమల లడ్డూ వివాదంపై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో స్వతంత్ర సిట్ తో విచారణ జరిపించాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టగా ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఆదేశించింది. కొనసాగాలా లేక సిట్ విచారణపై తమకు ఎలాంటి సందేహాలు లేవు అని సుప్రీంకోర్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. అయితే, సిట్పై పర్యవేక్షణ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అయన వాదనతో ఏకీభవించిన అత్యున్నత న్యాయస్థానం స్వతంత్ర దర్యాప్తు జరిగితే మంచిదేనని అభిప్రయాపడింది.. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు సంస్థలో ఐదుగురు సభ్యులు ఉండాలని తెలిపింది. ఇందులో సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక నిపుణుడు ఉండాలని న్యాయమూర్తులు పేర్కొన్నారు. బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైఎస్ఆర్సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, రచయిత సంపత్ విక్రమ్, ఓ టీవీ ఛానల్ ఎడిటర్ సురేష్ ఖండేరావు చౌహాన్కే దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు విచారణ జరిపింది.

## విద్యుత్ సంస్థల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను భర్తీకి ప్రభుత్వం కసరత్తు

### లెక్కలు తేలిన వెంటనే నోటిఫికేషన్లు జారీ చేసే అవకాశాలు


వార్తా 2 లో

## షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కాన్క్లేవ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతున్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

వార్తా 2 లో

## మూసీ అభివృద్ధి నిధి కింద వేయి కోట్ల కెటిఆర్ వేయి కోట్ల రూపాల లోన్లు

### ఎవరెన్ని విమర్శలు చేసినా మూసీ నది ప్రక్షాళన జరిగి తీరుతుంది

### స్పష్టం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 4 ఎవరెన్ని విమర్శలు చేసినా మూసీ నది ప్రక్షాళన జరిగి తీరుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మూసీ అభివృద్ధి నిధి కింద వేయి కోట్ల రూపాల లోన్లు తీసుకున్నారన్నారు. ఇప్పుడు తాము అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ లోని నోవాటెల్ లో శుక్రవారం నిర్వహించిన అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమయావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాచారం, జీడిమెట్ల వంటి ప్రాంతాల్లోని పరిశ్రమలు మూసీలో వ్యర్థాలను వదుతున్నాయన్నారు. మూసీ దుర్వాసన, మహమ్మారి రోగాలకు ప్రజలు బలవుతున్నారన్నారు. సబర్మతి, నమామి గంగే ప్రాజెక్టులు చేసినట్లు మూసీని ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జిహెచ్ఎంసిని నాలుగు ప్రధాన కార్పొరేషన్లుగా విభజించబోతున్నామన్నారు. కెసిఆర్ కాళేశ్వరం నిర్మిస్తే అది కాస్తా కూలిపోయి రూ. 2 లక్షల కోట్లు గంగపాలైందన్నారు. అయితే మూసీ సుందరీకరణకు రూ. 1.50 కోట్లా? అని అదే కెసిఆర్ ప్రశ్నిస్తున్నారన్నారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారన్నారు. డిపిఆర్ సిద్ధం చేయకముందే కెటిఆర్ ఆరోపణలు చేయడం ఏమిటని నిలదీశారు. ఎట్టి పరిస్థితిలో మూసీ ప్రక్షాళన చేసితీరుతామన్నారు. రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నామన్నారు. ఈ రోడ్డు తెలంగాణలో 50 శాతం కవర్ చేస్తుందన్నారు. రాబోయే నవంబర్ నెలలో టెండర్లను పిలుస్తామన్నారు. 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు.




## మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు..

## నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా



హైదరాబాద్ అక్టోబర్ 4 అక్కినేని కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో అక్కినేని నాగార్జున పరువు నష్టం దావా వేశారు. సెక్షన్ 356 బీఎన్ఎస్ కింద చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. అయితే న్యాయమూర్తి సెలవులో ఉండటంతో విచారణ వాయిదా పడింది. సోమవారం దీనిపై విచారణ జరుగనుంది. మంత్రి సురేఖ మీడియా సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో, టీవీల్లో, పత్రికల్లో ప్రధానంగా వచ్చాయని నాగార్జున తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ కథనాల క్లిప్పింగులను కోర్టుకు సమర్పించారు. మంత్రి వ్యాఖ్యలతో తాను షాక్‌కు గురయ్యానని, అక్కినేని కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించారని పిటిషన్‌లో వివరించారు. కేటీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని, కన్వెన్షన్‌హాల్ కూల్చడానికి, మంత్రి వ్యాఖ్యలకు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. కన్వెన్షన్ సెంటర్ తనకు (నాగార్జున) చెందినదని, నాగచైతన్య-సమంత విడాకులకు లింక్ లేదని, కేటీఆర్‌పై నిందారోపణలు చేసి అక్కినేని కుటుంబానికి ఉన్న పరువుకు నష్టం కలిగించేలా ఆమె వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. జాతీయ చానళ్లు కూడా మంత్రి మీడియా సమావేశాన్ని ప్రసారం చేశాయని తెలిపారు. బిగ్‌బాగ్ హోస్ట్‌గా, సినిమా హీరోగా, నిర్మాతగా తనకు, తమ కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్ఠలను పాడుచేసేలా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయని, కావాలని ఆమె తమ కుటుంబాన్ని టార్గెట్ చేసి మాట్లాడారని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని, కేసు నమోదు చేసి వాస్తవాలను వెలికి తీయాలని కోర్టును కోరారు.

## రాజగోపురానికే అంకితమయేల వన దుర్గమ్మ తల్లి

### మూడురోజులుగా తగ్గని నీటి ప్రవాహము

### ప్రధాన ఆలయం ముందు పొంగిపొర్లుతున్న వరద

### రాజాగోపురంలో కొనసాగుతున్న పూజలు





ప్రముఖ పుణ్యక్షేత్రమైనా ఏడుపాయల దుర్గాభవానీ అమ్మవారి ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. గత వారం రోజులుగా ఎగువ ఉన్న సింగూరు డ్యామ్ నుండి వస్తున్న నీటి ప్రవాహం తగ్గక పోవడం తో నది ఏడు పాయలుగా చిలుకొని ఆలయ ప్రాంగణం నుండి ప్రవహించడం తో ప్రధాన ఆలయాన్ని మూసి అమ్మవారికి రాజగోపురం లోనె పూజలు కొనసాగిస్తున్నారు భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి మంజీర నదికి వరద పోటెత్తి, ఆలయం వరద నీటిలో చిక్కుకుపోవడం పరిపాటి. అయితే ప్రస్తుతం దసరా వేడుకలలో భాగంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జరగాల్సి ఉండగా.. వరదనీరు అడ్డంకిగా మారింది. దీంతో గర్భగుడి మూసివేసి రాజగోపురంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. రెండవ రోజు గాయత్రీదేవి అలంకారంలో ఏడుపాయల అమ్మవారు దర్శనం ఇచ్చారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేసునీతలక్ష్మారెడ్డి



**ప్రజాబలం కొల్చారం మండలం04** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భాగంగా రంగంపేట గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గాయత్రి దేవి అవతారంలో రెండవ రోజు భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు వేద పండితులు పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా అధ్యక్షులు అధ్యక్షులు సంతోష్ రావు రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ తాజా మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి సోమనరసింలు మల్లేశం చిట్యాల యాదయ్య రంగంపేట ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాబలం

## 05 అక్టోబర్ 2024 శనివారం


## యువతలో కొత్త ఆశ చిగురించేనా!

శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో జన విముక్తి పెరుమన (జె.వి.పి) నాయకత్వాన ఏర్పడిన నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) కూటమి గెలుపొందింది. గత పదేళ్లుగా వామపక్ష పార్టీ అయిన జె.వి.పి కి నాయకత్వం వహించిన దిసనాయకె, తనతో పాటుగా బరిలో ఉన్న 37 మంది అభ్యర్థులపై గెలుపు సాధించి, అధ్యక్ష పదవిని చేపట్టాడు. ఆయన ఓడించిన వారిలో ఇప్పటి వరకు అధ్యక్షునిగా ఉన్న యునైటెడ్ నేషనల్ పార్టీ (యు.ఎన్.పి) నాయకుడు రణిల్ విక్రమ సింఘేతో పాటు, రెండవ స్థానంలో గట్టి పోటీనిచ్చిన సమాగి జన బాలవేగవ (ఎస్.జె.బి) అభ్యర్థి సజిత్ ప్రేమదాస ఉన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా శ్రీలంక ఎన్నికలను, రాజకీయాలను శాసించిన రెండు పార్టీలు పోదు జన పెరుమన (ఎస్.ఎల్.ఎల్.పి), యు.ఎన్.పి లకు ఈ ఎన్నికలలో గట్టి దెబ్బ తగిలింది. మొత్తమ్మీద చూస్తే, దిసనాయకె గెలుపును చారిత్రిక విజయంగా చూడాల్సిందే. శ్రీలంక చరిత్రలో మొట్టమొదటిసారి, మార్క్సిస్టు చరిత్ర ఉన్న ఓ రాజకీయ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందింది. అందరూ ఎ.కె.డి అని పిలిచే, దిసనాయకె కొలంబోకి దూరంగా, ఉత్తర-మధ్య శ్రీలంకలోని ఓ శ్రామిక వర్గ కుటుంబంలో 1968లో పుట్టాడు. ఆయన శ్రీలంక విద్యార్థి ఉద్యమంలో, తరువాత జె.వి.పి కార్యకర్తగా రాజకీయ పరిణితి చెందాడు. ప్రపంచంలో మొట్టమొదటి మహిళా దేశాధ్యక్షురాలైన సిరిమావో బండార నాయకె కుమార్తె, 1994 నుండి 2005 వరకు శ్రీలంక అధ్యక్షురాలిగా ఎన్నికైన చంద్రిక కుమార తుంగతో 2004లో జె.వి.పి కి పొత్తు కుదిరింది. కుమార తుంగ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న దిసనాయకేకి అప్పుడే మంచి కార్యదక్షుడిగా పేరొచ్చింది. ఆయన హయాంలో శ్రీలంక వ్యవసాయ విధానంపై దేశంలో అప్పట్లో విస్తృతంగా చర్చలు జరిగాయి. దిసనాయకె 2019లోనూ ఎన్‌పిపి తరపున అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేశాడు.

శ్రీలంక రాజధాని కొలంబో వీధుల్లో 2022లో జరిగిన 'అరగలయ' నిరసనకారులు అధ్యక్షుడి ఇంటిని చుట్టుముట్టి ఆక్రమించడం, ఆ పరిస్థితుల్లో అధ్యక్షుడు గొటబయ రాజపక్సే కొలంబో వదిలిపోవాల్సి రావడం తెలిసిందే. 2022 నాటికి పూర్తిగా సన్నగిల్లిన ప్రజల ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, తిండి, చమురు, మందుల వంటి అత్యవసర వస్తువుల కొరత-ఈ అరగలయ (నిరసనలు) వెనుక ఉన్న కారణాలు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీలంక ప్రభుత్వం విదేశీ అప్పులను తీర్చలేక చేతులెత్తేసింది. గొటబయ రాజీనామా తరువాత, అమెరికా కూటమి పట్ల సుముఖంగా ఉంటూ శ్రీలంకలో సరళీకరణ ఆర్థిక విధానాల అమలుకు ఆద్యుడైన విక్రమ సింఘే అధ్యక్ష పదవిని ఆక్రమించాడు. ప్రజాసమ్మతం లేని విక్రమ సింఘే పాలనలో, భారీ నిరసనలకు కారణమైన ఏ ఒక్క సమస్యని తీర్చే ప్రయత్నం జరగలేదు. విక్రమ సింఘే ప్రభుత్వం 2023లో అంతర్జాతీయ విత్త సంస్థ (ఐ.ఎం.ఎఫ్) ముందు మోకరిల్లి 2.9 వందల కోట్ల డాలర్ల అప్పు పొందింది. ఇలా షరతులతో కూడిన అప్పు ఇచ్చి శ్రీలంక ఆర్థిక వ్యవస్థలో కల్పించుకోవడం, గత అరవై ఏళ్లలో ఇది పదిహేడవ సారి. ఐ.ఎం.ఎఫ్ కూడా షరతుల్లో భాగంగా విద్యుత్ సబ్సిడీలకు భారీ కోత పెట్టి, వస్తువులపై వేసే వాల్యూ యాడెడ్ టాక్స్ (వ్యాట్)ని రెండింతలు చేసి 18 శాతానికి తెచ్చింది. ఈ పరిస్థితిలో ఐ.ఎం.ఎఫ్ షరతుల వల్ల, ముందు వెనుకలు చూడకుండా విచ్చలవిడిగా అధిక వడ్డీలకి అప్పులిచ్చిన అంతర్జాతీయ విత్త వ్యాపారులకు ఎటువంటి నష్టం కలుగలేదు. అప్పుల భారం మాత్రం శ్రీలంక కార్మిక వర్గంపై పడింది.

ప్రజలను కడగళ్లకు గురిచేస్తున్న ఈ ఐ.ఎం.ఎఫ్ ఒప్పందాన్ని తిరగ రాయించి%ొ%ప్రజల మీద భారం తగ్గించి, అప్పులిచ్చిన తరువాత ఆ రిస్కు భరించవలసిన బాధ్యత ఉన్న అంతర్జాతీయ విత్త పెట్టుబడిదారులచే అప్పు తరుగుకి ఒప్పించే దిశగా అడుగులు వేస్తామని దిసనాయకె అంటున్నారు. ఆదాయ పన్ను పరిమితిని తగ్గించి, నిత్యావసర వస్తువులపై విక్రమ సింఘే ప్రభుత్వం వేసిన పన్నులను వెనక్కి తీసుకుంటామని వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాలను నిలబెట్టుకుని, సంస్థాగతంగా వేళ్లూనుకొని ఉన్న అవినీతిని అదుపు చేయగలిగితే, దిసనాయకె శ్రీలంక రాజకీయాలపై గట్టి ముద్ర వేస్తారు. అంతర్యుద్ధం వల్ల గాయపడిన శ్రీలంక సమాజానికి, పెద్ద రాజకీయ పార్టీల చేత భంగపడి ఉన్న శ్రీలంక ప్రజలకు ఊరట కలిగించిన వారవుతారు.

జన విముక్తి పెరుమన (పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్-పి.ఎల్.ఎఫ్) 1965లో ఒక మార్క్సిస్ట్-లెనినిస్టు పార్టీగా ఏర్పడింది. రోహన విజెవీర (1943-1989) నాయకత్వాన జె.వి.పి, శ్రీలంకలో పాతుకుపోయిన సంస్థాగత ప్రజా వ్యతిరేక వ్యవస్థపై రెండు మార్లు (1971లో ఒకసారి, 1987 నుండి 1989 మధ్య మరోసారి) సాయుధ తిరుగుబాటు లేవనెత్తింది. ఈ రెండు తిరుగుబాట్లను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసింది. ఈ క్రమంలో వేలాదిమంది చనిపోయారు. రోహన విజెవీర కూడా హత్య గావించబడ్డారు. ఈ ఘటనల తరువాత 1989లో జె.వి.పి, సాయుధ పోరాటం విరమించుకుని ఎన్నికల ప్రజా రాజకీయాలలో పాలు పంచుకోవాలని నిర్ణయించింది. అప్పటి తిరుగు బాటులో ఎందరో ముఖ్య నాయకులను కోల్పోయిన స్థితిలో, సోమవంశ అమెర సింఘే (1943-2016) నాయకత్వాన జె.వి.పి పార్టీ పునర్నిర్మాణం చేపట్టింది. అమెర సింఘే తరువాత దిసనాయకె నాయకత్వంలో జె.వి.పి ఎన్నికల బరిలో ఉంటూ, ప్రజల్లోకి తమ సోషలిస్టు ఆర్థిక, సామాజిక విధానాలను తీసుకుపోతూ పార్లమెంటరీ రాజకీయ పార్టీగా ఎదిగింది. దిసనాయకె జె.వి.పి రెండో తరం నాయకులు. పార్టీ సంస్థాగత నాయకత్వం కన్నా%ొ%ఓ ఇరవై ఏళ్ల తర్వాత వచ్చిన ఈ ప్రస్తుత నాయకత్వం%ొ%గత ముప్పై ఏళ్లుగా తమ రాజకీయాలను, సిద్ధాంతాలను శ్రీలంక శ్రామిక, రైతు, పేద వర్గాలలోకి తీసుకెళ్లడంలో ముందడుగు వేసింది. కానీ మరోవైపు శ్రీలంక తమిళుల పట్ల జె.వి.పి విధానంపై అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అంతర్యుద్ధ సమయంలో, ఎల్.టి.టి.ఇ సాయుధ వేర్పాటువాదం పట్ల అవలంబించాల్సిన విధానం పట్ల జె.వి.పి వైఖరి సింహళ జాతీయవాదులకి దగ్గరగా ఉంది. తమిళుల విషయంపై, కొందరు జె.వి.పి నాయకులు అప్పుడప్పుడు బయల్పరిచే సింహళ మితవాద ధోరణిపై ప్రశ్నలు ఇంకా ఉన్నాయి. మితిమీరిన లంచగొండితనం, అవినీతి, కుటుంబ రాజకీయాలతో విసుగెత్తిన ప్రజలు దిసనాయకె వ్యక్తిగత నిజాయితీ, నిరాడంబరత లకు ఆకర్షితులు అయ్యారనడంలో సందేహం లేదు. తమిళ, సింహళ స్పర్థలు ఇకపై రాజకీయాలను శాసించకూడదన్న ఆయన వైఖరి కూడా ప్రజల అంగీకారం పొందింది.

గత కొన్నేళ్లుగా పార్టీ పునర్నిర్మాణం జరిగిన క్రమంలో, ఒంటరిపోరు సరిపోదన్నది జె.వి.పి అవగాహన. 2019లో మరో 21 వామపక్ష, మధ్యేవాద వామపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యక్రమంతో అవినీతికి, ఐ.ఎం.ఎఫ్ షరతులకి, ప్రజా బడ్జెట్ కోతలకి వ్యతిరేకంగా ఎన్.పి.పి కూటమి నిర్మాణానికై పనిచేసింది. ఎన్.పి.పి కూటమిలోని పార్టీలకు లోతైన సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఈ ఉమ్మడి కార్యక్రమం ఆధారంగా జాతీయ స్థాయిలో ప్రజల ముందు ఒక ఆర్థిక, రాజకీయ ప్రత్యామ్నాయాన్ని పెట్టగలిగింది. స్వదేశీ పారిశ్రామిక అభివృద్ధి, పారిశ్రామిక స్వయం ప్రతిపత్తి, వ్యవసాయంలో ప్రజాహిత సంస్క రణలు, ఈ ఉమ్మడి కార్యక్రమంలో భాగం. నాయకత్వంలో ఉన్న జె.వి.పి కొన్ని కీలక పరిశ్రమల జాతీయీకరణను (ముఖ్యంగా విద్యుత్, చమురు వంటి ప్రజావసరాలు), బడా వర్గాలపై పన్ను పెంచే ప్రగతిశీలక ఆదాయ పన్ను విధానాన్ని, విద్య, వైద్యం ఇతర సామాజిక వ్యయాలకు బడ్జెట్ పెంపును, కూటమి విధానాలుగా ముందుకు తెచ్చింది. అంతర్జాతీయ విత్త పెట్టుబడి ఎగదోసిన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంక ప్రజలను కూటమి ఆర్థిక స్వయం ప్రతిపత్తి ఎజెండా బాగా ఆకట్టుకుంది. దశాబ్దాలుగా జాతి వైషమ్యాలతో సతమతం అవుతున్న శ్రీలంక సమాజానికి ఈ ఎజెండా ఒక కొత్త దారి చూపింది. ఈ ఎజెండాని కార్యరూపంలో పెట్టి, శ్రీలంక పారిశ్రామిక స్వయంప్రతిపత్తికి పునాదులు వేయడంలో ఎంతవరకు సఫలమవుతారో మున్ముందు చూడాల్సి వుంది. ఏదేమైనా, దిసనాయకె గెలుపుతో మార్పు కోసం ఎదురు చూస్తున్న నేటి తరానికి ఓ కొత్త ఊపిరి అందింది. తమ శ్రీలంక ఐ.ఎం.ఎఫ్ కబంధ హస్తాల నుండి బయటపడి, సమగ్ర జాతీయ అభివృద్ధి వైపు అడుగులు వేయగలదన్న కొత్త ఆశ ఈ రోజు యువతలో చిగురించింది.

## కొర్విచెల్మ గ్రామంలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ పత్రాలు మహిళకు పంపిణీ




**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ అక్టోబర్ 04** : మంచిర్యాలలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామ పంచాయతీలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ పత్రాలను మహీళకు శుక్రవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో ఇది ఒకటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు.హామీలో ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జూనెద్ కాంగ్రెస్ సినియర్ నాయకుడు ముద్దసాని వేణు యంగ్ %ఓ%డైనమిక్ లీడర్ ముత్తె వెంకటేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పిసారీ సత్తయ్య,మునిమాడుగుల శ్రీను,యూత్ స్టార్ గట్టెపల్లి సత్యం,అబ్దుల్ నబీ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను భర్తీకి ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్ అక్టోబర్ 4 విద్యుత్ సంస్థల్లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. జాబ్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్‌లో విద్యుత్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాల్సి ఉండడంతో ఆ వివరాలను పంపాలని విద్యుత్ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు సమాచారం. నాలుగు విద్యుత్ సంస్థల్లో మూడు వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోం ది. ఈ లెక్కలు తేలిన వెంటనే నోటిఫికేషన్లు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో కేడర్ వారీగా వివరాలను సంస్థ ల యాజమాన్యాలు సేకరిస్తున్నాయి. ఇటీవల విద్యుత్ పంపిణీ సంస్థలు, ట్రాన్స్‌కోలలో పెద్ద ఎత్తున పదోన్నతు లు ఇచ్చారు. జెన్‌కోలో మరి కొందరికి పదోన్నతులు క ల్పించనున్నారు. ఈ పదోన్నతులతో కిందిస్థాయిలో 3వేల కు పైగా ఖాళీలు ఏర్పడుతాయని అధికారులు చెబుతున్నారు. వీటన్నింటినీ నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. డిస్కమ్‌లలో కిందిస్థాయిలో అసిస్టెంట్ లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, సహాయ ఇంజనీర్‌తోపాటు ఇతర విభాగాల్లో కూడా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ట్రాన్స్‌కో, జెన్‌కోలలో సహాయ ఇంజనీర్ పోస్టులకు కూడా భర్తీ చేయాల్సి ఉంది.మరో రెండు నెలల్లో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం కానుంది. దీనికి అవసరమైన సహాయ డివిజనల్ ఇంజనీర్, డివిజనల్, పర్యవేక్షక ఇంజనీర్ పోస్టులను సైతం పదోన్నతులపై భర్తీ చేయనున్నారు. వీటితో కిందిస్థాయిలో సహాయ ఇంజనీర్ పోస్టులు ఖాళీ కానున్నాయి. ఏడు సంవత్సరాల క్రితం భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి అవసరమైన పోస్టులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. యాదాద్రిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కాబోతున్నందున పైస్థాయి పోస్టుల భర్తీకి పదోన్నతులు ఇప్పుడే ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఉత్పత్తి ప్రారంభమయ్యాకే ఇస్తామని జెన్‌కో యాజమాన్యం చెబుతోంది. దీంతో ఇంకా పదోన్నతులు ఇవ్వలేదని సమాచారం. పెగడపల్లిలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్వహణను జెన్‌కోకు అప్పగిస్తారని దానికి అవసరమైన పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ ఈ నిర్వహణ పనులను టెండరులో ఓ ప్రైవేటు సంస్థ దక్కించుకుంది. దీంతో ఈ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా పదోన్నతుల ద్వారా నింపేసి భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాల్లో ఉపయోగించుకోవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.దీనివల్ల పోస్టులు, ఆర్థిక భారం పెరుగుతుందని యాజమాన్యం ఆపివేసినట్లు తెలిసింది.

ఖర్చులు తగ్గించేందుకు జెన్‌కో కొత్త ప్రాజెక్టులు నిర్మించాలి : ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ (టీఎస్-జెన్‌కో) ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీజేఏసీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. జేఏసీ ప్రతినిధి బృందం టీఎస్ -ట్రాన్స్‌కో, టీఎస్-జెన్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఏఎం రిజ్వీతో ఇటీవల సమావేశమై రాష్ట్రంలోని అన్ని పవర్ ప్రాజెక్టులను టీఎస్-జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని వినతిపత్రం సమర్పించింది. జెన్‌కోకు చెందిన 62.5 మెగావాట్ల సామర్థ్యం గల రామగుండం- థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసివేసి, 800 మెగావాట్ల యూనిట్‌ను స్థాపించడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్)కి ప్రాజెక్టుకు చెందిన 560 ఎకరాలను అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోందని వారు సిఎండికి తెలిపారు. అక్కడ 2014కు ముందు తెలంగాణలో అనేక కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని భావించినా ఏపీ-జెన్‌కో ఒక్కటి కూడా అమలు చేయలేదని అంటున్నారు.. వీటిలో 600 మెగావాట్లు సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్, 600 మెగావాట్లు లేదా 660 మెగావాట్లు రామగుండం టిపిఎస్, 800 మెగావాట్లు, కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్- 3, 700 మెగావాట్లు, కరీంనగర్ కంబైన్డ్ సైకిల్ గ్యాస్ పవర్ స్టేషన్ 1,000 మెగావాట్లు, శంకర్‌పల్లి గ్యాస్ పవర్ ప్రాజెక్ట్, గోదావరి నదిపై తుపాకులగూడ వద్ద 240 మెగావాట్ల సమ్మక్క సాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఉన్నాయి.

## రేవంత్ రెడ్డి అసలు ముఖ్యమంత్రి లాగా మాట్లాడుతున్నాడా..!

**రేవంత్ రెడ్డిని సంపదానికి అయినా.. సావడానికి అయినా సిద్ధం ...**
**కన్నీరుమున్నీరవుతున్న మూసీ బాధితులు ..**
**కడుపు మంటతో కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు**

హైదరాబాద్ అక్టోబర్ 4 కండ్ల ముందే తమ ఇండ్లను నిర్దాక్షిణ్యంతో కూల్చివేస్తుండటంతో మూసీ బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. కడుపు మంటతో కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరుగుతున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డిపై తమ కోపాన్ని వెల్లగక్కుతున్నారు. ఇందుకు సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.35 ఏండ్ల నుండి ఇక్కడ ఉంటున్నాం.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని ఓ మూసీ బాధితురాలు తెలిపింది. రేవంత్ రెడ్డి అసలు ముఖ్యమంత్రి లాగా మాట్లాడుతున్నాడా అని ప్రశ్నించింది. లక్ష మంది మూసీ బాధితులం జేసీబీలు తీస్కొని రేవంత్ రెడ్డి ఇంటి మీదకు పోతామని వార్నింగ్ ఇచ్చింది. అప్పుడు ఎంతమంది మీద కేసులు పెడతారని ప్రశ్నించింది. రేవంత్ రెడ్డిని సంపదానికి అయినా సావడానికి అయినా సిద్ధమని స్పష్టం చేసింది.మాది అక్రమ ఇల్లు అంటే చెప్పు తీసుకొని కొడతామని బాధితురాలు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ చెత్త మొత్తం పోసే జవహర్ నగర్ చెత్త కుప్పలో మమ్మల్ని ఉండమంటవా అని ప్రశ్నించింది. రూపాయి రూపాయి జమ చేసి కట్టుకొని ఇల్లు వదిలేసి ఆ చెత్త కుప్పలో మేమెందుకు ఉండాలని ప్రశ్నించింది. రేవంత్ రెడ్డినే అక్కడ ఉండమనండని తెలిపింది. ఎవడొచ్చి ఇల్లు కూలుస్తాడో అని నిద్ర పట్టట్లేదని వాపోయింది. రేవంత్ రెడ్డిని సీఎం సీటు నుంచి దింపేస్తామని స్పష్టం చేసింది.

## షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కాన్క్లేవ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతున్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్




న్యూఢిల్లీ, అక్టోబర్ 4 అక్టోబర్ మధ్యలో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%ూజూ%) కాన్క్లేవ్‌లో పాల్గొనేందుకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్థాన్ వెళ్లనున్నట్లు భారత్ శుక్రవారం ప్రకటించింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ప్రకటించారు. పాకిస్థాన్‌ను సందర్శించిన చివరి భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్. 2015 డిసెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై జరిగిన సదస్సులో పాల్గొనేందుకు ఆమె ఇస్లామాబాద్‌కు వెళ్లారు.

అక్టోబర్ 15 మరియు 16 తేదీల్లో ఎస్ సి ఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (%జ౧+%) సమావేశానికి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తోంది. "అక్టోబర్ 15 మరియు 16 తేదీల్లో ఇస్లామాబాద్‌లో జరిగే ఎస్ సి ఓ

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు మా ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రి నాయకత్వం వహిస్తారు." జైస్వాల్ తన వారపు మీడియా సమావేశంలో అన్నారు. ఎస్‌సిఓ సదస్సులో పాల్గొనేందుకు మాత్రమే విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌కు వెళ్తున్నారని అధికార ప్రతినిధి స్పష్టం చేశారు.ఆగస్టులో పాకిస్థాన్ ప్రధాని నరేంద్ర మోదీని ఎస్‌సిఓ శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానించింది. జైశంకర్ పాకిస్థాన్ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది, ఎందుకంటే ఇది న్యూఢిల్లీ యొక్క ప్రధాన నిర్ణయంగా పరిగణించబడుతుంది. సీనియర్ మంత్రిని పంపాలనే నిర్ణయం ప్రాంతీయ భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎస్ సి ఓపట్ల భారతదేశం యొక్క నిబద్ధతకు ప్రదర్శనగా పరిగణించబడుతుంది.

పుల్వామా ఉగ్రదాడికి ప్రతిస్పందనగా 2019 ఫిబ్రవరిలో పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్రవాద శిక్షణా శిబిరాన్ని భారత యుద్ధ విమానాలు ధ్వంసం చేయడంతో భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆగష్టు 5, 2019న జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక అధికారాలను ఉపసంహరించుకోవడం మరియు రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తున్నట్లు భారతదేశం ప్రకటించిన తర్వాత సంబంధాలు మరింత క్షీణించాయి. పాకిస్తాన్‌తో సాధారణ పొరుగు సంబంధాలను కోరుకుంటున్నట్లు భారత్ చెబుతూనే, అటువంటి నిశ్చితార్థానికి ఉగ్రవాదం మరియు శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించే బాధ్యత ఇస్లామాబాద్‌పై ఉందని నొక్కి చెబుతోంది. ఎస్ సి ఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ కాన్క్లేవ్ సమూహంలో రెండవ అత్యున్నత వేదిక. ఎస్ సి ఓ

దేశాధినేతల సమ్మిట్ అనేది సాధారణంగా భారత ప్రధాని హాజరయ్యే సమూహంలో అత్యధిక ఫోరమ్.భారతదేశం, చైనా, రష్యా, పాకిస్తాన్, కజాఖ్స్తాన్, కిర్గిజ్స్తాన్, తజికిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్‌లతో కూడిన ఎస్ సి ఓఅతిపెద్ద ప్రాంతీయ అంతర్జాతీయ సంస్థలలో ఒకటిగా ఉద్భవించిన ప్రభావవంతమైన ఆర్థిక మరియు భద్రతా కూటమి. గతేడాది ఎస్‌సిఓ అధ్యక్షుడిగా భారత్ ఉంది. ఇది గత ఏడాది జూలైలో వర్చువల్ ఫార్మాట్‌లో ఎస్ సి ఓసమ్మిట్‌ను నిర్వహించింది.ఎస్ సి ఓతో భారతదేశ అనుబంధం 2005లో పరిశీలక దేశంగా ప్రారంభమైంది. 2017లో జరిగిన అస్తానా సమ్మిట్‌లో ఇది ఎస్ సి ఓ

లో పూర్తి సభ్య దేశంగా అవతరించింది. భారతదేశం ఎస్ సి ఓ మరియు దాని ప్రాంతీయ తీవ్రవాద నిరోధక నిర్మాణం తో భద్రత-సంబంధిత సహకారాన్ని మరింతగా పెంచుకోవడంలో తీవ్ర ఆసక్తిని కనబరిచింది. మరియు రక్షణ.రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్తాన్, తజికిస్థాన్ మరియు ఉజ్బెకిస్థాన్ అధ్యక్షులచే 2001లో షాంఘైలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఎస్ సి ఓ స్థాపించబడింది. 2017లో భారత్‌తోపాటు పాకిస్థాన్ శాశ్వత సభ్యత్వం పొందింది.

# విద్యా హక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొనే సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం 5 అక్టోబర్, 1966 నాటిది. ఉపాధ్యాయులను మరియు వారి వృత్తిని ప్రభావితం చేసే సమస్యలను విశ్లేషించడానికి ఫ్రాన్స్‌లోని పారిస్ లోని ఉపాధ్యాయుల స్థితిగతులపై ప్రత్యేక ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం ఏర్పాటు చేయబడింది.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా జరుపు కోవాలని ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ (ఇఐ) (ప్రపంచవ్యాప్తంగా విద్యా నిపుణులను సూచించే గ్లోబల్ యూనియన్ ఫెడరేషన్) సూచించింది. 100 కి పైగా దేశాలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ మరియు దాని 401 సభ్య సంస్థల ప్రయత్నాలు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి మరియు దాని గుర్తింపుకు దోహద పడ్డాయి. అక్టోబర్ 5 ప్రపంచ పిల్లలకు విద్యను అందించడంలో బోధనా వృత్తి చేసిన కృషిని గుర్తు చేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం వాస్తవానికి మన జీవితంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కష్టాలను, సవాళ్లను మరియు అసమానమైన పాత్రను గుర్తించే వేడుక భావి తరాలకు విద్యా ప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వ వ్యాప్తంగా ఉన్న విద్యా వేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగు పరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించు కోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణి స్తున్నారు. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యా యులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. 'ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణ చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్సాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిధీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. కోవిడ్ 19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఊతమిస్తున్నది. ఇప్పుడు గతంలో కంటే, విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించ డానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, పాఠశాలలను తిరిచునందున అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం.

## జ్ఞాన వితరణశీలి గురువే..!

బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలన్నీ సమ్మిళితమై గురువుగా ఇలలో వెలసి మన ముందు నిస్వార్థ మార్గదర్శకులుగా ఉన్న సంగతి మనందరికీ తెలుసు. నడిచే పరబ్రహ్మగా ఉపాధ్యాయులు రాబోయే విశ్వ తరాలను నిర్మించే మహాయజ్ఞంలో తమ గురుతర బాధ్యతలను విస్మరించక, తమ జీవితాశయాలుగా మలుచుకొని సమాజ దశ దిశలకు బాటలు వేస్తున్నారు. ప్రపంచంలో గురువులేని వ్యక్తి ఉండరు. నిరక్షరాస్యుడి జీవితంలో కూడా తను నమ్మిన గురువు చూపిన మార్గంలో అడుగులు వేస్తారు. నేటి బాలలను రేపటి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే నిస్వార్థ జీవులే గురువులు. అన్ని వృత్తులలోకెల్ల ఉపాధ్యాయవృత్తి అత్యంత గౌరవం కలిగినదిగా పేర్కొనబడింది. యువత సన్మార్గంలో నడవడానికి పునాదులు వేసే బాధ్యత తల్లితండ్రుల తరువాత ఉపాధ్యాయుడి మీదనే అధికంగా ఉంటుంది. అమ్మ, నాన్న తరువాత మూడో తల్లి/తండ్రిగా గురువును అభివర్ణిస్తారు. విశ్వవ్యాప్తంగా ఉపాధ్యాయుల పాత్రను అభినందించడం, కృతజ్ఞతలను తెలియజేయడం, స్మరించుకోవడం మరిచిపోరాదని 'ఐరాస' (ఐక్యరాజ్యసమితి)లోని అతిముఖ్య విద్యా శాఖ యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) 05 అక్టోబర్ 1966న తీసుకున్న నిర్ణయం ప్రకారం 1994 నుండి ప్రతియేటా 05 అక్టోబర్ రోజున "ప్రపంచ/అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" పాటించడం జరుగుతుంది. శిశు తరగతి నుండి ఉన్నత విద్య వరకు అధ్యాపకుడి భూమిక ప్రతి దశలో ఉంటుంది. "ప్రపంచ ఉపాధ్యాయ దినం-2023" నినాదంగా "ఉపాధ్యాయులే జ్ఞాన వితరణశీలురు - ఉపాధ్యాయుల కొరతను తగ్గిద్దాం" తీసుకొని, ఉపాద్యాయుల బోధనాపద్ధతిలో వచ్చిన ఆధునిక అనివార్య మార్పులను సవాలుగా తీసుకొని చక్కని బోధనలు చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. కొన్ని సందర్భాలలో తల్లితండ్రులు చెప్పే విషయాలను కూడా నమ్మని పిల్లలు గురువుల బోధనలను తూచాతప్పక గుడ్డిగా నమ్ముతారనేది వాస్తవం. అంతర్జాతీయ స్థాయి విషయ పరిజ్ఞానాన్ని స్వంతం చేసుకొని, ఆధునిక బోధనా పద్ధతులను ఆకలింపు చేసుకొని, పిల్లల మానసిక స్థితిని పసిగడుతూ ఆకర్షనీయ బోధన చేసే విధంగా శిక్షణ తీసుకోవడం లాంటివి ఉపాధ్యాయుల కనీస అవసరాలుగా ప్రపంచదేశాలు భావిస్తున్నాయి. యువతలో విద్యాప్రమాణాలు పెరగాలన్నా, నాణ్యమైన బోధనలు జరగాలన్నా ఉపాధ్యాయులకు ఉన్నత స్థాయి శిక్షణలు తప్పనిసరియని దేశాలన్నీ గుర్తించాయి. స్థానిక విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడంతో మాత్రమే మన రేపటి యువత అంతర్జాతీయ వేదికల్లో రాణించగలుగుతారు.

మారుతున్న జీవనశైలి, వెల్లువెత్తుతున్న శాస్త్రసాంకేతికత, విశ్వమే కుగ్రామం అయిన రోజులు, కరోనా విజృంభనతో విద్యాలయాలు మూతపడడంలాంటి పెను సవాళ్ళ మధ్య విద్యాబోధన ప్రక్రియ ప్రమాదంలో పడుతున్నది. వైజ్ఞానిక విప్లవ విస్ఫోటనానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నవీన కొత్త పోకడలను అవగాహన చేసుకొని, తరగతి గదిని ఆటపాటల వేదికగా, ఆసక్తికర బోధనా పద్ధతులను ఆశ్రయించాల్సి ఉన్నది. విపత్తు నిర్భంధనల నడుమ ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ బోధనలకు అలవాటు పడుతూ, విద్యార్థులను ఆకర్శించాల్సిన బాధ్యత గురువుల మీదనే ఉంది. ఉపాధ్యాయులు నిర్వహించే పలు బాధ్యతలలో ఒకటి పాఠ్యాంశాల బోధన మాత్రమే కాదు. దీనికి తోడుగా గురువు మంచి స్నేహితుడిగా, మూడో తల్లి/తండ్రిగా, మేధావిగా, మార్గదర్శిగా, ప్రేరకుడుగా, తప్పడుగులను సవరించే హితుడిగా, సరైన జీవనశైలిని నేర్పే అన్నగా, ఆటపాటల్లో తమ్ముడిగా, పరిపాలనాదక్షుడిగా, సన్మార్గాన్ని చూపే ఆదర్శమూర్తిగా, మంచి సలహాదారుగా, జీవనతత్వాన్ని రుచిచూపే తత్వవేత్తగా అనేక పాత్రలను ఏకకాలంలో నిర్వర్తించాలి. సుఖ జీవనానికి తగు జీతాన్ని, జీవించే కళను నేర్పడమే ఉపాధ్యాయుల బాధ్యత అని అర్థం చేసుకోవాలి. సమాజానికి డాక్టర్, యాక్టర్, లాయర్, ఇంజనీర్, రాజకీయ నాయకుడు, వ్యాపారి, ఆదర్శ ఉద్యోగి, కలెక్టర్, పోలీస్ లాంటి అన్ని వృత్తుల వారిని తయారు చేసే మేధో వితరణ మనోబల యంత్రమే ఉపాధ్యాయుడని మనకు తెలుసు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులుగా, స్పష్టతతో వివరించే వారు మంచి ఉపాధ్యాయులుగా, నేర్చుకుంటూ ఎదగాలనే ప్రేరణ కలిగించే వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా సమాజంలో పేరు తెచ్చుకుంటారు. విద్యార్థుల్లో నిగూఢంగా దాగివున్న అభిరుచులు, ఆసక్తులను సున్నితంగా విశ్లేషించి, వారి ఎదుగుదలకు నిచ్చెనలా నిలబడగలిగిన వ్యక్తి గురువు ఒక్కరే. ఉపాధ్యాయుడిలో క్రమశిక్షణ, జ్ఞాన సంపన్నత, మార్గనిర్దేశనం, నిర్వాహకయుక్తి, అంకితభావం, కరుణ, బోధనాభిరుచి, అవగాహనా సామర్థ్యం, ఓపిక, ఆదర్శంగా నిలవడం, నియంత్రణాశక్తి, శ్రమించే తత్వం, సంభాషణా చాతుర్యం, జ్ఞాన వితరణలో ఆసక్తి లాంటి ఉన్నత లక్షణాలు ఉండడం తప్పనిసరి అని గురువు నమ్ముతాడు. సమాజానికి వెన్నుముఖగా నిలబడగలిగిన వారే గురుబ్రహ్మలు. దేశ ఆర్థిక సామాజిక నైతిక అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది.

వనరుల కేంద్రం, కనిపించే ధైర్యం, నడిసొచ్చే దైవం, నైపుణ్య కొండ, వ్యక్తిత్వ వికాస అండ, విజ్ఞాన నిధి, శ్రేయస్సును కోరే పెన్నిధి, అనంత విశ్వాసాల సన్నిధిగా గురువు బహుముఖ పాత్రలలో ఒదిగి, సమాజ ఎదుగుదలకు ఉత్ప్రేరకంగా నిలిచే నిస్వార్థజీవి ఉపాధ్యాయుడు మాత్రమే. ఉపాధ్యాయులు వృత్తిలో అలసత్వం వహిస్తే, రాబోయే తరాల పునాదులు కదిలి, బలహీనపడి, సమాజం అల్లకల్లోలం అవుతుందని మరువరాదు. నేటి ఆధునిక వేగవంతమైన డిజిటల్ ప్రపంచంలో ఉపాధ్యాయులు తమ విధులను విస్మరించక, విలువల బీజాలను లేత మనస్సుల్లో నాటి, మేధో మహా వృక్షాలుగా ఎదిగేలా సాధన చేసి, విశ్వశాంతికి, నవ్య ప్రగతికి బాటలు వేయాలని ఆశిద్దాం.

## మీడియాపై దాడి మరో నిదర్శనం

బిజెపి ఏలుబడిలో దర్యాప్తు సంస్థలు దుర్వినియోగమవుతున్న తీరుకు ఎన్‌డిటివి మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్ ల ఉదంతమే తాజా ఉదాహరణ! 2017లో వీరిపై నమోదు చేసిన కేసును సిబిఐ మంగళవారం మూసివేసింది. ఏడు సంవత్సరాల సుదీర్ఘ దర్యాప్తు కూడా ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సిబిఐకి ఈ చర్య తప్పనిసరిగా మారింది. కేసు క్లోజర్ రిపోర్టులో కూడా ఇదే విషయాన్ని సిబిఐ అధికారులు పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజా కంటక విధానాలపై ఎలుగెత్తిన ఎన్‌డిటివిని గౌతమ్ అదానీ స్వాధీనం చేసుకుని, దాని నోరు పూర్తిగా నొక్కేసిన తరువాతే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఐసిఐసిఐ బ్యాంకుకు 48 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారంటూ 2017 జూన్‌లో వీరిపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2009లో జరిగిన రుణ సెటిల్మెంట్‌లో ఉద్దేశపూర్వకంగా మోసపూరిత విధానాలు అవలంబించడం ద్వారా బ్యాంకుకు 'రాయ్ 'లు ఈ నష్టం కలిగించారని సిబిఐ ఆరోపించింది. తమకు నష్టం కలిగిందంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఎటువంటి ఫిర్యాదు చేయకుండానే, ఒక ప్రైవేటు వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిబిఐ ఈ దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం! ఈ చర్యను సిబిఐకి చెందిన మాజీ ఉన్నతాధికారులు సైతం తప్పు పట్టారు. అయినా, సిబిఐ 'రాయ్'ల నివాసాలతో పాటు ఎన్‌డిటివి కార్యాలయాలపైనా దాడులు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది. 2019లో 35కు పైగా షెల్ కంపెనీలు వున్నాయంటూ మరో కేసును దాఖలు చేసింది. ఈ చర్యలను పత్రికా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేశారు. ప్రతిపక్షాలు కూడా వీరికి మద్దతు తెలిపాయి. అయితే, అధికారంలో ఉన్న వారికి అత్యంత విశ్వసనీయంగా ఉండటానికే అలవాటు పడిన సిబిఐ వీటిని ఏమాత్రం పట్టించుకోలేదు. సిబిఐతో పాటు ఇడి, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్లు కూడా రంగంలోకి దిగాయి. 2022లో గౌతమ్ అదానీ గ్రూపు దొడ్డిదారిన ఎన్‌డిటివిని స్వాధీనం చేసుకుంది. ఎలాంటి ఆధారాలను చూపలేక సిబిఐ కేసును క్లోజ్ చేయడంతో ఈ వేధింపులు ఎందుకు జరిగాయో, ఎవరికోసం జరిగాయో దేశమంతా స్పష్టమైంది. స్వతంత్ర మీడియా సంస్థగా 'రాయ్'ల హయాంలో ఎన్‌డిటివి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ప్రజలను చీల్చే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగాను, రైతాంగ ఆందోళనలకు మూల కారణాల వంటి అంశాలపైనా ఎన్నో కథనాలను ప్రసారం చేసింది. ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకోవడం స్వతంత్ర మీడియాపై జరిగిన పెను దాడిగా పలువురు అభివర్ణించారు. తనకు గిట్టని వారిపై మోడీ సర్కారు అమలు చేసే కక్ష సాధింపు చర్యలకు అది నిదర్శనం. ఈ తరహా కథనాలను వెలుగులోకి తీసుకొచ్చినందుకే న్యూస్‌క్లిక్ ఎడిటరైన 74 సంవత్సరాల ప్రబీర్ పురకాయస్థపై మోడీ ప్రభుత్వం విరుచుకుపడింది. విదేశాల నుండి అక్రమంగా నిధులు వచ్చాయని ఆరోపిస్తూ 225 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. అరెస్ట్‌కు ముందు ఆయన నివాసం, కార్యాలయాలపై దాడులు చేసి భయోత్పాతం సృష్టించింది. చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆయన అరెస్ట్‌ను, రిమాండ్‌ను చట్ట వ్యతిరేకమైనవిగా పేర్కొంటూ బెయిల్ మంజూరు చేసింది.ఇలా చెబుతూ పోతే ఒకటా, రెండా%ొ%భావప్రకటన, మీడియా స్వేచ్ఛల మీద మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులు ఎన్నో! ఉగ్రవాద కార్యకలాపాల నియంత్రణకు ఉద్దేశించిన అన్‌లాఫుల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్టు -1967 (ఉపా) కింద దేశ వ్యాప్తంగా ఎందరో మేధావులను, రచయితలను, కళాకారులను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బీమాకోరెగావ్ కేసు దీనికో ఉదాహరణ! 2018లో ప్రారంభమైన ఈ కేసులో వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది హక్కుల కార్యకర్తలను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసి నిర్బంధించింది. వీరిలో ఒక్కరిపై కూడా ఇంత వరకు ఆరోపణలు నిరూపితం కాలేదు. దీంతో ఒకరి తరువాత ఒకరు బెయిల్‌పై విడుదలవుతున్నారు. ఉపా కేసుల్లో కేవలం 2.8 శాతం మందిపైనే నేరం రుజువై శిక్ష పడుతున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. ఈ తరహా అణచివేత విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం చేయడమే ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యం!

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు గ్రూప్1 పోస్టర్ల కలకలం

హైదరాబాద్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముందు గ్రూప్ 1 పోస్టర్లు కలకలం రేపాయి. కమిషన్ కార్యాలయం గోడలకు,గేట్లకు పోస్టర్లు వెలిసాయి. నాంపల్లి లోని టీజీపిఎస్సీ, హైదర్ గూడ లోని తెలుగు అకడమిల ముందు పోస్టర్లు కనిపించాయి. తెలుగు అకాడమి పుస్తకాలు పోటీ పరీక్షలకు ప్రామాణికం కాదని... ప్రభుత్వం కోర్టుకు చెప్పిన నేపథ్యంలో వాటిని ఎవరు కొనవద్దని విజ్ఞప్తి చేస్తూ పోస్టర్లు లో పేర్కొన్నారు. అలాగే టిజిపీఎస్సి ముందు నేను ఒక నియంతని.... తప్పు జరిగితే ఒప్పుకోను అని పోస్టర్లు వెలిసాయి. గ్రూప్1 లో 150ప్రశ్నలు తయారు చేయలేని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎందుకు అంటూ సిగ్గు..సిగ్గు అని పోస్టర్లలో వ్యాఖ్యాలున్నాయి.

## విధుల్లోకి స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు విజయం సాధించారు. యాజమాన్యం కార్మికుల ఒత్తడికి దిగొచ్చింది. కాంట్రాక్టు కార్మికులను తిరిగి కొనసాగించేందుకు అంగీకరించింది. ఈ మేరకు లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం జరిగింది. సెప్టెంబర్ లో4,200 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తెలిగించాలని నిర్ణయించిన యాజమాన్యం ఇప్పుడు తిరిగి వారిని విధుల్లోకి తీసుకుంది. కార్మికుల విజయం ఐక్యంగా పోరాడిన విశాఖ ఉక్కు కార్మికులు కీలక విజయం సాధించారు. ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్టు కార్మికులను భారీగా తగ్గించడానికి యాజమాన్యం చేసిన కుట్రను అడ్డుకున్నారు. కార్మికుల ఆందోళన మరింత తీవ్రమయ్యే సంకేతాలు కనిపించడంతో యాజమాన్యం దిగివచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలకు సిద్ధపడింది. అందరినీ విధుల్లో కొనసాగిస్తామని లేబర్ కమిషనర్ సమక్షంలో రాతపూర్వకంగా ఒప్పుకుంది. దీంతో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సెయిల్‌లో విలీనాన్ని సాధిస్తామని కార్మికసంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించాయి. కార్మికుల ఆందోళనలు పెద్దఎత్తున జరుగుతుండటంతో కార్మిక సంఘాలను యాజమాన్యం చర్చలకు పిలవక తప్పనిస్థితి ఏర్పడింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ లేబర్ కమిషనర్ సమక్షంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి, కాంట్రాక్టు కార్మిక సంఘాలకు మధ్య సుదీర్ఘ చర్చలు నడిచాయి. చివరకు దిగివచ్చిన యాజమాన్యం ప్రస్తుతానికి కాంట్రాక్టు కార్మికులను ఎవరినీ తొలగించబోమని, ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తొలగించిన 3700 మంది కాంట్రాక్టు కార్మికుల లేబర్ పాస్‌లను తిరిగి పునరుద్ధరిస్తామని, అలాగే సిస్టంలో బయోమెట్రిక్ డేటాబేస్‌ను కూడా పునరుద్ధరిస్తామని చెప్పింది. పాత పద్ధతిలోనే గేట్ పాస్‌లను కొనసాగించడానికి అంగీకరించింది. కార్మికులకు హామీ ఏడు రోజులలో అన్‌లైన్‌లో పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. ఈ చర్చల సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు. లేబర్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి పెంపుదల వంటి అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంతగనులు కేటాయించాలని, ప్రైవేటీకరణ విధానాలు మానుకోకపోతే తెలుగోడి సత్తా చూపుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల జెఎసి చేపట్టిన దీక్షల్లో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు కొనసాగాయి.

## సారీ చెబితే నష్టం పూడ్చినట్టేనా

హైదరాబాద్, అక్టోబరు4, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అదిక్రం లో ఉన్న విషయం మనకు తెలిసిందే. ఇక ఆ పార్టీ లో ఫారెస్ట్ మినిస్టర్ గా కొనసాగుతున్న కొండా సురేఖ రీసెంట్ గా సమంతను అక్కినేని ఫ్యామిలీ ని ఉద్దేశించి కొన్నిసభ్యకరమైన వ్యాఖ్యలు అయితే చేసింది. ఇక దానిమీద పలువురు సినిమా సెలబ్రిటీలు సైతం చాలా ఘాటు గా రియాక్ట్ అయ్యారు. ఆమె మాట్లాడిన దాంట్లో చాలా వరకు తప్పు ఉందని చెప్పడంతో వెంటనే ఆమె తను అలా మాట్లాడడం తప్పు అంటూ అక్కినేని ఫ్యామిలీకి సమంతకు సారీ చెప్పింది. ఇక్కడితో రచ్చ మొత్తం ముగిస్తుందని అందరు అనుకున్నారు. కానీ ఇప్పుడు సారీ చెప్పినంత మాత్రాన ఆమె మాట్లాడిన మాటలు గాని వాళ్ళ గురించి జనాల్లోకి వెళ్లిన న్యూస్ కానీ వెనక్కి తిరిగిరాదు కదా?అందుకే ఏదైనా మాట్లాడే ముందు ఇలాంటివి ఒకటికి రెండుసార్లు చూసుకుని మాట్లాడితే బాగుంటుంది అంటూ పలువురు సినీ సెలబ్రిటీలు కూడా ఆమె మీద తీవ్రంగా ఫైర్ అవుతున్నారు. నిజానికి సినిమా సెలబ్రిటీల మీద రాజకీయ నాయకులు తరచుగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. మరి వాళ్ళకి సినిమా ఇండస్ట్రీ అంటే ఎందుకు నచ్చదో ఎవరికి తెలియదు. ఇక మొత్తానికైతే వాళ్ళు చేసిన వాక్యాలు చిన్న సారీ తో సరిపెట్టుకునేవి అయితే కావు. దీనివల్ల ఎవరైతే కామెంట్స్ కి గురవుతారో వాళ్ళ కుటుంబాలు సఫర్ అవుతూ ఉంటాయి.అలాగే వాళ్ళ ఫ్యాన్స్ కూడా చాలా ఇబ్బందిని ఫేస్ చేస్తూ ఉంటారు. అందువల్లే ఒకసారి ఏదైనా మాట మాట్లాడేటప్పుడు ఒకటికి పది సార్లు ఆలోచించుకొని మాట్లాడితే బాగుంటుంది. మాట్లాడిన తర్వాత సారీ చెబితే జరిగిన నష్టాన్ని భర్తీ చేసే అవకాశం ఉండకపోవచ్చు. ఇక ఈ సంఘటన మీద కొండ సురేఖ సారీ చెప్పినప్పటికీ సమంత అభిమానులు గాని, అక్కినేని ఫాన్స్ గాని ఆమెను తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఇక సగటు ప్రేక్షకుడు ఇలాంటి సంఘటనలు నిజంగానే జరిగాయా అని నమ్మే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి జనం చేత ఎన్నుకోబడిన నాయకుడు జనాన్ని కాపాడాల్సింది పోయి ఇలాంటి చీప్ మాటలు మాట్లాడటం వల్ల వాళ్ల పరువును వాళ్ళు తీసుకోవడమే కాకుండా ఎదుటి వాళ్ళను కూడా ఇబ్బందుల్లోకి నెట్టిన వారవుతారు.ఇక ఇదిలా ఉంటే ఇప్పుడు జరుగుతున్న దాన్ని బట్టి చూస్తే ఆమె మీద అక్కినేని అభిమానులు సమంత అభిమానుల కోపం ఇంకా చల్లారినట్టుగా కనిపించడం లేదు. ఇక ఈ విషయం ఎక్కడి దాకా వెళుతుంది అనేది తెలియాలంటే మాత్రం మనం వేచి చూడాల్సిందే?

# కొలికపూడికి షాక్ తప్పదా...

విజయవాడ, అక్టోబరు 4, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహార శైలి టిడిపికి తలనొప్పిగా మారుతోంది.అమరావతి ఉద్యమ నేపథ్యమున్న ఆయనకు పిలిచి మరి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు.విజయవాడ ఎంపీగా పోటీ చేసిన కేశినేని చిన్నిసిఫారసు మేరకు కొలికపూడికి అవకాశం కల్పించారు. ఆయనకు టిడిపి అనుకూల మీడియాకు చెందిన ఓ అధిపతి ఆశీస్సులు ఉన్నట్లు కూడా అప్పట్లో ప్రచారం సాగింది. అయితే ఆయన దూకుడు ఎన్నికల నుంచే ఇబ్బందికర పరిస్థితులను తెచ్చిపెడుతోంది. కూటమి ప్రభంజనంలో తిరువూరు నుంచి గెలిచారు కొలికపూడి. కానీ గెలిచిన తర్వాత ఆయన తీరు మారింది. రోజుకో వివాదంలో చిక్కుకుంటున్నారు. పార్టీకి తలవంపులు తెస్తున్నారు. దీంతో కొలికపూడి విషయంలో ఏదో ఒకటి తేల్చుకోవాలన్న పరిస్థితికి టిడిపి హై కమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆయనకు షాక్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఓ సర్పంచ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అందుకు మనస్థాపానికి గురైన ఆయన భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ద్వాక్రా మహిళల విషయంలో సైతం అదే దూకుడు ప్రదర్శించారు. వారిని గంటల తరబడి పోలీస్ స్టేషన్లో ఉంచేలా ఆదేశాలు ఇచ్చారు. అటు తరువాత మహిళల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు తాజాగా రైతులను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నాయి. ఆయన తీరుతో టిడిపి ప్రతిష్ట మొదలైంది. దీనికి తోడు దీక్షలు, ర్యాలీల పేరుతో కొలికపూడి హంగామా చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. హై కమాండ్ కు ఫిర్యాదులు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల తిరువూరు టిడిపి శ్రేణులు విజయవాడలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించాయి. మంత్రి అచ్చెనాయుడును కలిసి సమస్యలను విన్నవించాయి. దీంతో వారు చంద్రబాబుకు నివేదిక ఇచ్చారు. చంద్రబాబు ఎమ్మెల్యే కొలికపూడిని పిలిచి మాట్లాడారు. కీలక సూచనలు చేశారు. ఇటువంటివి మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. అయినా సరే ఆయనలో మార్పు రావడం లేదు. రోజురోజుకు పరిస్థితి శృతిమిస్తుండడంతో టిడిపి హై కమాండ్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురయింది.తాజా వివాదాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తిరువూరు ఇన్చార్జిగా సీనియర్ నేత శావల దేవదత్ ను నియమిస్తారని ప్రచారం ప్రారంభమైంది. రేపటి నుంచి నియోజకవర్గ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రత్యేక ప్రకటన జారీ చేశారు. ఈరోజు మీడియా సమావేశాన్ని సైతం ఏర్పాటు చేస్తున్నారు. దీంతో దేవదత్ కు హై కమాండ్ సమాచారం ఇచ్చి ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. ప్రోటోకాల్ పదవి ఇచ్చి నియోజకవర్గం బాధ్యతలు చూడాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. ఇప్పటికే అధికార వర్గాలకు సైతం ప్రభుత్వం నుంచి ఒక సమాచారం వచ్చిందని.. ఇకనుంచి దేవదత్ ఆదేశాలను పాటించాలన్నదే ఆ సమాచార సారాంశం. అదే జరిగితే ఎమ్మెల్యే కొలికపూడిడమ్మీగా మారడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది.ఒక ఎమ్మెల్యేగా ఉండగా ఇంచార్జ్ రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి.అయితే ఉద్యమ నేపథ్యం ఉన్న కొలికపూడి ఈ చర్యలకు ఊరుకుంటారా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఒకవేళ ఆయన తోక జాడిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఖాయమన్న టాక్ నడుస్తోంది.

# ఫైట్ షూరూ చేసిన జగన్....



విజయవాడ, అక్టోబరు 4,వైసీపీ అధినేత దూకుడు పెంచారు. కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. వైసీపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత అంతర్గత సమావేశాలకు జగన్ పరిమితం అయ్యారు. కానీ ఇప్పుడు యాక్టివ్ అయ్యారు. పార్టీ అనుబంధ సంఘాలతో ఇంట్రాక్టివ్ అవుతున్నారు. వారితో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిలో ధైర్యం నూరిపోసి కూటమి ప్రభుత్వంపై పోరాడేలా సంసిద్ధులుగా చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో కూరుకుపోయాయి. పార్టీకి భవిష్యత్తు లేదని భావించిన నేతలంతా గుడ్ బై చెబుతున్నారు. మరికొందరు పార్టీ నుంచి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. సీనియర్లు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. పరిస్థితి చూసి నిర్ణయం తీసుకుందామని చాలామంది భావిస్తున్నారు. కూటమి పార్టీల నుంచి ఆహ్వానం లేకపోయినా.. చాలామంది వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. రాజకీయంగా స్తబ్దుగా ఉన్నారు. ఇటువంటి తరుణంలో జగన్ అలర్ట్ అయ్యారు. పార్టీ శ్రేణులతో మమేకమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు అవుతోంది.ఇప్పుడిప్పుడే వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపిస్తున్నారు. అయితే దీనిని తిప్పి కొడుతున్నారు జగన్. జగన్ అనేవాడు సీఎం సీట్ లో ఉంటే సంక్షేమ పథకాలు కొనసాగేవని.. ప్రజలకు మంచి జరిగేదని గుర్తు చేశారు. అమ్మ ఒడి ఆగింది.. ఫీజు రీయింబర్స్మెంట్ ఆగింది.. రైతు భరోసా ఆగింది? ఆరోగ్య శ్రీ ఆగింది.. ఇలా అన్ని పథకాలు మూలకు చేరాయని చెబుతున్నారు జగన్. అబద్ధాలు, మోసాలతో కాలం కరిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తన హయాంలో అమలైన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తున్నారు.నాలుగు నెలల కూటమి పాలన దారుణంగా ఫెయిల్ అయిందని చెప్పుకొస్తున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఉన్నవారే తనవారని.. వెళ్లిపోయిన వారు తన వారు కాదని గుర్తు చేస్తున్నారు జగన్. 2029 నాటికి వైసిపికి పూర్వ వైభవం ఖాయమని తేల్చి చెబుతున్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించుకుంటానని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని పిలుపునిస్తున్నారు. పోరాడితే కేసులు తప్ప మరేం చేయలేరని కూడా తేల్చి చెబుతున్నారు. మీ వెంట నేనుంటానని భరోసా ఇస్తున్నారు. అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ జిల్లా అధ్యక్షులకు కీలక ఆదేశాలు ఇచ్చారు జగన్. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలు చెబుతూనే.. భవిష్యత్తులో అండగా నిలుస్తానని వారిలో ఒక రకమైన ధైర్యం నూరిపోస్తున్నారు.ప్రస్తుతం వైసీపీ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఒకవైపు కేసులు, మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.ఈ క్రమంలో పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. అయితే ఇదే నిర్ణయం కొనసాగితే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని జగన్ భావించారు. తొలి మూడు నెలలు అంతర్గత సమావేశాలకు పరిమితమైన జగన్..
ఇప్పుడు పార్టీ శ్రేణులతో వరుసగా సమీక్షలు జరుపుతున్నారు. జిల్లాలో పార్టీ స్థితిగతులను తెలుసుకుంటున్నారు. సంక్రాంతి తరువాత ప్రజల్లోకి వస్తానని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం తప్పకుండా వైఫల్యం చెందుతుందని.. అందుకే పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని.. భవిష్యత్తు మనదేనంటూ తేల్చి చెబుతున్నారు. మొత్తానికి అయితే వైసీపీ అధినేత కూటమి ప్రభుత్వంపై యుద్ధమే ప్రకటించారు. తన సైన్యాన్నిసర్వసిద్ధం చేస్తున్నారు. అయితే వైసీపీ శ్రేణులు ఎంతవరకు పోరాడుతాయో చూడాలి.

# సంక్రాంతి మరో పథకం

విజయవాడ, అక్టోబరు 4,: ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరి నాలుగు నెలలు అవుతోంది.ఒక్కో పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల మొత్తాన్ని పెంచి అందించింది.గత నాలుగు నెలలుగా విజయవంతంగా అందించగలిగింది.అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. డీఎస్సీ నోటిఫికేషన్ ప్రక్రియ పై కసరత్తు జరుగుతుంది. అందుకు సంబంధించి ఫైల్ పై ఎప్పటికీ సీఎం చంద్రబాబు సంతకం చేశారు. మరోవైపు సంక్రాంతికి మరో కొత్త పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. పి4 పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ద్వాక్రా సంఘాలు తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టనున్నారు. అలాగే ద్వాక్రా సంఘాలకు త్వరలో మైక్రోస్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ హోదా కల్పించడానికి కూడా సిద్ధపడుతున్నారు. ఇప్పటికే ద్వాక్రా సంఘాలకు 10 లక్షల రూపాయల రుణాలు ఇస్తున్నారు. వ్యక్తిగత రుణాల పరిమితిని రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచారు. ఇప్పుడు ద్వాక్రా సంఘాల మాదిరిగానే స్వచ్ఛ సేవకుల కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుండడం విశేషం. వాస్తవానికి ద్వాక్రా సంఘాల ఏర్పాటు ఆలోచన చంద్రబాబుదే. 1999లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. దీంతో మహిళల కోసం స్వయం ఉపాధి పథకాలు పెంచాలని భావించారు. అందులో భాగంగా పురుడు పోసుకున్నది ద్వాక్రా వ్యవస్థ.దేశంలోనే ఆదర్శంగా నిలిచింది వ్యవస్థ. ఏపీ ని చూసి చాలా రాష్ట్రాలు ద్వాక్రా వ్యవస్థను ప్రవేశపెట్టాయి. ఇప్పుడు తాజాగా చంద్రబాబు సర్కార్ స్వచ్ఛ సేవకుల వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకు ముందుకు రావడం విశేషం.చంద్రబాబుకి నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. 1995లో తొలిసారిగా సీఎం అయ్యారు చంద్రబాబు.అప్పటినుంచి మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. మహిళల అభిమానాన్ని చురగొన్నారు. 1999 ఎన్నికల్లో మహిళలు అండగా నిలవడం వల్లే చంద్రబాబు అధికారంలోకి రాగలిగారన్నది విశ్లేషకులు అభిప్రాయం.అయితే 2004,2009 ఎన్నికల్లో మహిళలు ఆదరించకపోవడం వల్లే చంద్రబాబు ఓడిపోయారు. అందుకే చంద్రబాబు మహిళలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడంతో 2014లో తిరిగి అధికారంలోకి వచ్చారు.ఈ ఎన్నికల్లో సైతం మహిళల కోసం అనేక పథకాలు ప్రకటించారు చంద్రబాబు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు అగ్రతాంబూలం ఇచ్చారు.తల్లికి వందనం, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందులో భాగమే. అయితే తాను మహిళా పక్షపాతి అని చాలా సందర్భాల్లో చంద్రబాబు చెప్పుకొచ్చారు. దీనిని ఇప్పుడు నిజం చేసే పనిలో పడ్డారు. అందుకే ద్వాక్రాసంఘాల కుటుంబాల కోసం స్వచ్ఛ సేవకుల వ్యవస్థను అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. సంక్రాంతి నుంచి ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# లాయర్ ఖర్చు..ఎవరిది...

తిరుమల, అక్టోబరు 4, తిరుమల లడ్డు వ్యవహారం యూటర్న్ తీసుకుంది. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది. కోట్లాదిమంది భక్తుల మనోభావాల విషయంలో.. రాష్ట్ర సీఎం గా ఉన్న చంద్రబాబు బాధ్యత రాహిత్యంగా ప్రకటనలు చేస్తే ఎలా అని అర్థం వచ్చేలా తప్పు పట్టింది.ఆధారాలు లేకుండా,సెకండ్ ఒపీనియన్ తీసుకోకుండా ఎలా బయటకు వెల్లడిస్తారని ప్రశ్నించింది. టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి..నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశంలో ప్రస్తావించారు. అక్కడి నుంచి రచ్చ ప్రారంభమైంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. అయితే సిట్ విచారణ నిలిపివేయాలని, సీబీఐ దర్యాప్తు ఏర్పాటు చేయాలని వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి, బిజెపి మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం అయింది. అయితే టీటీడీ తరుపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వాదించారు.బలమైన వాదనలు వినిపించారు. ఇఅయితే ఈ కేసులో సిద్ధార్థ లూథ్ర ఎంటర్ కావడం చర్చకు దారితీస్తోంది. గతంలో చంద్రబాబుపై అక్రమ కేసుల్లో వాదనలు వినిపించారు ఆయన.చంద్రబాబుపై అవినీతి కేసులు నమోదైన సంగతి తెలిసిందే. దాదాపు 52 రోజులు పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఆ సమయంలో ఆయన ఏసీబీ కోర్టు నుంచి మళ్లీ సుప్రీంకోర్టు వరకు చంద్రబాబు తరఫున వాదనలు వినిపించారు. చివరకు చంద్రబాబుకు బెయిల్ వచ్చేలా చేశారు. అయితే అప్పట్లో సిద్ధార్థ లూథ్ర పెద్ద చర్చకు దారి తీశారు.లూథ్ర సుప్రీంకోర్టులో సీనియర్ మోస్ట్ లాయర్. ఎన్నో కేసుల్లో విజయం సాధించారు. సక్సెస్ ఫుల్ లాయర్ కావడంతో నిత్యం బిజీగా ఉంటారు. ఒక్కో కేసు విచారణకు లక్షల్లో తీసుకుంటారని ప్రచారం ఉంది. గంటలకు లక్షలు తీసుకుంటారని కూడా టాక్ నడిచింది. దేశంలో ఏ కోర్టులనైనా వాదించేందుకు సిద్ధమని..ప్రత్యేక విమానాల్లో వచ్చి వాదించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎన్నో రకాల విశ్లేషణలు ఉన్నాయి. అటువంటి సిద్ధార్థ లూథ్ర ఇప్పుడు టిటిడి లడ్డు కేసులో వాదనలు వినిపించడం విశేషం.అప్పట్లో చంద్రబాబు టిడిపి అధినేత. ఓ రాజకీయ పార్టీ నాయకుడు. కచ్చితంగా టిడిపి లాయర్ ఖర్చులు అప్పట్లో భరించి ఉంటుంది. కానీ ఇప్పుడు టీటీడీ లడ్డు వివాదం కేసులో లూథ్ర వాదనలు వినిపిస్తున్నారు. అయితే ఆయనకు ఫీజు టీటీడీ చెల్లిస్తుందా?లేకుంటే ప్రభుత్వం చెల్లిస్తుందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. లక్షలాది రూపాయలు ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అందుకే ఎవరు చెల్లిస్తారో?అన్నది మాత్రం బయటకు తెలియడం లేదు. టీటీడీ చెల్లిస్తే మాత్రం ప్రత్యర్థులకు ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.

# వంగవీటి పొలిటికల్ లైఫ్ టర్న్ కాబోతోందా..

విజయవాడ, అక్టోబరు 4, :వంగవీటి మోహన్ రంగ రాజకీయ వారసుడిగా తెరపైకి వచ్చారు రాధాకృష్ణ. కానీ సరైన రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన ఫెయిల్ అయ్యారు. అందుకే సుదీర్ఘకాలం పవర్ పాలిటిక్స్ కు దూరమయ్యారు.
అయితే గత అనుభవాలను గుణపాఠాలుగా మార్చుకొని రాజకీయాలు చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి గెలుపునకు కృషి చేశారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు ఎదురైనా టిడిపిలోనే కొనసాగారు. ఇప్పుడు అదే రాధాకృష్ణ గుర్తింపునకు కారణమైంది. ఆయనకు త్వరలో పదవి వచ్చే అవకాశం కనిపిస్తోంది. చంద్రబాబు రాధాకృష్ణకు తగు రీతిలో గౌరవిస్తారని.. ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడిచింది. ఇప్పుడు ఆ అవసరం వచ్చింది.కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును టిడిపి హై కమాండ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. తొలుత టిడిపి అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజాను ఎంపిక చేసినట్లు ప్రచారం సాగింది. అయితే వైసిపి ఈ సీటు విషయంలో ప్రతిష్టాత్మకంగా ఉండడంతో.. వంగవీటి రాధా పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయంతో వైసిపి ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దాని నుంచి బయట పడాలంటే సరైన విజయం దక్కాలని భావిస్తోంది. అందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వైసీపీ అభ్యర్థిగా గౌతమ్ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఆయన వైయస్ కుటుంబానికి సమీప బంధువు. ఆపై బలమైన ఆర్థిక నేపథ్యం ఉంది. ఆయనను ఢీకొట్టాలంటే వంగవీటి రాధాకృష్ణ అయితే సరైన అభ్యర్థి అవుతారని టాక్ నడుస్తోంది.వంగవీటి రాధాకృష్ణ వైసీపీని వీడడానికి గౌతమ్ రెడ్డి ఒక కారణం. విజయవాడ రాజకీయాల్లో గౌతంరెడ్డి దూకుడుగా ఉంటారు. కార్మిక సంఘాల్లో మంచి పట్టు ఉంది. వైసీపీ ఆవిర్భావం నుంచి రాధాకృష్ణ జగన్ వెంట నడిచారు. అయితే గౌతమ్ రెడ్డి విజయవాడ రాజకీయాల్లో ఎంటర్ అయ్యేసరికి సీన్ మారింది. గౌతం రెడ్డికి రాధాకృష్ణతో విభేదాలు ఎదురయ్యాయి. అవే వంగవీటి మోహన్ రంగ పై గౌతమ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు కారణమయ్యాయి. అయితే అప్పట్లో కనీసం గౌతమ్ రెడ్డిని మందలించలేదు జగన్. అది రాధాకృష్ణకు నచ్చలేదు. పైగా నచ్చిన సీటు నుంచి తప్పించడంతో రాధాకృష్ణ టిడిపి వైపు వచ్చారు. ఒక విధంగా చెప్పాలంటే గౌతంరెడ్డి వల్లనే రాధాకృష్ణ పార్టీ మారారు. ఇప్పుడు అదే గౌతమ్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మారడంతో.. వంగవీటి రాధాకృష్ణను చంద్రబాబు ప్రయోగిస్తారని ప్రచారం నడుస్తోంది.2004లో తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు రాధాకృష్ణ. తండ్రి మోహన్ రంగ మరణం సమయానికి ఆయన బాలుడు. అయితే 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆ సమయంలో రాధాకృష్ణను చూసి రాజకీయాల్లోకి ఆహ్వానించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచారు రాధాకృష్ణ. అయితే 2009 ఎన్నికల నాటికి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. జగన్ పిలుపుమేరకు వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో మరోసారి పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. దీంతో టీడీపీలోకి వచ్చారు. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ రూపంలో రాధాకృష్ణకు ఛాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. సో రాధాకృష్ణ పొలిటికల్ లైఫ్ టర్న్ అయ్యే ఉందన్నమాట.

# తమ్మినేని దారెటు...



శ్రీకాకుళం, అక్టోబరు 4,పాలిటిక్స్ ఈజ్ ఆల్వేస్ ఇంట్రెస్టింగ్. పైగా పేరున్న నేత పదవిలో ఉన్నా లేకపోయినా హాట్ టాపికే. ఏపీలో అలాంటి కటౌటే తమ్మినేని సీతారాం. ఫైర్ బ్రాండ్గా..పదవి ఉన్నా.. లేకపోయినా..తనకంటూ ఓ సెపరేట్ స్టైల్ ఉంటుంది. ప్రత్యర్థులపై మాటల తూటాలతో విరుచుకుపడుతుంటారు. అలాంటి సీనియర్ నేతకు ఇప్పుడు కొత్త కష్టం వచ్చి పడిందట. దశాబ్దాలుగా తను కంచుకోటగా తయారు చేసుకున్న నియోజకవర్గం చేజారిపోతుందన్న భయం వెంటాడుతోందట.ఐదుసార్లు ఎమ్మెల్యేగా..మంత్రిగా, ఏపీ శాసనసభాపతిగా..పనిచేశారు తమ్మినేని సీతారాం. మూడు దశాబ్దాలుగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. అయితే ఆయన 2019లో ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్ అయిన తర్వాత ఆమదాలవలస నియోజకవర్గంలో పరిస్థితులు మారుతూ వచ్చాయి. స్వపక్షంలోనే విపక్షం తయారైంది. సీతారాం గెలుపు కోసం కష్టపడ్డ నేతలే ఆయనపై తిరుగుబాటు చేశారు. సువ్వారిగాంధీ లాంటి సీనియర్ నేత.. ఏకంగా తమ్మినేని సీతారాంపై రెబల్గా పోటీ చేశారు. నియోజకవర్గంలో సొంత పార్టీలో వ్యతిరేకతకు తమ్మినేని కుటుంబ సభ్యులే కారణమన్న టాక్ జిల్లాలో గట్టిగా వినిస్తోంది.ఇటీవల శ్రీకాకుళం జిల్లా ముఖ్యనేతలతో వైసీపీ అధినేత జగన్ సమావేశం అయ్యారు. ఆ మీటింగ్ తర్వాత తమ్మినేని సీతారాంకు శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్గా బాధ్యతలు అప్పగించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. తమ్మినేనిని వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ బరిలో దించుతారని.. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతలు కొత్త నాయకుడికి అప్పగించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోందంటూ వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తమ్మినేని సీతారాం కొడుకు చిరంజీవి నాగ్ ఆమదాలవలస రాజకీయాల్లో యాక్టివ్గా ఉన్నారు. అయితే అనేక మంది వైసీపీ ద్వితీయస్థాయి నేతలు చిరంజీవి నాగ్ నాయకత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆమదాలవలసకు కొత్త నాయకుడు కావాలన్న చర్చ క్యాడర్లో గట్టిగానే నడుస్తోంది.వయస్సు రిత్యా తమ్మినేని వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్నది కూడా డౌట్. దీంతో తన కుమారుడ్ని ఎలాగైనా ఆమదాలవలస నుంచి బరిలో దించాలన్న ప్లాన్ చేస్తున్నారట. స్థానిక నాయకుల నుంచి మాత్రం వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో..తన వారసుడి రాజకీయ భవితవ్యంపై తెగ బెంగ పెట్టుకున్నారట. తాను నియోజకవర్గ ఇంచార్జ్గా ఉంటేనైనా కొడుకుకు టికెట్ కోసం ఫైట్ చేసే వాడినని.. తనను పార్లమెంట్ ఇంచార్జ్గా వేశారని బాధ పడుతున్నారట. మరి నియోజకవర్గంపై ఉన్న పట్టుతో కొడుకుకే ఇంచార్జ్ బాధ్యతలు వచ్చేలా లాబీయింగ్ చేస్తారా లేక..ఆమదాలవలస నియోజకవర్గానికి తమ్మినేని సీతారం గుడ్ బై చెబుతారో వెయిట్ చేయాల్సిందే

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరిన ఎంపి ఈటెల రాజేందర్



హైదరాబాద్ ఎంపి ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. భద్రత లేకుండా రేవంత్,తాను మూసి పరివాహక నిర్వాసితుల వద్దకు వెళదాము. వాళ్లు చెప్పే భాధలు వింటే మనసు కరుగుతుంది. మూసి నిర్వాసిత ప్రజలు రేవంత్ పాలనను గొప్పగా మంచి పని చేశారని అంటే రాజకీయాల నుండి తప్పుకుని ముక్కు నాలకు రాస్తానని అన్నారు. ఉప్పల్,రామంతాపూర్,అంబర్ పేట ఎక్కడికి వస్తావో చెప్పు రేవంత్. హరీష్ రావు రాసి ఇస్తే తాను ఫాలో అవుతానని అనడం రేవంత్ అవగాహన రాహిత్యానికి నిదర్శనం. అమెరికాలో ఇంటర్వ్యూ ఇస్తూ మోసం చేసే వాళ్ళను ప్రజలు గెలిపిస్తారని చెప్పిన చరిత్ర నీది. మోసం,అబద్ధం కి మారు పేరు రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు.

# వైసీపీ లీడర్లు బౌన్స్ బ్యాక్ అవుతున్నారా?

## చంద్రబాబే కారణమా?

విజయవాడ, అక్టోబరు 4, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయింది. ఈ వంద రోజుల కాలంలో అనేక రాజకీయ పరిణామాలు జరిగాయి. అయితే దాదాపు మూడు నెలల నుంచి వైసీపీ నేతలు పార్టీకి దూరంగా ఉంటున్నారు. మీడియా సమావేశంలో అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వారు మాత్రమే స్పందిస్తున్నారు తప్పించి మిగిలిన వారు మౌనంగానే ఉంటున్నారు. మరో వైపు అనేక మంది వైసీపీ నేతలు కేసులు ఎదుర్కొంటున్నారు. అందరూ నేతలు ముందస్తు బెయిల్ తెచ్చుకుని కొంత ఊరట పొందారు. కానీ తిరుమల లడ్డూ వివాదం తర్వాత వైసీపీ నేతలు అందరూ యాక్టివ్ అవుతున్నట్లే కనపడుతుంది. లడ్డూ వివాదాన్ని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లు అనవసరంగా సాగదీయడంతో వైసీపీకి పెద్దయెత్తున డ్యామేజీ అవుతుందని భావించిన వైసీపీ నేతలు తిరిగి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి సిద్ధమవుతున్నట్లు కనపడుతుంది. లడ్డూ వివాదాన్ని పెద్దది చేయకపోతే మరికొంత కాలం వైసీపీ నేతలు తమ వ్యాపారాలు, లేక రెస్ట్ మోడ్ లోనే ఉండేవారంటున్నారు. కానీ చంద్రబాబు లడ్డూ వివాదాన్ని లాగుతూ, పీకుతున్నందున తమకు వచ్చే ఎన్నికల్లో హిందూ ఓటు బ్యాంకు దూరమవుతుందని భావించి పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గాలకు దూరంగా ఉన్న నేతలు ఒక్కసారి ఫ్రేమ్ లో కనపడటంతో వైసీపీ క్యాడర్ లోనూ ఉత్సాహం కనిపిస్తుంది. వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని వంటి వారు తిరిగి యాక్టివ్ కావడంతో ఇక మిగిలిన లీడర్లు కూడా వరసగా పార్టీలో చురుగ్గా పాల్గొంటారంటున్నారు. ఇది క్యాడర్ లో కొంత ధైర్యాన్ని ఇచ్చే అంశంగానే చెప్పాలి. కొడాలి నాని గుడివాడలో ఓడిపోవడమే అతని వర్గానికి షాకింగ్‌గా చెప్పాలి. ఎందుకంటే ఏ పార్టీ నుంచి అయినా ఏ గుర్తు మీద అయినా గెలిచి సత్తా చాటే కొడాలి నాని ఓటమిని క్యాడర్ కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు మీద వ్యక్తిగత దూషణలు కూడా చేసింది ఆయనే. లోకేష్ ను కూడా అనేక సార్లు అనకూడని మాటలు అని టీడీపీకి ప్రధాన శత్రువుగా మారారు. వల్లభనేని వంశీ కూడా... ఇక వల్లభనేని వంశీ కూడా అంతే. గన్నవరం నియోజకవర్గంలో 2019లో టీడీపీ నుంచి గెలిచి వైసీపీకి మద్దతుదారిగా నిలిచారు. చంద్రబాబు కుటుంబాన్ని కూడా దూషించారన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ఇలా ఇద్దరు నేతలు ఒకే సామాజికవర్గానికి చెందిన నేతలు కావడంతో సహజంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారినే టార్గెట్ చేస్తుందని అందరూ భావించారు. ఇప్పుడు వందరోజుల దాటిన తర్వాత లడ్డూ వివాదం మరింత ముదురుతుండటంతో కీలక నేతలు ఎంట్రీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా అనేక మంది వైసీపీ నేతలు రోడ్డు మీదకు వస్తున్నారంటూ వైసీపీ సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు కనిపిస్తున్నాయి. మరి చూడాలి.. ఏంజరుగుతుందనేది

# తప్పని విద్యుత్ భారం

తిరుపతి, అక్టోబరు 4, ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపుకు రంగం సిద్ధం అవుతోంది. డిస్కంలు తాజాగా విద్యుత్ ఛార్జీల పెంపు పైన ఈఆర్సీకి ప్రతిపాదనలు చేసాయి. దాదాపు రూ 8,113 కోట్ల మేర ప్రజల పైన భారం పడనుంది. అయితే, ఈ ప్రతిపాదనల్లో ప్రధానంగా గృహ విద్యుత్ వినియోగదారులపైనే అత్యధిక భారం పడనుంది. ఈఆర్సీ బహిరంగ విచారణ తరువాత పెంపు పైన నిర్ణయం తీసుకోనున్నారు. కసరత్తు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు పైన కసరత్తు జరుగుతోంది. 2022-23 సంవత్సరంలోనే ఇంధన కొనుగోలు వ్యత్యాసాల సర్దుపోటు భారం రూ.8,113 కోట్లు రాష్ట్ర ప్రజలపై పడబోతోంది. ఇందులో గృహ విద్యుత్ వినియోగదారులపైనే అత్యధిక భారం పడనుంది. ఇది సగటున యూనిట్‌కు రూ.1.27 చొప్పున ఉంటుందని సాక్షాత్తూ డిస్కంలూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి నివేదించాయి. ఈ మేరకు 2022 సెప్టెంబరు 29న ప్రతిపాదనలు సమర్పించాయి.సర్దుపోటు భారం రూ.8,113 కోట్లలో గృహ వినియోగదారులపై రూ.2191 కోట్లు, వాణిజ్య వినియోగదారులపై రూ.669 కోట్లు, వ్యవసాయంపై రూ.1,901 కోట్లు, పరిశ్రమలపై రూ.547 కోట్లు, ఇతరులపై రూ.55 కోట్లు ఉంటుందని ఇంధనశాఖ మంగళవారం అధికారికంగా వెల్లడించింది. ఈ నెల 18న ప్రజాభిప్రాయ సేకరణ జరిగాక.. సర్దుపోటుపై ఏపీఈఆర్సీ ఆదేశాలు జారీ చేస్తుందని డిస్కంలు చెబుతున్నాయి. 2022-23లో విద్యుత్ రంగం భారీ ఒడిదొడుకులు ఎదుర్కొన్నట్లు కమిషన్‌కు పంపిన ప్రతిపాదనల్లో ఆ సంస్థలు పేర్కొన్నాయి. కరోనా కారణంగా ఒక్కసారిగా విద్యుత్ డిమాండ్ పెరిగిందని తెలిపాయి. తుది నిర్ణయం ఈ డిమాండ్‌ను తట్టుకునేందుకు బయట నుంచి విద్యుత్‌ను స్వల్పవ్యవధి కింద కొనుగోలు చేసినట్లు వెల్లడించాయి. ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.6,522 కోట్లతో 8,394 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేసినట్లు పేర్కొన్నాయి. కాగా.. డిస్కంలు రుణభారంతో విలవిలలాడుతున్నాయి. ఈ నెల 18న ప్రజాభిప్రాయం సేకరిస్తామని ప్రకటించాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే 2023-24 సంవత్సరానికి గాను రూ.11,826.82 కోట్ల ట్రూఅప్ చార్జీలు వసూలు చేసుకోవడానికి ఈఆర్సీని డిస్కంలు అనుమతి కోరాయి

# నాకో పదవి అంటున్న సోము...



రాజమండ్రి, అక్టోబరు 4,సోము వీర్రాజు.. పరిచయం అక్కర్లేని పేరు. ఆయన ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నన్నాళ్లూ జగన్ భజన చేసి తరించారు. జగన్ అడ్డగోలు నిర్ణయాలను, విధానాలనూ రాజును మించిన రాజభక్తి అన్న స్థాయిలో మద్దతు తెలిపి పునీతులయ్యారు. ఒక సమయంలో ఆయన బీజేపీ అధిష్ఠానానికి రాసిన లేఖలో అప్పట్లో రాష్ట్రంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కారణంగా ఏపీలో బీజేపీ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా తయారైందని పేర్కొన్నారు. ఆయన ఆ లేఖ రాసిన సమయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పుడు అధికారంలో లేదు.. అధికారంలో ఉన్న వైసీపీతో సోము వీర్రాజు అంటకాగుతున్నారు. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా. ఆ హోదాలో ఉన్న ఆయన రాష్ట్ర పార్టీ బలహీనం కావడానికి విపక్ష నేత కారణం అంటూ అధిష్ఠానానికి లేఖ రాయడాన్ని బీజేపీ శ్రేణులే తప్పుపట్టాయి.అదొక్కటే కాదు.. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఆయన టార్గెట్ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నట్లుగా విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ కు వంత పాడటం కోసం ఆయన ఒంటెత్తు పోకడలకు పోయారు. అప్పట్లో ఆయన తీరును సొంత పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులే జీర్ణించుకోలేకపోయారు. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే ఉన్న బీజేపీని కనీసం ఉనికి మాత్రంగా కూడా లేకుండా చేయడమే లక్ష్యమా అన్నట్లుగా అప్పట్లో సోము వీర్రాజు తీరు ఉండేది.సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీజేపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం నుంచి ఒక ప్రతినిధి వర్గం హస్తినకు వెళ్లి మరీ సోము వీర్రాజుపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసింది. దానిపై సీరియస్ గా స్పందించిన బీజేపీ హైకమాండ్ వెంటనే పార్టీ రాష్ట్ర వ్యవహారల ఇన్ చార్జ్, అప్పటి కేంద్ర మంత్రి మురళీధరన్ ను రాష్టానికి పంపింది. ఆయన నేరుగా రాజమహేంద్ర వరం వచ్చి పార్టీ నేతలతో బేటీ అయ్యారు. ఈ భేటీలో కూడా సోము వీర్రాజుపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అప్పట్లో ఏపీలో జగన్ ప్రభుత్వ అవినీతిపై చార్జిషీట్ దాఖలు చేయాలని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశించినా సోము వీర్రాజు నేతృత్వంలోని పార్టీ రాష్ట్ర శాఖ ఆ పని చేయలేదు. ఇదంతా ఎందుకుంటే సోము వీర్రాజు ఎంతగా జగన్ భజనలో తరించారో చెప్పడానికే. అటువంటి సోము వీర్రాజు ఇప్పుడు స్వరం మార్చేశారు. చంద్రబాబు భజనకు రెడీ అయిపోయారు.

తిరుమలలో స్వచ్ఛమైన లడ్డు తయారు చేసి భక్తులకు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. అందుకు చంద్రబాబు తరఫున తానూ పూచీ అని వాకృచ్చారు. తిరుమల వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధోరణి హేయం అని విమర్శలు గుప్పించారు.జగన్ అధికారంలో ఉండగా మంచి చెడూ మరిచి ఆయనతో అంటకాగిని సోము వీర్రాజును ఇప్పుడు బీజేపీలో పట్టించుకునే నాథుడే లేరు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామే. ఏదో ఒక నామినేటెడ్ పోస్టు, కనీసం ఎమ్మెల్సీ అంటూ సోము వీర్రాజు వెంపర్లాడుతున్నా బీజేపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. దీంతో మళ్లీ పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకోవడానికే సోము వీర్రాజు స్వరం మార్చారని బీజేపీ శ్రేణులే అంటున్నాయి. ఇక తెలుగుదేశం వర్గాలైతే సోము వీర్రాజును వీర లెవెల్లో ట్రోల్ చేస్తున్నాయి.

## పిడీఎస్ రైస్ స్వాధీనం
## తొమ్మిది మంది అరెస్టు

మేడ్చల్ ఉప్పల్ పారిశ్రామికవాడలో అక్రమంగా డంపింగ్ చేసిన పీడిఎస్ రైస్ ని ఉప్పల్ పోలీసులు పట్టుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొని ఉప్పల్ పారిశ్రామిక వాడలో సుమారు వంద బస్థాలలో నలభై ఐదు క్వింటాలు బియ్యాన్ని దుండగులు డంపింగ్ చేసారు. పిడిఎస్ రైస్ ని, డంపింగ్ ప్రాంతం నుండి గుజరాత్ కి తరలించే క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు డంపింగ్ గోదాంపై పోలీసులు దాడి జరిపారు. తొమ్మిది మందిని అరెస్టు చేసి, నాలుగు ట్రాలీ ఆటోలు, గుజరాత్ కి చెందిన ఒక టర్బో లారీని స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# సౌత్ హిందూ ఐకాన్ గా పవన్



తిరుపతి, అక్టోబరు4, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాద తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిన విషయాన్ని చంద్రబాబు బయటపెట్టిన తర్వాత పవన్ కల్యాణ్‌లో సనాతన ధర్మ పరిరక్షణ రాజకీయాలు మేలుకున్నారు. డిప్యూటీ సీఎంగా అధికారం చేపట్టిన తర్వాత వంద రోజుల పాటు ఆయన ఎక్కడా పెద్దగా ప్రసంగించలేదు. కనీ వంద రోజుల తర్వాత లడ్డూ ఇష్యూ తర్వాత ఆయనలోని పాత రాజకీయనాయకుడు కనిపించాడు. సెక్యూలరిజం పేరుతో హిందూత్వాన్ని మాత్రమే విమర్శిస్తున్న వారికి.. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు రంగంలోకి దిగుతున్నట్లుగా సంకేతాలు పంపారు. వారాహి డిక్లరేషన్ కూడా ప్రకటించబోతున్నారు. ఇప్పుడు ఇదే అంశంపై తమిళనాడులోనూ ఆయన ఓ ఇంటర్వ్యూ ద్వారా పాపులర్ అయ్యారు. తమిళనాడులో పవన్ కల్యాణ్ అంత సుపరిచితుడు కాదు. ఆయన తెలుగులోనే సూపర్ స్టార్. తమిళవాసులకు పెద్దగా తెలియదు. మర తెలుగులో తమిళ హీరోలు ఎలా తెలుసో పవన్ కూడా అంతే. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అక్కడ రాజకీయాలంటే ఆసక్తి ఉన్న వారికి కూడా బాగా చిరపరిచితం అయ్యాడు. తమిళనాడులో భావజాలాలు, సిద్ధాంతాల మధ్య పోరాటమే రాజకీయంగా ఉంటుంది. అలాంటి సమయంలో పవన్ ప్రారంభిచిన సనాతన ధర్మ రక్షణ హాట్ టాపిక్ అయింది. అందుకే ఓ పాపులర్ టీవీ చానల్ ఆయనను దాదాపుగా గంటన్నర పాటు ఇంటర్వ్యూ చేసింది. ఇందులో పవన్ కల్యాణ్ ప్రధానంగా తమిళ అంశాలు, హిందూత్వంపైనే మాట్లాడారు. తడబడకుండా తమిళ సంస్కృతిపై ఆయన చెప్పిన మాటలు.. అక్కడి ప్రజల్ని ఆకట్టుకున్నాయి. పవన్ కల్యాణ్ చెన్నైలోనే పెరిగారు. సోదరుడు చిరంజీవి హీరోగా మంచి పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు చెన్నైలోనే గడిపారు. అందుకే ఆయనకు తమిళం అనర్గళంగా వచ్చు. తెలుగు ఇండస్ట్రీ హైదరాబాద్ వచ్చేసిన తర్వాత చెన్నైతో అనుబంధం తగ్గిపోయింది కానీ.. భాషను మాత్రం ఆయన మర్చిపోలేదు. తమిళ టెక్నిషియన్లతో ఇప్పటికీ పని చేస్తూంటారు. తమిళంలో ఆయన ఇచ్చిన సమాధానాలు ప్రజల్ని ఫిదా చేశాయి. పవన్ కల్యాణ్ పై అక్కడి ప్రజల్లో ఇప్పటి వరకూ ఉన్న ఇమేజ్ ను పూర్తిగా మార్చేశాయన్న అభిప్రాయాలను తమిళనాడు వాసులు సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాది హిందూత్వ ఫేస్ గా పవన్ కల్యాణ్ ఎదుగుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందకే వారాహి డిక్లరేషన్ ను ఆయన ప్రకటించబోతున్నారు. అందులో ఖచ్చితంగా మరింత ఎక్కువగా సనాతన ధర్మం కోసం తాను చేయబోయే కార్యక్రమాల్ని ప్రకటించే అవకాశం ఉంది. పవన్ రాజకీయం కోసం ఈ సనాతన ధర్మ రక్షణ పోరాటం చేయకపోవచ్చు కానీ.. ఆ పోరాటం చుట్టూ రాజకీయం అయితే ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. తమిళనాడులోనూ ఆయన ఇప్పు?డు వైరల్ గా మారారు. వచ్చే కొద్ది రోజుల్లో ఆయన కర్ణాటక,కేరళల్లోనూ పర్యటించినా ఆశ్చర్యం లేదు. మొత్తంగా పవన్ రాజకీయం మాత్రం వ్యూహాత్మకంగా సాగుతోందని అనుకోవచ్చు.

# ఈషా ఫౌండేషన్ లో ఏం జరుగుతోంది...

తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లకు వచ్చేయడంతో సంచలనంగా మారింది. ఇటీవల సద్గురు వాసుదేవ్ పై చెన్నై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. " జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేశారు. జీవితంలో బాగా స్థిరపడేలా సంపాదించారు. కానీ ఇతర మహిళల తమ భౌతిక జీవితాన్ని త్యాగం చేయాలని చెబుతున్నారు. ఇలా ఆయన ఎందుకు చేస్తున్నారు" జగ్గీ వాసుదేవ్ ను ఉద్దేశించి తమిళనాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ఇవి. జగ్గీ వాసుదేవ్ మనదేశంలో గాడ్ మ్యాన్ స్టేటస్ అనుభవిస్తున్నాడు.

అలాంటి వ్యక్తిపై హైకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఒకరకంగా సంచలనమే అని చెప్పాలి. జగ్గీ వాసుదేవ్ ఇద్దరు మహిళలను నిర్బంధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దానిపై చెన్నై హైకోర్టులో విచారణ జరుగుతుంది. ఈ విచారణ క్రమంలోనే హైకోర్టు వాసుదేవ్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది.ఈ సమయంలో పోలీసులు ఈశా ఫౌండేషన్ కార్యాలయంలో తనిఖీలు మొదలుపెట్టారు.. వాస్తవానికి వాసుదేవ్ వివాదాలు ఎదుర్కోవడం కొత్త కాదు. ఆయన భార్య మరణించిన తీరు ఇప్పటికీ ఒక వివాదంగానే ఉంది. పర్యావరణం గురించి పదే పదే చెప్పే జగ్గీ వాసుదేవ్.. పర్యావరణ నిబంధనలు పట్టించుకోకుండానే ఈషా ఫౌండేషన్ భవనాలను నిర్మించాడనే విమర్శలు ఉన్నాయి. ఇక ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో కొంతమంది మహిళలు అపహరణకు గురయ్యారని స్వయంగా తమిళనాడు పోలీసులు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన సంఘటనలో చాలా ఉన్నాయి.2022లో జగ్గీ వాసుదేవ్ సేవ్ సాయిల్ అనే నినాదంతో 27 దేశాల్లో 30 వేల కిలోమీటర్ల యాత్ర చేశారు. భారతదేశానికి తిరిగివచ్చారు. ఓ ప్రైవేట్ ఛానల్ ఆయనను ఇంటర్వ్యూ చేసింది. సేవ్ సాయిల్ పేరుతో మీరు చేస్తున్న యాత్ర బాగుందని చెప్పిన ఆ టీవీ ఛానల్.. ఎటువంటి పర్యావరణ అనుమతులు లేకుండానే మీరు ఈషా ఫౌండేషన్ భవనాలు ఎందుకు నిర్మించాలని ప్రశ్నించింది. ఆ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పకపోగా.. దేశంలో చట్టాలు లేవా అంటూ వ్యాఖ్యానించారు. అనంతరం ఆ టీవీ ఛానల్ విలేఖరి మరో ప్రశ్న వేయగా.. ష్ అంటూ సద్గురు చిరాకును వ్యక్తం చేశారు.

ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో ఆరుగురు మహిళలు అదృశ్యం అయ్యారట. 2016 తర్వాత ఆ మహిళను కనిపించడం లేదని తమిళనాడు పోలీసులు హైకోర్టుకు విన్నవించారు. గత ఏడాది మార్చిలో తన సోదరుడు 46 సంవత్సరాల గణేషన్ ఈషా ఫౌండేషన్ కార్యాలయం నుంచి కనిపించకుండా వెళ్లాడని తిరుమలై అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆదేశాలతో పోలీసులు విచారణ నిర్వహించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది.జగ్గీ వాసుదేవ్ తన యూట్యూబ్ వీడియోల ద్వారా రకరకాల విషయాలను చెబుతుంటారు. ఇటీవల గ్రహణానికి సంబంధించి ఒక విషయాన్ని వెల్లడించారు. చంద్రగ్రహణం సమయంలో ఆహారం కలుషితమవుతుందని ఆయన చెప్పడం సంచలనంగా మారింది. జగ్గీ వాసుదేవ్ భార్యా మరణం విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయి. వాసుదేవ్ భార్య 997 జనవరి 23న చనిపోయారు. అయితే ఆయన తన భార్య మరణాన్ని మహా సమాధిగా పేర్కొన్నారు. మహా సమాధి అంటే ఒక వ్యక్తి తనకు తానుగా శరీరాన్ని విడిచిపెట్టే విధానం. అయితే మన దేశంలో మహా సమాధి పొందిన వ్యక్తిని ఎవరూ దానం చేయలేదు. ఒకవేళ మహా సమాధి ఒక వ్యక్తి పొందితే.. ఆ వ్యక్తిని సమాధి మాత్రమే చేస్తారు.. గతంలో కల్కి భగవాన్ ఆశ్రమంలోనూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్నాయి. అప్పట్లో ఆశ్రమంలో ఉన్నవారు

పోలీసులు తనిఖీలు చేసినప్పుడు ఇలాంటి సమాధానాలు చెప్పారు. చూడబోతే ఈషా ఫౌండేషన్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలు సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఫౌండేషన్ కార్యాలయంలో రకరకాల యోగాలు, ఇతర అభ్యసన ప్రక్రియల గురించి మాత్రమే చెబుతున్నారని అక్కడ ఉండే వారు అంటున్నారు. అయితే అక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నాయని కొంతమంది ఆరోపిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తమిళనాడు పోలీసులు అక్కడ సోదాలు చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అనుకున్నట్టుగా అక్కడ ఏదైనా దొరికితే.. జగ్గీ వాసుదేవ్ పై కచ్చితంగా చర్యలు ఉంటాయని ప్రచారం జరుగుతున్నది.అయితే సద్గురు తన భార్య కంటే భారతీ అనే మహిళతోనే ఎక్కువసేపు ఉండేవారట. ఈ విషయాన్ని అరుంధతి సుబ్రహ్మణ్యం అనే మహిళ సద్గురు మోర్ దెన్ లైఫ్ అనే పుస్తకంలో రాశారు. ఇక ఈషా ఫౌండేషన్ వెబ్ సైట్ లో అనేక వస్తువులను విక్రయిస్తుంటారు. అయితే అవి అత్యంత ఖరీదుగా ఉంటాయి.

జగ్గీ వాసుదేవ్ పాదాల ఫోటో ఫ్రేమ్ 3200 అంటే.. ఆ వెబ్సైట్ ఆధారంగా ఏం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అక్కడ ఒక రుద్రాక్ష ఖరీదు 10,000 దాకా ఉంటుంది.

జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేశారు. కానీ చాలామంది యువతలను సన్యాసం తీసుకోవాలని ప్రోత్సహించారు.. ఇదే విషయాన్ని మద్రాస్ హైకోర్టు ప్రముఖంగా ప్రస్తావించింది.

# షర్మిల సొంత అజెండా పై నేతల గుర్రు..

విజయవాడ, అక్టోబరు 4,వైఎస్ షర్మిలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో ఉన్నాయా? ఉన్న కొద్దిపాటి మంది సీనియర్లు ఆమెను వ్యతిరేకిస్తున్నారా? ఆమెపై హై కమాండ్ కు ఫిర్యాదులు వెళుతున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరిట రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించారు షర్మిల. సుదీర్ఘకాలం తెలంగాణలో కూడా పాదయాత్ర చేశారు. కానీ అనుకున్న స్థాయిలో తెలంగాణ ప్రజల నుంచి స్పందన రాలేదు. దీంతో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు షర్మిల. అటు తరువాత కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ సమక్షంలో పార్టీలో చేరారు. గతంలో తన సోదరుడు జగన్ కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు ఆయనకు బాహటంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పై విపరీతమైన వ్యాఖ్యలు చేశారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీలో చేరి అందరి దృష్టిని ఆకర్షించారు. జగన్ దూకుడుకు కళ్లెం వేయాలని భావించిన కాంగ్రెస్ పార్టీ.. షర్మిలను ప్రయోగించింది. ఏపీ కాంగ్రెస్ పగ్గాలు అప్పగించింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పరిమితమైన సీనియర్ నాయకులు ఆమె రాకను ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలుపేతానికి ఆమె కారణమవుతారని భావించారు. కానీ ఎన్నికల్లో కనీస స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ బలం పెరగలేదు. ఎన్నికల తరువాత కూడా ఆమె వైఖరి మారలేదు. సొంత అజెండాతో ముందుకెళ్లడంతో సీనియర్లు నేరుగా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.షర్మిల నియామకం జగన్ కు ఇబ్బందికరంగా మారింది. కానీ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది.గతంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉండేది.రాజశేఖర్ రెడ్డి మరణం,రాష్ట్ర విభజన,వైసిపి ఆవిర్భావంతో.. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పలుచన అయ్యింది. పార్టీ నుంచి గుంప గుత్తిగా నేతలు వైసీపీలో చేరిపోయారు. కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ సైతం వైసీపీ వైపు టర్న్ అయ్యింది.అయితే షర్మిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత క్యాడర్ ఇటు వస్తుందని హై కమాండ్ భావించింది.అందుకే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి నేతల ఆదరణ పెరిగింది.కొత్త ఓటింగ్ శాతం పెరుగుతుందని భావించి చాలామంది టిక్కెట్లు ఆశించారు.ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఒక్కరంటే ఒక్కరు కూడా డిపాజిట్ దక్కించుకోలేదు. కడప పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన షర్మిల మూడో స్థానానికి పరిమితం అయ్యారు.అయితే కాంగ్రెస్ అసలు లక్ష్యం నెరవేరింది. ఏపీలో తనను దారుణంగా దెబ్బతీసిన జగన్అధికారానికి దూరం కావడం ఆ పార్టీకి ఉపశమనం కలిగించే విషయం.ఈ విషయంలో షర్మిలకు మంచి మార్కులు పడ్డాయి. జగన్ దారుణ పరాజయం వెనుక షర్మిల ఉన్నారన్నది ఒక ప్రధాన విశ్లేషణ.

# నేడు అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం




ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 5వ తేదిన ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో విద్యాలయాలలో వేడుకగా నిర్వహిస్తారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని 1994వ సంవత్సరం నుండి అక్టోబరు 5వ తేదిన జరుపుకుంటున్నారు.అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ, వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించిన అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతియేటా సమీక్షించాలని నిర్ణయించింది.

ఈ రోజున ఒక విద్యా సంస్థలో పనిచేసే ఉపాధ్యాయులు లేక పలు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు ఒకచోట సమావేశమై తమ భవిష్యత్ తరాలకు కావలసిన ఏర్పరుచుకోవాల్సిన పలు అంశాలపై చర్చిస్తారు. ఇందుకోసం తమ అందరి మద్దతుతో హామీలను పొందెందుకు సన్నద్ధమవుతారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవమునే కొన్ని దేశాలలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

# కాంగ్రెస్ ట్రాప్ లో బీఆర్ఎస్...

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణ రాజకీయాల్లో బుధవారం మధ్యాహ్నం వరకూ హైడ్రా కూల్చివేతలు, మూసీ కూల్చివేతలపై చర్చే. కానీ కొండా సురేఖ ఎప్పుడు అయితే కేటీఆర్ ను కౌంటర్ చేయడానికి సిన ఫ్యామిలీస్ ను.. హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్‌ను తెరపైకి తెచ్చారో అప్పుడే సీన్ మారిపోయింది. బీఆర్ఎస్ నేతలంతా కొండా సురేఖపై విరుచుకుపడుతున్నారు. ఆమె వ్యక్తిగత ఆడియో రికార్డును పోస్టు చేస్తున్నారు. మహిళా నేతలు భారీ కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు. కొండా సురేఖను డిఫెండ్ చేయడానికి కాంగ్రెస్ కూడా రెడీ అవుతోంది. ఇంటే రాజకీయం పూర్తిగా మారిపోయిందన్నమాట. మంత్రిగా ఉన్న కొండా సురేఖ అత్యంత సీనియర్ నేత. ఆమెకు రాజకీయాల్లో ఎప్పుడు ఎలా మాట్లాడాలో తెలుసు. ఫైర్ బ్రాండ్ నేతగా పేరుంది. ఆమె రాజకీయ విమర్శలు చేశారు కానీ ఎప్పుడూ వివాదాస్పదం కాలేదు. కానీ తొలి సారిగా ఆమె కేటీఆర్ ఇష్యూలో నాగార్జున కుటుంబాన్ని, హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ను తీసుకు వచ్చారు. మాములుగా ఆరోపణలు చేస్తే.. పెద్దగా ఎఫెక్ట్ ఉండదేమో కానీ.. ఆమె చెప్పిన విధానం బీఆర్ఎస్ నేతలకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తుంది. చాలా విడమర్చి చెప్పారు. ఆమ చేసిన వ్యాఖ్యలు క్షణాల్లోనే వైరల్ అయిపోయాయి. అలాంటి గాసిప్స్ సోషల్ మీడియాలో ఇప్పటికే చెప్పుకుంటూ ఉండటంతో ఇక వాటికి తిరుగులేకుండా పోయిది. కానీ కొండా సురేఖ చేసింది కరెక్ట్ కాదన్న వాదన ఎక్కువగా వినిపిస్తోంది. అయితే ఆమె కావాలనే ఆ వ్యాఖ్యలు చేశారని కోరుకున్న ఎఫెక్ట్ వచ్చేందుకే అలా మాట్లాడారని అంటున్నారు. బీఆర్ఎస్ మహిళా నేతలు కొండా సురేఖపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కొండా సురేఖతో మరో మహిళ మాట్లాడిన ఆడియో టేపును వైరల్ చేస్తున్నారు. కొండా సురేఖపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ నేతలపై రివర్స్ ఎటాక్ చేస్తున్నారు. ఇది అంతటితో ఆగిపోదని ముందు ముందు మరికొన్ని మాటల మంటలు, వీడియోలు, ఆడియోలు లీక్ అవుతాయన్న ప్రచారాన్ని మైండ్ గేమ్ మాదిరిగా రెండు పార్టీల నేతలు చేస్తున్నారు. దీంతో ఇప్పుడల్లా ఈ టాపిక్ కు అంతం పడే అవకాశం లేదు. అంటే హైడ్రా కూల్చివేతలు.. మూసి నది సుందరీకరణ ఇలా అన్ని వెనక్కి పోతాయన్నమాట. ఈ రాజకీయాలు ప్రజల్లో ఓట్ల పరంగా సృష్టించే ఇంపాక్ట్ ఎంత ఉంటుందో కానీ.. వివాదం సద్దుమణిగిన తర్వాత వేగంగా మర్చిపోతారు ప్రజలు. ఎందుకంటే వారి జీవితాల్లో ఈ రాజకీయ వివాదానికి ప్రాధాన్యత ఉండదు.

హైడ్రా, మూసి కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టగలిగామని ప్రజా వ్యతిరేకత పెంచగలిగామని బీఆర్ఎస్ అనుకుంటోంది. ఇలాంటి సమంయలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా సీన్ మారిపోయింది. ఇప్పుడు బీఆర్ఎస్ టాపిక్ డైవర్ట్ కాకుండా అసలు అంశాన్ని లైవ్ లో ఉంచుకునేందుకు వ్యూహాత్మక రాజకీయం చేయాల్సి ఉంది. కానీ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినిమా తారలతో ముడిపడి ఉన్నాయి కాబట్టి.. వాటి వ్యాప్తిని అపేసి అసలు సమస్యను హైలెట్ చేయడం కత్తి మీద సాము లాంటిదే.

# మూసి ముందుకు సాగేనా

హైదరాబాద్, అక్టోబరు 4, మూసీ సుందరీకరణ తెలంగాణలో రాజకీయ మంటలు రేపుతోంది. సుందరీకరణ చేసి తీరుతామని అధికార పార్టీ కుండబద్ధలు కొట్టి చెప్తుంటే.. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లు కూల్చి ఎలా ముందుకు వెళ్తారో తాము చూస్తామంటూ విపక్షాలు సవాల్ విసురుతున్నాయి.

మూసీ సుందరీకరణ.. తెలంగాణ రాజకీయాల్లో కాక రేపిన అంశం. కాంగ్రెస్ ఎబ బీఆర్ఎస్ గా మారిపోయింది ఈ ఇష్యూ. నార్సింగి టు నాగోల్. 55 కిలోమీటర్ల మేర రూపురేఖలు మార్చి కమర్షియల్ హబ్‌గా మార్చుతామని అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైంది.

సుందరీకరణ పనుల్లో భాగంగా చాదర్‌ఘాట్ మూసీ పరిధిలో నదీ గర్భంలో ఉన్న ఇండ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇక్కడ ఉన్న 140 నిర్వాసిత కుటుంబాలను చంచల్‌గూడ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లలోకి తరలించారు..అయితే సర్కారు చర్యలపై ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. ఇది అభివృద్ధినా? పేదలను రోడ్డు మీద వేయడమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వ చర్యలను విపక్షాలు తప్పుబడుతున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రాజెక్టు రాహుల్ డైరెక్షన్‌లో నడుస్తుందన్నారు. కర్ణాటక సీఎం స్కాంలో ఇరుకున్నారు. అక్కడ డిప్యూటీ సీఎం డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే తెలంగాణ నుంచి బంగారు బాతుగా మూసీ ప్రాజెక్టును ఎంచుకున్నారని ఖఖీ విమర్శించారు. కూల్చివేతల గందరగోళ వాతావరణంతో తెలంగాణలో పండుగ సందడే లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ ప్రాజెక్ట్‌పై మా విజన్ ఏంటనేది.. రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్న కేటీఆర్, ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రభుత్వం దగ్గర డీపీఆర్ కూడా లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేసీఆర్ గతంలో 3 గంటల ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీపై ప్రభుత్వం 3 నిమిషాల వివరణ ఇవ్వగలదా? అని ప్రశ్నిస్తున్నారు.

అయితే మూసీ విషయంలో రాహుల్‌గాంధీని లాగడమెందుకు? ఏమైనా ఉంటే లోకల్‌గా మనం.. మనం చూసుకుందామంటున్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయని కారణంగానే ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. దీనికి కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌పై ఏ పార్టీకి ప్రేమ ఉందో ప్రజలకు తెలుసన్నారు. కక్ష కట్టింది కాంగ్రెసా? బీఆర్ఎస్సా? అని ప్రశ్నించారు.మరోవైపు, కూల్చివేతలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్లతో సుందరీకరణ అవసరమా? అంత బడ్జెట్ భరించే శక్తి రాష్ట్రానికి ఉందా? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అక్బరుద్దీన్‌తో కలిసి లండన్ వెళ్లి లండన్ మాదిరి చేస్తామంటే ఎలా కుదురుతుందని ప్రశ్నిస్తున్నారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే కూలుస్తా అంటే ఎలా అంటున్నారు కిషన్ రెడ్డి. మూసీకి రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుదంటున్న కేంద్ర మంత్రి.. కూల్చివేతలను అడ్డుకొని తీరుతామని అంటున్నారు.మూసీ బాధితులకు చంచల్‌గూడలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను స్థానిక ఓఎఓ ఎమ్మెల్యే బలాల తనిఖీ చేశారు. అక్కడ ప్రజలకు ఎలాంటి వసతులు కల్పించారన్న దానిపై ఆరా తీశారు. బాధితులందరికి అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి. అలా కాకుండా ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకునేది లేదంటున్నారు. బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. అసలు కేటీఆర్, హరీష్‌రావుకు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఒక్కసారి నల్లగొండకు వచ్చి ఇక్కడి పరిస్థితులు చూడాలన్నారు. అవసరం లేకున్నా బీఆర్ఎస్ మల్లన్నసాగర్ కట్టిందన్నారు మంత్రి కోమటిరెడ్డి. మీకు గోదావరి నీళ్లు.. మాకు మూసీ నీళ్లా? అని ప్రశ్నించారు.

నల్లగొండ జిల్లా అంటే బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపమో చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించినందుకు నల్లగొండపై పగబట్టారని ఆరోపించారు.సో.. ఇప్పుడు మూసీ అంశం హైదరాబాద్ దాటి.. తెలంగాణ జిల్లాలకు వెళుతోంది. అయినా ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటోంది. కాని విపక్షాలు మాత్రం పేదలు ఇళ్లు కూల్చితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి.

# ఆడవాళ్లు అంటే చులకన...

హైదరాబాద్, అక్టోబరు 4,చులకన...ఆడ పిల్లలు అంటే చులకన...అందులోనూ హీరోయిన్లు అంటే ఇంకా చులకన...ప్రేక్షకులే కాదు... ప్రభుత్వ పెద్దలలోనూ అదే చులకన...బహుశా... ఆడదానికి ఆడది శత్రువు అంటే ఇదేనేమో!?అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకుల వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తీసుకువచ్చారు కొండా సురేఖ. ఆవిడ చెప్పిన మాటల్ని ఆల్మోస్ట్ అందరూ వినే ఉంటారు. ఇంకోసారి వాటిని ఇక్కడ ప్రస్తావించాలని అనుకోవడం లేదు. కానీ, గౌరవప్రదమైన పదవిలో ఉన్న కొండా సురేఖ ఆ విషయాన్ని ఇప్పుడు బయట పెట్టడం వెనుక అంతర్యం ఏమిటి? ఫక్తు రాజకీయం తప్ప మరొకటి ఏముంది?కొండా సురేఖ ప్రజల్లో ఉన్న మనిషి. పలుకుబడి ఉన్న మహిళ. అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను ఇరుకున పెట్టడానికి కాకపోతే ఇప్పుడు ఎందుకు ఆయనకు సమంతకు ముడిపెట్టి ఈ వ్యాఖ్యలు చేయడం? విడాకులు తీసుకున్నప్పుడు సురేఖ ఎక్కడ ఉన్నారు? అప్పుడు ఆమె అధికారంలో లేకపోవచ్చు... కానీ, సాటి మహిళకు అండగా గళం వినిపించే అంత ధైర్యం లేదా? అధికారంలో ఉన్న వ్యక్తులను ప్రశ్నించే గుణం లేదా? లేదంటే ఆ సమయంలో ఎవరు ఎటు పోతే నాకెందుకు అని ఊరుకున్నారా? ఇప్పుడు తనపై ట్రోలింగ్ వచ్చేసరికి కేటీఆర్ మీద విమర్శలు చేశారు. లేదంటే ఆ విషయం వదిలి ఊరుకునేవారా? తనకు అవమానం జరిగితే తప్ప వేరొక మహిళకు జరిగిన అన్యాయం కొండా సురేఖకు గుర్తు రాలేదా?కొండా సురేఖ కేవలం కేటీఆర్ మీద ఆరోపణలు చేయలేదు. తెలుగు చిత్రసీమతో పాటు తమిళ, హిందీ చిత్ర పరిశ్రమలలో ఎంతో గౌరవం, మన దేశ ప్రజలలో ఎంతో పలుకుబడి ఉన్న అక్కినేని కుటుంబం మీద ఆవిడ అబాండాలు వేశారు. అక్కినేని ఫ్యామిలీకి ఉన్న ఆస్తిలో ఎన్ కన్వెన్షన్ విలువ చాలా అంటే చాలా చాలా చాలా తక్కువ. ఆ విలువ ఎంతన్నది పక్కన పెట్టండి. ఆస్తి కోసం విలువల్ని అక్కినేని ఫ్యామిలీ పణంగా పెడతారని చౌకబారు దిగజారిన మాటలు కొండా సురేఖ వ్యాఖ్యల్లో ఉన్నాయి. అక్కినేని ఫ్యామిలీ పరువు ప్రతిష్టలను కించ పరిచే విధంగా మాత్రమే కాదు... ఇండస్ట్రీలో హీరోయిన్లపై, ఆ మాటకు వస్తే ఆడపిల్లల మీద ఆవిడ మనసులో ఎటువంటి గౌరవం లేదనే విషయం అర్థమవుతుంది.సమాజంలో మహిళలకు భద్రత కల్పించాల్సిన స్థానంలో, ప్రభుత్వంలోని ఒక కీలక పదవిలో కొండా సురేఖ ఉన్నారు. మహిళల మీద ఎవరైనా విమర్శలు చేస్తే, మహిళ గౌరవానికి భంగం వాటిల్లితే ఖండించాల్సిన బాధ్యత ఆమెపై ఉంది. ఒక మహిళగా సాటి మహిళకు అండగా నిలవాలని ప్రతి ఒక్కరూ ఆశించేది. అయితే... ఓ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న మహిళా మంత్రి ఇంకెంత బాధ్యతగా ఉండాలి? అటువంటివి ఏమీ లేకుండా అక్కినేని కుటుంబాన్ని, సమంతను చులకన చేసేలా కొండా సురేఖ మాట్లాడడం ఎంతవరకు సబబు? ఎందుకు అంత దూర దృష్టితో ఆవిడ ఆలోచించ లేకపోయారు? పోరు గడ్డ (వరంగల్) నుంచి ప్రభుత్వంలోని పదవి వరకు కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి ప్రజలకు తెలుసు. కానీ, కొండా సురేఖ చేసిన తాజా వ్యాఖ్యలు వారి కుటుంబ ప్రతిష్ట మీద మచ్చ అని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. మహిళగా ఆమె స్థాయిని దిగజార్చాయని చెప్పడంలోనూ సందేహం అవసరం లేదు. పదవి లేని సమయంలో సమంతకు కొండా సురేఖ ఎందుకు అండగా నిలబడలేదు? ఆ సంగతి వదిలేద్దాం... అత్యాచార ఘటనలలో బాధిత మహిళ పేరు బయటకు చెప్పకూడదని న్యాయస్థానాలు చెబుతాయి కదా. కోర్టుల వరకు ఎందుకు? సాటి మనిషిగా బాధితురాలి పేరు చెబితే ఆమె భవిష్యత్తు ఎలా ఉంటుందోనని మనమే ఆలోచిస్తాం కదా! ఆ విచక్షణ కొండా సురేఖకు ఎందుకు లేకుండా పోయింది? ఒక్క క్షణం కొండా సురేఖ వెర్షన్ నిజమే అని అనుకుందాం... అప్పుడు ఆవిడ చెప్పిన మాటల ప్రకారం సమంత బాధితురాలే కదా! సమంత పేరు చెప్పకూడదని ఇంగితం ఎందుకు లేకుండా పోయింది? సమంత మీద విమర్శలు చేశారు. నిన్న మొన్నటి వరకు రకుల్ ప్రీత్ సింగ్ మీద కొందరు రాజకీయ నాయకులు విమర్శలు చేశారు. లేదంటే ఓ పార్టీకి చెందిన డిజిటల్ టీమ్ కేటీఆర్, రకుల్ ఫోటోలతో మీద ట్రోలింగ్ నడిపింది. రేపు ఇంకొక మహిళ మీద చేయరనే గ్యారెంటీ ఏమిటి? తెలంగాణ రాజకీయాలకు ప్రతిసారి ఎవరో ఒక మహిళ బలి పశువు కావాలా? మీ రాజకీయాలకు మరో మహిళను ఎందుకు పావుగా వాడుతున్నారు? బలి పశువు చేస్తున్నారు? ఆడపిల్లల పేర్లు తీయకుండా మీరు రాజకీయాలు చేయలేరా? ఆడపిల్లలు అంటే ఎందుకు అంత చులకన?? ఇప్పటివరకు తెలంగాణ రాజకీయాలలో హీరోయిన్లతో ముడిపెడుతూ విమర్శలు చేయడం తప్ప ఏనాడైనా ఆధారాలు చూపించారా? ఓ సాటి మహిళగా మరొక మహిళ మీద ఇటువంటి విమర్శలు చేసే ముందు సమాజంలోకి ఎటువంటి సంకేతాలు పంపిస్తున్నాం? అనేది ఈ రాజకీయ నాయకులు ఎందుకు ఆలోచించలేకపోతున్నారు? లేదంటే రాజకీయాలలో వ్యభిచారం ఉందని పరోక్షంగా అంగీకరిస్తున్నారా? తప్పండి... మీ రాజకీయ ప్రత్యర్థుల మీద విమర్శలు చేయడానికి మహిళలను బలి పశువులు చేయడం చాలా తప్పు! గంటకు ఓ అత్యాచారం, రోజుకు ఒక హత్యాచారం... దేశంలో ఇంతేనేమో!? ఎప్పటికీ పరిస్థితులు మారవేమో!? అని కొందరు ప్రజలు అలవాటు పడొచ్చు. కానీ, ఇలా ఎన్నాళ్ళు? ఇంకా ఎన్నేళ్లు? మహిళల మీద, ఇంకా ముక్కుపచ్చలారని చిన్నారుల మీద యదేచ్ఛగా జరిగే ఈ దాడులు?? వీటికి అడ్డుకట్ట పడదా??? అసలు లోపం ఎక్కడ ఉందని ఆలోచిస్తే... కొందరి ఆలోచనల్లో ఉందనిపిస్తుంది. కొండా సురేఖ వంటి మహిళలు చేసే అనాలోచిత, స్వార్థపూరిత రాజకీయ విమర్శల్లోనూ ఉందనిపిస్తుంది.సమాజంలో హీరోయిన్లు అంటే చాలా చులకన భావం ఉంది. అత్యాచారాలకు కారణం మహిళల దుస్తుల నుంచి హీరోయిన్ల వేషధారణ వరకు అని కామెంట్ చేసే జనాలు మనలో ఉన్నారు. హీరోయిన్లు కావడానికి ముందు వారూ సమాజంలో సాటి మహిళలు అని గుర్తించండి. ప్రభుత్వాలలో ఉన్నత స్థాయిలలో ఉన్న వ్యక్తులు ఆయా హీరోయిన్ల మీద విమర్శలు చేస్తే కింది స్థాయిలో సామాన్యులు తమ ఇరుగుపొరుగు అమ్మాయిల మీద ఎటువంటి వ్యాఖ్యలు చేస్తారో ఆలోచించండి! హీరోయిన్లను తక్కువ చేసి, వాళ్లను అంగడిలో ఆటబొమ్మలుగా చిన్న చూపు చూడటం మానేసి, సాటి మహిళగా వాళ్లకు మరొక మహిళ గౌరవం ఇచ్చిన రోజున అందరిలో మార్పు మొదలవుతుంది. తప్పకుండా మొదలై తీరుతుంది.

# ప్రతిపక్షాలను ఢీ కొనేందుకు పక్కా ప్లాన్

వరంగల్, అక్టోబరు 4,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు కావొస్తుంది. రైతు రుణమాఫీ నుంచి మూసీ సుందరీకరణ వరకు ప్రతీ అంశంపై అపోజిషన్ నుంచి ప్రెజర్ ఎదుర్కోటోంది అధికార పార్టీ. ఈ అంశాలపై జనంలో కూడా తీవ్ర చర్చనీయాంశం అవుతుండంటంతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. విపక్షాల విమర్శలను తిప్పికొట్టకపోతే జనం నుంచి మరింత వ్యతిరేకత వ్యక్తం అవుతుందని.. దీన్ని సాధ్యమైనంత త్వరగా యాక్షన్‌కు రియాక్షన్ ఉండాలని భావిస్తోంది. అందుకోసమే ఈ మధ్య కాంగ్రెస్ శాసనసభాపక్షం సమావేశం ఏర్పాటు చేసింది. కొత్త పీసీసీ చీఫ్‌కు సన్మానం పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపైనే చర్చించారు. ప్రభుత్వంలో భాగస్వామ్యమైన కార్పొరేషన్ ఛైర్మన్లతో పీసీసీ చీఫ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు.ఇప్పటి దాకా ఓ లెక్క. ఇప్పటి నుంచి మరో లెక్క అంటోంది తెలంగాణ కాంగ్రెస్. అంటే పడ్డాం.. అపోజిషన్ కదా అని వదిలేశాం..ఇక కథ వేరే ఉంటదని చెప్తోంది. ప్రతిపక్షాల మాటకు ధీటుగా జవాబు ఇస్తామంటోంది. విపక్షాల విమర్శలను ఎలా తిప్పికొట్టాలనే దానిపై మేధోమధనం చేస్తోంది. అందుకోసం సరికొత్త వ్యూహంతో ముందుకెళ్లాలని చూస్తోంది కాంగ్రెస్. విపక్షాల వ్యూహాలను చిత్తు చేసేందుకు సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసుకుంటోంది.కార్పొరేషన్ ఛైర్మన్ల సమావేశంలో సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రధానంగా ఒక అంశాన్ని బలంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పదేళ్ల తర్వాత కార్యకర్తలు బలంగా పోరాడి సాధించిన అధికారాన్ని కలిసి కట్టుగా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని సెంటిమెంట్‌ను రగిలించారట. ప్రభుత్వం అనేక మంచి పనులు చేస్తున్నా..వాటిని జనంలోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో విఫలమవుతున్నామనే అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసినా అనుకున్నంత పాజిటివ్ రాకపోగా..జనంలో నెగిటివ్ అవుతున్నామని ప్రస్తావించారు. రుణమాఫీ కాని రైతులకు కూడా త్వరలో రుణమాఫీ చేస్తామనే భరోసా క్యాడర్‌కు కల్పించాలని నేతలకు దిశానిర్దేశం చేశారట. ఇక హైడ్రా విషయంలో విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో విఫలమవుతున్న విషయాన్ని కూడా చర్చించారు. చెరువులు, పార్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ విషయంలో ప్రజల్లో పాజిటివ్ చర్చ జరిగేలా ప్రయత్నించాలని సీఎం, పీసీసీ చీఫ్ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఇక మూసీ సుందరీకరణ విషయంలో పార్టీ గొంతు ఏమాత్రం జనంలోకి పోవడం లేదని అటు సీఎం, ఇటు పీసీసీ చీఫ్ ఇద్దరూ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ విషయంలో గతంలో బీఆర్ఎస్, బీజేపీలు చెప్పిన హామీలను జనంలోకి తీసుకెళ్లాలని సూచించారు. పేదలు, మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందనే భరోసా కల్పించడంలో వెనకబడిపోయామన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ కూడా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలను జనంలోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో పార్టీ ముందుండాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు సమిష్టిగా పనిచేస్తేనే త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి రిజల్ట్ వస్తుందని లేకపోతే పరిస్థితి చేయిదాటి..అందరూ మునిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో అపోజిషన్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ వేస్తున్న యాక్షన్ ఎంత వరకు వర్కౌట్ అవుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్

హైదరాబాద్, అక్టోబరు 4,తెలంగాణలో కొత్త రైల్వే లైను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఒడిసాలోని మల్కన్ గిరి నుంచి తెలంగాణలోని భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఈ రైల్వే లైను నిర్మాణం కొనసాగుతుంది. మొత్తం 290 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఒడిసా, తెలంగాణ, ఏపీ, జార్కండ్, చత్తీస్ గడ్ ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలను కలుపుతూ, సరకు రవాణాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ప్రాజెక్టుగా ఇది రూపుదాల్చనుంది. రూ.7383 కోట్లతో ఈ లైను నిర్మించేందకు తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు కూడా దీనివల్ల అత్యధిక ప్రాధాన్యం దక్కబోతోంది. 34 వంతెనలు వస్తాయి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలకు అనుసంధానం చేయడంతోపాటు మహానది కోల్డ్ ఫీల్డ్ నుంచి దక్షిణ భారతదేశంలోని విద్యుత్తు తయారీ ప్లాంట్లకు బొగ్గు సరఫరాను వేగంగా చేయడానికి మార్గం సుగమం అవుతుంది. అంతేకాకుండా ఇనుప ఖనిజం, అల్యూమినియం పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టువల్ల భారీ లబ్ధి చేకూరనుంది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సులభతరం అవుతుంది. ఈ మార్గంలో మొత్తం 34 పెద్ద వంతెనలతోపాటు 264 చిన్న వంతెనలు, 41 ఆర్వోబీలు, 76 ఆర్ యూబీలు నిర్మిస్తారు. భద్రాచలం వల్ల భారీ వంతెన నిర్మాణంలోకి వస్తుంది. ఖాజీపేట-విజయవాడ ప్రధాన మార్గానికి ఇది బ్రాంచ్ లైన్ అని చెప్పొచ్చు. తీర ప్రాంతానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం తీర ప్రాంతంలో చెన్నై, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ మీదగా కోల్ కతా వరకు రైల్వే లైను ఉంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఈ వరంగల్ - భద్రాచలం - మల్కన్ గిరి - జయపూర్ - టిట్లాగఢ్ మార్గం ప్రత్యామ్నాయంగా ఉంటుంది. దీనివల్ల బస్తర్ నుంచి దక్షిణ భారతదేశానికి 124 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రాజమండ్రి, విశాఖపట్నం వంటి రద్దీ మార్గాలను దాటవేయడానికి అనువుగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు వల్ల కోటి పనిదినాల ఉపాధి కార్మికులకు లభించబోతోంది.

# నాగార్జున పొలిటికల్ టార్గెట్..



హైదరాబాద్, అక్టోబరు 4, రాజకీయ నేతలు, సినిమాస్టార్లది అవినాభావ సంబంధమే. మరీ ముఖ్యంగా సినీ నటులకు పొలిటికల్ లీడర్లకు మధ్య సత్సంబంధాలు ఉండటం కామనే. అయితే.. ఇవి ఒక్కోసారి అనుకోని ఇబ్బందులుగా మారుతుంటాయి. ఇప్పుడు టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున ఫ్యామిలీ విషయంలోనూ ఇదే జరుగుతోందన్న చర్చ మొదలైంది. హైడ్రా.. ఈ పేరు చెబితే అంతా హడల్. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతల అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా రగులుతూనే ఉంది. హైడ్రా పేరు మార్మోగింది మాత్రం.. నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేసినప్పుడే. సినిమా రంగంలో పెద్ద కుటుంబానికి చెందిన నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా కూల్చేసిందంట అనే వార్త అటు టాలీవుడ్‌లో, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో తెగ హడావుడి చేసేసింది. దీనిపై రోజుల తరబడి చర్చోపచర్చలు జరిగాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి నాగార్జున సన్నిహితంగా మెలిగే వారని.. అందుకే ఆయన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌కు ఎసరొచ్చిందన్న వాదనలు టాలీవుడ్ అండ్ పొలిటికల్ సర్కిల్స్‌లో బాగా హల్ చల్ చేశాయి. అప్పట్లో నాగార్జున కోడలుగా ఉన్న ఇప్పటి మాజీ కోడలు , హీరోయిన్ సమంత తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేవారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో బీఆర్ఎస్‌నే కాకుండా గతంలో ఆ పార్టీకి సన్నిహితంగా మెలిగిన వారిని కూడా రేవంత్ సర్కార్ టార్గెట్ చేసిందన్న వాదనలు ఉన్నాయి. అందుకే ఎస్పెషల్లీ టాలీవుడ్‌కు చెందిన వారిలో నాగార్జున టార్గెట్‌గా ఆయనకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఇష్యూలో రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకత కంటే సానుకూలతే ఎక్కువ వచ్చిందని చెప్పాలి. సీఎం రేవంత్ నాగార్జునను ప్రత్యేకంగా ఏమీ టార్గెట్ చేయలేదని.. హైడ్రా బాధ్యతల నిర్వహణలో భాగంగా తన, పర బేధం లేకుండా ఒకే ధోరణిలో వెళ్తోందన్న వాదనలు వినిపించాయి తనవాళ్లు, పరాయి వాళ్లనే తేడా లేకుండా ఆక్రమణల కూల్చివేతలో హైడ్రా పారదర్శకంగా వ్యవహరించిందని రేవంత్ సర్కార్‌పై కొందరు ప్రశంసలు కురిపించారు కూడా. ఆ తర్వాత దీనిపై పెద్దగా చర్చ జరగలేదు. సో.. ఈ ఇష్యూలో ప్రభుత్వానికి పాజిటివ్ మైలేజ్ బాగానే వచ్చిందని చెప్పాలి. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం డిఫెన్స్‌లో పడే సిచ్యుయేషన్ వచ్చింది. అది కూడా అక్కినేని నాగార్జున ఫ్యామిలీ గురించే. మంత్రి కొండా సురేఖ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శించారు. ఇందులో హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల విడాకుల అంశం ప్రస్తావించడం పొలిటికల్ దుమారాన్ని రేపింది. అసలు నాగార్జున, చైతూ, సమంతలకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేకున్నా.. వారిని ఈ చర్చలోకి లాగడం పెద్ద వివాదమైకూర్చుంది. అటు రాజకీయ నేతల నుంచే కాకుండా ఇటు టాలీవుడ్ ప్రముఖుల నుంచి కూడా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఏ ఉద్దేశంతో వాళ్లను ఇందులోకి లాగి కాంట్రవర్సీని చేశారన్న చర్చ జరుగుతోంది. ఇది అనుకోకుండా జరిగిందా..? లేక వాంటెడ్‌లీ నాగార్జున ఫ్యామిలీ టార్గెట్‌గా జరిగిందా..? అనేది అందరిలో మెదులుతున్న ప్రశ్న. గతంలో నాగ్ బీఆర్ఎస్ సర్కార్‌తో రాసుకుపూసుకు తిరగడం వల్లే ఈ నిందలను పడాల్సి వస్తోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను కూల్చినప్పుడు ఇదంతా పరిపాలనా సంస్కరణలో భాగమన్న వాదనలు వినిపించాయి. రేవంత్ సర్కార్ చేసిన దాంట్లో పెద్ద తప్పేం లేదని.. ఎవరి ఒత్తిడిలకు ప్రభుత్వం లొంగకుండా ముక్కుసూటిగా వెళ్తోందన్న ప్రశంసలు దక్కాయి. అట్ ద సేమ్ టైమ్.. ఈసారి మాత్రం కొండా సురేఖ వ్యాఖ్యలతో రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడాల్సి వచ్చింది.

తీవ్రమైన వ్యతిరేకత పొలిటికల్, సినీ వర్గాల నుంచి ఎదుర్కొంటోంది కాంగ్రెస్ సర్కార్. ఇది ఒరకంగా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసిందని అనుకుంటున్నారు. నిజంగానే నాగార్జునను టార్గెట్ చేసుకుని కావాలనే ఈ వ్యాఖ్యలు చేశారన్న నిందలు ప్రభుత్వంపై పడుతున్నాయి. మరి ఈ వివాదానికి ఎలా ముగింపు పలుకుతారనేది చూడాలి.

# వినయ్ భాస్కర్ కు బిగిస్తున్న ఉచ్చు

వరంగల్, అక్టోబరు 4,ఓరుగల్లు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య సవాళ్ల పర్వం నడుస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు కేంద్రంగా ఈ ఛాలెంజ్ ల పర్వం మొదలైంది. కేటీఆర్ వ్యాఖ్యలతో మొదలైన ఈ పొలిటికల్ ఎపిసోడ్ పరస్పర దాడుల వరకూ వెళ్ళింది. నయీం నగర్ నాలాకు సంబంధించి ఎమ్మెల్యే నాయిని సవాల్‌ని స్వీకరించని బీఆర్ఎస్ నేతలు. ఆ మరుసటి రోజు అక్కడకి వెళ్లి హడావుడి చేశారు. ఆ క్రమంలో బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే నాయిని.. పేదల దగ్గర కబ్జా చేసిన భూములు తిరిగివ్వడానికి పదిరోజులు డెడ్ లైన్ విధించడం పొలిటికల్ హీట్ మరింత పెంచింది. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండవ కీలకమైన నగరం వరంగల్. అలాంటి సిటీ గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతూ కాలనీలన్నీ నీట మునుగుతున్నాయి. 2022లో కురిసిన వర్షాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని సుమారు 38 కాలనీలు నీట మునిగి వేల మంది పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చింది. రెండవ రాజధానిగా పేరు ఉన్నప్పటికీ మౌలిక వసతులు కల్పన ముంపు సమస్యను తీర్చడంలో, గత పదేళ ్లగా బిఆర్ఎస్ నిర్లక్ష్యం వహించింది. అసెంబ్లీ ఎన్నికల ముందు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో మౌలిక వసతుల కల్పన కేంద్రంగానే రాజకీయాలు నడిచాయి. ఆ క్రమంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి కి భారీ మెజార్టీ గెలిపించారు హన్మకొండ ఓటర్లు. హనుమకొండ జిల్లాలో ప్రధాన సమస్య నయింనగర్ నాలా ముంపు సమస్య.. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాలా వెడల్పు. రిటైనింగ్ వాల్ నిర్మాణం. నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికగా మొదలు పెట్టించి రికార్డు సమయంలో పూర్తి చేయించారు అంతేకాకుండా పదేళ్లుగా నిర్లక్ష్యంగా నడుస్తున్న కాళోజి కళాక్షేత్రాన్ని పూర్తి చేయించారు. మొత్తంగా గత పదేళ్ల నిర్లక్ష్యానికి 10 నెలల కమిట్మెంట్ కు తేడా చూడండి అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తవుతుండటంతో వాటి క్రెడిట్ దక్కించుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండటం విమర్శల పాలవుతుంది.. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పూర్తైన పనులన్నీ తన హయాంలోనే జరిగినట్లు ప్రచారం చేయడం మొదలుపెట్టారు. అంతేకాకుండా హనుమకొండ జిల్లా సమీక్ష సమావేశంలో స్వయంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ ఎమ్మెల్యే తాను చేసినట్లుగా చెప్పుకొని పూలాభిషేకాలు చేసుకుంటున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యేని వాడు వీడని ఏకవచనంలో సంభోదించడం వివాదాస్పదంగా మారింది. కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నయింనగర్ నాలా పనులు ఎవరు చేశారో నిరూపించాలని ఛాలెంజ్ విసిరారు. 29వ తేదీన 10 గంటలకు నయింనగర్ బ్రిడ్జి పైకి కేటీఆర్ వస్తే, ఎవరిపై ప్రజలు రాళ్ళేస్తారో, ఎవరిపై పువ్వులు వేస్తారో చూద్దామని సవాల్ విసిరారు. చెప్పినట్లుగానే నాయిని రాజేందర్ రెడ్డి నయింనగర్ బ్రిడ్జిపైకి స్థానికులతో కలిసి వెళ్ళారు. కేటీఆర్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మహిళలు చీరె, గాజులు సైతం తీసుకెళ్ళి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని కేటీఆర్ కు, బీఆర్ఎస్ శ్రేణులను హెచ్చరికలు జారీ చేశారు? బీఆర్ఎస్ శ్రేణుల కోసం ఎమ్మెల్యే నాయిని గంటసేపు బ్రిడ్జిపై ఎదురుచూసినా వారు స్పందించలేదు. ఆ క్రమంలో పార్టీ ఆఫీసు కోసం పార్కును కబ్జా పెట్టిన వారు అబద్దాల ప్రచారాలు చేసుకుంటున్నారని నాయిని తీవ్ర స్థాయితో మండిపడ్డారు. అయితే మరసటి రోజు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ తన అనుచరులతో ర్యాలీగా నయీమ్ నగర్ బ్రిడ్జి పైకి వచ్చి బ్రిడ్జి నిర్మాణానికి నిధులను గత సర్కార్ విడుదల చేసిందని తాను బ్రిడ్జి నిర్మాణం మొదలుపెట్టే లోపే ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిందని బ్రిడ్జి క్రెడిట్ ను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారని దోచుకున్న సొమ్మును విదేశాలకు తరలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సైతం బ్రిడ్జి వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేటీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేయగా, సీఎంకు, ఎమ్మెల్యే నాయనికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. దాంతో రెండువర్గాలు ఒకరిపై ఒకరు దూసుకొచ్చి ఘర్షణకు దిగడంతో పోలీసులు ఎంట్రీ ఇచ్చి చెదరగొట్టారు. సుమారు గంట పాటు నయీమ్ నగర్ బ్రిడ్జి వద్ద హైడ్రామా నడిచింది. చివరకు మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తతకు తెరపడింది. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేసిన వ్యాఖ్యలకు మరోసారి ఎమ్మెల్యే నాని నాగేందర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీసీ పేరు చెప్పుకొని బీసీలను అణగతొక్కిన చరిత్ర వినయ్ భాస్కర్‌దని మండిపడ్డారు. తనపై చేసిన ఆరోపాలను నిరూపించాలని మరోసారి సవాల్ విసిరారు. వినయ్ భాస్కర్ చరిత్ర బయటపెడితే మద్రాస్ కు పారిపోవాల్సిందేనని ఫైర్ అయ్యారు. పదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదల దగ్గర దోచుకున్న భూములను తిరిగి వారికివ్వాలని.. దానికి పది రోజుల డెడ్‌లైన్ విధించారు .. లేకుంటే వినయ్ భాస్కర్ బాధితుల సంఘం ఏర్పాటు చేసి ప్రజల ముందు తన చరిత్రను బయటపెడతానని తీవ్ర హెచ్చరికలు చేశారు. పదేళ్లు అభివృద్ధిని పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, 10 నెలల కాంగ్రెస్ పాలనలో పనులు పూర్తి చేయగానే, ఆ క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొట్టాయనే చర్చ హన్మకొండలో జరుగుతోంది. అభివృద్ధి పనుల అంశం పక్కనపెడితే బీఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలను ఎమ్మెల్యే నాయిని ఒక్కొక్కటిగా బయటపెడుతుండటంతో ఎరక్కపోయి, ఇరుక్కున్నమనే భావన బీఆర్ఎస్ శ్రేణుల్లో వ్యక్తమవుతుంది.

# నిజామాబాద్ లో బెర్త్ దక్కేది ఎవరికి...

నిజామాబాద్, అక్టోబరు 4,కాంగ్రెస్ పాలిటిక్సే డిఫరెంట్. ఎవరు ఎప్పుడు ఏ పదవి రేసులో ఉంటారో..ఎవరిని ఎందుకు పదవులు వరిస్తాయో అర్థం కావు. ఇప్పుడు ఇందూరు హస్తం పార్టీ పాలిటిక్స్ కూడా అలాగే ఉన్నాయి. అమాత్యులవారు అనిపించుకోవాలని ఇద్దరు ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. ఒకరికి సీఎం మద్దతు ఉంటే.. మరొకరికి అధిష్టానం ఆశీస్సులు ఉన్నాయట. దాంతో ఇందూరు కాంగ్రెస్‌లో అమాత్య రేసు ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి సహా సీనియర్లు మాజీమంత్రికి జైకొడితే..ఢిల్లీ పెద్దలు మాత్రం జూనియర్‌కు సపోర్ట్ చేస్తున్నారట. రెండో విడత క్యాబినెట్ విస్తరణలో బెర్త్ దక్కుతుందని ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే అందులో సీనియర్ ఎమ్మెల్యే..జూనియర్ ఎమ్మెల్యే మధ్య మంత్రి పదవి కోసం టఫ్ ఫైట్ జరుగుతుంది. బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రేవంత్ క్యాబినెట్‌లో బెర్త్ కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలుస్తోంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి బెర్త్ దాదాపుగా ఖరారైనప్పటికి..ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు తన పేరు పరిశీలించాలంటూ రాహుల్ టీంతో ఒత్తిడి చేయిస్తున్నారట. దీంతో సుదర్శన్ రెడ్డి పేరు ఖరారైనా..మదన్ మోహన్ ప్రయత్నాలతో ఆ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్ పడుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణ ఆలస్యానికి ఇదొక కారణంగా చెబుతున్నారట హస్తం పెద్దలు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మొదటి విడతలోనే తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారట. అయితే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని రాజకీయ పరిణామాలతో బ్రేక్ పడిందనే ఓపెన్ సీక్రెట్. నిజామాబాద్ హస్తం పార్టీలో సీనియర్‌గా ఉన్న మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారుడిగా నియమించారు సీఎం రేవంత్. మహేష్ కుమార్ గౌడ్‌కు పీసీసీ చీఫ్ పదవి దక్కింది. ఇక నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యేగా సీనియర్ కోటాలో సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తన సీనియారిటీని, సిన్సియారిటీని పరిగణనలోకి తీసుకోవాలంటున్నారట సుదర్శన్ రెడ్డి. అయితే ఆయన రెడ్డి సేవలను స్పీకర్‌గా వాడుకోవాలని అధిష్ఠానం భావించినా..ఒప్పుకోలేదని తెలుస్తోంది. క్యాబినెట్ బెర్త్ కోసం పట్టుబట్టి ఓకే అనిపించుకున్నా..మదన్ మోహన్ పేరు తెరపైకి రావడంతో జస్ట్‌లో మిస్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. రాహుల్ టీమ్ మదన్ మోహన్ పేరును ప్రస్తావిస్తుంటే?రాష్ట్ర నాయకత్వం సుదర్శన్ రెడ్డికి మద్దతిస్తున్నారట. ఇక కాబోయే మంత్రినంటూ సుదర్శన్ రెడ్డి జిల్లాలో హడవుడి చేస్తున్నారట. ఎవరు పోటీకి వచ్చినా సీనియారిటికే ప్రాధాన్యత ఉంటుందని సుదర్శన్ రెడ్డి చెప్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి సర్ది చెప్పారని ప్రచారం జరుగుతోంది. మదన్ మోహన్‌కు చీఫ్ విప్ ఆఫర్ చేశారట. దీంతో సుదర్శన్ రెడ్డి లైన్ క్లియర్ అయిందని అంటున్నారు. మొత్తానికి పెద్దాయన పంతం నెగ్గించుకుని రేవంత్ రెడ్డి టీమ్‌లో బెర్త్ దక్కించు కోబోతున్నారని ఖుష్‌లో సుదర్శన్ రెడ్డి వర్గీయులు.

# బాసర ఆర్జీయూకేటీ ఇన్ఛార్జి ఉపకులపతిపై కరపత్రాల ఆరోపణలు కలకలం




బాసర ఆర్జీయూకేటీ ఇన్ఛార్జి ఉపకులపతి పై పలు ఆరోపణలతో కూడిన కరపత్రం గురువారం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ పేరిట విడుదలవడం కలకలం సృష్టిం చింది...ఆ కరపత్రం పలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ తో పాటు ఆర్జీయూకేటీ ఉపకులపతిగా కొనసాగుతూ, పేద విద్యార్థులకు చెందాల్సిన డబ్బులు కాజేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆ కరపత్రం లో ఆరోపించారు. హైదరాబాద్లోని కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని, ట్రిపుల్ ఐటీ ఉద్యోగులుగా రూ.లక్షల జీతం ఇస్తూ అక్రమాలకు తెరలేపారన్నారు. ఆర్జీయూకేటీలో విద్యార్థులు, మహిళా ఉద్యోగులను వేధించడం, అప్పుడ ప్పుడూ ఇక్కడికి వస్తూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన డబ్బులు దండుకున్నాడన్నారు... చేయని పనులకు నకిలీ బిల్లులు సృష్టించి, భోజనశాలల నిర్వాహకుల వద్ద డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై ' ఆర్జీయూకేటీ ఉపకులపతిని చరవాణిలో సంప్రదించాలని ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

# మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శ్రీపతి బానయ్య ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మంథని పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య తల్లి శ్రీపతి లక్ష్మి ఇటీవల మరణించగా మంత్రి శ్రీధర్ బాబు బానయ్య ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఓడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, నక్క శంకర్, యువజన నాయకులు పెంటరి రాజేందర్, ఎరుకల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# యాశోద ఆసుపత్రిలో బీఆర్ఎస్ నేతల హంగామా

## ఆసుపత్రి అద్దాలు ధ్వంసం

హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి లో టీఆరెఎస్ నాయకులు హంగామా సృష్టించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుచరులు ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది, స్టాఫ్ పై దాడి చేసి అక్కడి అద్దాలు ధ్వంసం చేసారు. యశోద హాస్పిటల్ లో ఓ యూ ట్యూబర్ ను పరామర్శించడానికి బీఆర్ఎస్ నాయకులు వెళ్ళారు. ఆసుపత్రిలో నేతలు సెల్ ఫోన్ తో వీడియోస్ తీస్తున్నారు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది వీడియోస్ తియకండి అంటూ అడ్డుకున్నారు. మాజీ మంత్రి నే వీడియోస్ తియ్యోదు అంటావా జగదీశ్వర్ రెడ్డి రెచ్చిపోయాడు. సెక్యూరిటీ సిబ్బంది, డాక్టర్స్, స్టాఫ్ పై దాడికి దిగాడు.

## మత్తు పదార్ధాలు స్వాధీనం

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో గల ఓ గోదాంలో 43 లక్షల విలువ చేసే మత్తుపదార్ధాలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సూపర్డెంట్ ప్రదీప్ రావు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు వచ్చిన పక్క సమాచారం మేరకు నిర్మల్లోని గంధం శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఆయన ఇంట్లో 3.3 కిలోలల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు శాంతినగర్ లోని ఓ గోదాంలో నిల్వ చేసిన 728 క్లోరల్ హైడ్రేట్ చేసుకున్నట్లు తెలిపారు. గంధం శ్రీనివాస్ గౌడ్ కి సోలాపూర్ శీను ఎలియాస్ భాయ్ ల్ప్రాజోలం ను, రాజస్థాన్ కు చెందినటువంటి రూప్ సింగ్ అనే వ్యక్తి క్లోరోహైడ్రేడ్ ను గత కొంతకాలంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వీటిని కల్తీ కళ్ళు తయారీకి వినియోగిస్తారన్నారు. నిషేధిత మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# సినిమా





## మంచి కంటెంట్‌తో కలి



యువ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించిన సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. శివ శేషు దర్శకుడు. లీలా గౌతమ్ వర్మ నిర్మాత. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా నేడు (శుక్రవారం) రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిత్ర సమర్పకులు కె రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, 'ఈ రోజు సమాజాన్ని పట్టి పీడిస్తున్న జాఢ్యం ఆత్మహత్యలు. ఆత్మహత్యకు పురికొల్పే ఆలోచలను కొద్ది సేపు నియంత్రించుకుంటే ఎన్నో ప్రాణాలు నిలుస్తాయి. ఈ పాయింట్‌తో సినిమాను నిర్మించాం' అని తెలిపారు. 'మా మూవీ టీజర్ రిలీజ్ చేసి సపోర్ట్ అందించిన నాగ్ అశ్విన్‌కి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రభాస్‌కు, ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రశాంత్ వర్మకు థ్యాంక్స్' అని నిర్మాత లీలా గౌతమ్ వర్మ చెప్పారు. దర్శకుడు శివ శేషు మాట్లాడుతూ, 'మనం పడితే ఆ బాధ మనకు మాత్రమే తెలుస్తుంది. మనం తిరిగి నిలబడి ఎదిగితే అది పదిమందికి తెలుస్తుంది. అదే ఈ సినిమా కాన్సెప్ట్' అని తెలిపారు. హీరో ప్రిన్స్ మాట్లాడుతూ, 'నా క్లోజ్ ఫ్రెండ్ ఉదరుకిరణ్ ఆత్మహత్య చేసుకోవడం నన్నెంతో బాధించింది. ఆత్మహత్యల నివారణ కోసం ఈసినిమా చేశాను. ఈ సినిమా మిమ్మల్ని బాధ పెట్టేలా ఉండదు. ఇందులో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మంచి

## మురళీ మోహన్‌కు అక్కినేని పురస్కారం

అక్కినేని శత జయంతోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 5వ తేదీన ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపీ ఎం.మురళీ మోహన్‌కు డాక్టర్ అక్కినేని స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్టు హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కన్వీనర్ కె.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉదయం ఎంవిపి.కాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తన క్యాంపు కార్యాలయంలో పురస్కార వేడుక పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా అధినేత, ప్రోగ్రాం కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 5న సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో అక్కినేని నటించిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి జరుగుతుందన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగానూ, మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, మాజీ మంత్రి దాడి వీర భద్రరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు గౌరవ అతిథులుగానూ హాజరవుతారని తెలిపారు.

## ధృవ విలన్ వెనుక హెల్త్ ట్రాజెడీ



నిన్నటి తరం ప్రేక్షకులకు అరవింద్ స్వామి అంటే రోజా, బొంబాయి లాంటి బ్లాక్ బస్టర్స్ లో నటించిన అందమైన హీరోగా పరిచయం. ఈ జనరేషన్ కు తను బాగా రిజిస్టరయ్యింది రామ్ చరణ్ ధృవతోనే. కూల్ విలనీని అతను పండించిన తీరు ఆ సినిమా గొప్ప విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అక్కడి నుంచి అతను వెనుదిరిగి చూడాల్సిన అవసరం పడలేదు. వరసగా అవకాశాలు క్యూ కట్టాయి. టైం లేక కొన్ని క్రేజీ ప్రాజెక్టులు సైతం వదులుకోవాల్సి వచ్చింది. ఇటీవలే సత్యం సుందరంలో కార్తీతో తెరను పంచుకున్న అరవింద్ స్వామికి మరో గొప్ప క్లాసిక్ ఖాతాలో పడింది.ఇదంతా బాగానే ఉంది కానీ రోజా పువ్వు కింద ముళ్ళు ఉన్నట్టు అరవింద్ స్వామి జీవితంలోనూ ఒక బ్లాక్ పీరియడ్ ఉండిపోయింది. అదేంటంటే సినిమాలు తగ్గుతున్న టైంలో తనకు వెన్నెముకకు కలిగిన గాయం రెండేళ్ల పాటు మంచానికి పరిమితం చేసింది. ఆ నొప్పి మాములు నరకం చూపించలేదు. సరిగ్గా అప్పుడే కాలికి తాత్కాలిక పక్షవాతం రావడంతో ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఒకటి రెండు కాదు ఏకంగా పదమూడు సంవత్సరాల పాటు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. ఆరోగ్యం ముఖ్యమనుకుని ఇంటివద్దే ఉండిపోయాడు. తనకు లైఫ్ ఇచ్చిన మణిరత్నమే కడలి కోసం పిలిచే దాకా మేకప్ వేసుకోలేదు. ఆ మూవీ డిజాస్టర్ అయినా అరవింద్ స్వామి మళ్ళీ వచ్చాడనే సందేశం దర్శక నిర్మాతలకు తీసుకెళ్లింది. వాటిలో భాగంగా వచ్చిందే తని ఒరువన్. తెలుగులో రీమేక్ అనుకున్నప్పుడు విలన్ పాత్రని డాక్టర్ రాజశేఖర్ ఏరికోరి చేయాలనుకుంటే ఒరిజినల్ వెర్షన్ ఫీల్ మిస్సవుతుందని భావించి రామ్ చరణ్ తో తలపడేందుకు అరవింద్ స్వామినే ఒప్పించి తీసుకొచ్చారు.

## భీమ్ గెలిచాడు.. ఇక రామరాజే బాకీ



రాజమౌళితో ఏ హీరో ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ చేసినా అతని తర్వాత సినిమా ఖచ్చితంగా డిజాస్టరవుతుందనే సెంటిమెంట్ ఇప్పటిదాకా కొనసాగుతూ వచ్చింది. జూనియర్ ఎన్టీఆర్ సైతం దీన్నుంచి తప్పించుకోలేకపోయాడు. రామ్ చరణ్, ప్రభాస్ అందరికీ ఇది అనుభవమే. రెండు దశాబ్దాల తర్వాత తారక్ దాన్ని బ్రేక్ చేశాడు. దేవర విజయం ఇకపై జక్కన్న మీదున్న అపవాదుని పూర్తిగా తొలగిచేసింది. ఏదో మాములు హిట్ అయితే ఏమో అనుకోవచ్చు కానీ రెండో వారంలో అడుగు పెట్టే సమయానికే నాలుగు వందల కోట్ల గ్రాస్ దాటడం మాటలు కాదు. ఫైనల్ ఫిగర్ ఎక్కడ ఆగుతుందో ఇప్పుడే చెప్పడం కష్టం.ఆర్ఆర్ఆర్ హీరోల్లో కొమరం భీమ్ గెలిచాడు. ఇప్పుడు సీతారామరాజు వంతు వస్తోంది. అదే రామ్ చరణ్. అయితే ఆచార్యలో కొంచెం నిడివి ఎక్కువున్న క్యామియో చేసి ఆల్రెడీ ఫ్లాప్ అందుకున్నాడు కాబట్టి రాజమౌళి సెంటిమెంట్ తనకు వర్తించదని మెగా ఫ్యాన్స్ వర్షన్. లేదూ సోలో హీరోగానే దాన్ని బ్రేక్ చేయాలంటే మాత్రం గేమ్ ఛేంజర్ తో దాన్ని మార్చి చూపించాలి. దేవర కన్నా చాలా ముందు మొదలై ఏళ్ళ తరబడి షూటింగ్ జరుపుకున్న గేమ్ ఛేంజర్ డిసెంబర్ విడుదలకు రెడీ అవుతోంది. అభిమానుల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని రా మచ్చా సాంగ్ తిరిగి పెంచింది. దసరా నుంచి ప్రమోషన్ల వేగం పెంచబోతున్నారు. ఎంత కాకతాళీయంగా జరిగినా రాజమౌళి విషయంలో జరిగింది మాత్రం మురారి శాపంలాగా దశాబ్దాల తరబడి వెంటాడుతూ వచ్చింది. ఇప్పుడు నాలుగుసార్లు జక్కన్నతో జట్టు కట్టిన జూనియర్ ఎన్టీఆరే దాన్ని బ్రేక్ చేయడం కన్నా మూవీ లవర్స్ కోరుకునేది ఏముంటుంది.

## సెలవు రోజు దేవర వీరంగం



వీకెండ్లో వసూళ్ల మోత మోగించాక సోమవారం రోజు డల్ అయింది దేవర. వసూళ్లలో బాగా డ్రాప్ కనిపించింది. ఆక్యుపెన్సీలు 25 శాతానికి పడిపోయాయి. దీంతో తారక్ ఫ్యాన్స్ కంగారు పడ్డారు.కానీ బయ్యర్లు సినిమా పుంజుకుంటుందనే ఆశాభావంతోనే కనిపించారు.

అందుక్కారణం దసరా సెలవులు మొదలు కావడమే. అందులోనూ బుధవారం గాంధీ జయంతి కావడంతో అన్ని వర్గాల ప్రేక్షకులూ థియేటర్లకు కదులుతారనే అంచనా ఏర్పడింది.ఐతే దేవర ఫస్ట్ షోల ఊపు చూస్తే సినిమా అంచనాలను మించే గాంధీ జయంతి సెలవును ఉపయోగించుకుందని అర్థమవుతోంది. బుధవారం సెలవు కావడంతో ముందు రోజు రాత్రే దేవర థియేటర్ల దగ్గర సందడి కనిపించింది.

ఫస్ట్, సెకండ్ షోలకు మంచి ఆక్యుపెన్సీలు వచ్చాయి. ఇక బుధవారం మార్నింగ్, మ్యాట్నీ షోలకు ఓ మోస్తరుగా జనం కనిపించారు. సాయంత్రం నుంచి థియేటర్ల దగ్గర హంగామా మామూలుగా లేదు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో దేవర థియేటర్లు చాలా వరకు ప్యాక్డ్ హౌస్‌లతో నడిచాయి. హౌస్ ఫుల్ బోర్డులతో ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చాలా కనిపించాయి. థియేటర్ల దగ్గర జనం టికెట్ల కోసం ఎగబడుతున్న దృశ్యాలు దర్శనమిచ్చాయి.అలాగే బుక్ మై షోలో సోల్డ్ ఔట్, ఫాస్ట్ ఫిల్లింగ్ షోలే ఎక్కువగా కనిపించాయి. మొత్తానికి రిలీజ్ టైంలో కొంచెం డివైడ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ.. దేవర బలంగానే నిలబడింది బాక్సాఫీస్ దగ్గర. రిలీజ్ టైమింగ్ విషయంలో టీం చాలా ప్లాన్డ్‌గా ఉందన్నది స్పష్టం. తొలి వీకెండ్లో ఆటోమేటిగ్గా మంచి వసూళ్లు ఉంటాయి. వీక్ డేస్ వచ్చేసరికి దసరాల సెలవులు వచ్చేశాయి.

## భారతీయుడు 3 షాకింగ్ నిర్ణయం ?



దర్శకుడు శంకర్ కెరీర్ లోనే అతి పెద్ద మచ్చగా నిలిచిపోయిన ఆల్ టైం డిజాస్టర్ ఇండియన్ 2 తర్వాత దాని సీక్వెల్ కోసం ఎవరూ ఎదురు చూడటం లేదన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే థియేట్రికల్ బిజినెస్ లో విపరీతంగా నష్టపోయిన లైకా సంస్థ ఈ కారణంగానే వేట్టయన్ ని డిమాండ్ కన్నా తక్కువ రేట్ కి ఇచ్చుకోవాల్సి వచ్చిందట. 1996లో రిలీజైన మొదటి భాగం ఎంత బ్లాక్ బస్టర్ అయినా దాని మీద ఇప్పటి జనరేషన్ కి ఎంత మాత్రం ఆసక్తి లేదని ఓపెనింగ్స్ లోనే అర్థమైపోయింది. అనవసరంగా రిస్క్ చేసి వందల కోట్ల బడ్జెట్ పెట్టడంతో పాటు నాసిరకం కథాకథనాలు భారతీయుడు బ్రాండ్ ని దెబ్బ తీశాయి.తాజాగా వినిపిస్తున్న షాక్ ఏంటంటే ఇండియన్ 3ని నేరుగా ఓటిటిలో రిలీజ్ చేస్తే ఎలా ఉంటుందనే దిశగా లైకా మేకర్స్ ఆలోచన చేస్తున్నట్టు చెన్నై టాక్. అధికారికంగా చెప్పలేదు కానీ ఈ వార్త కోలీవుడ్ మీడియాలో జోరుగా తిరుగుతోంది. ఎందుకంటే కమల్ హాసన్ మణిరత్నంతో చేసిన తగ్ లైఫ్ 2025 వేసవిలో రిలీజ్ చేయబోతున్నారు. దానికన్నా ముందు ఇండియన్ 3 వచ్చే ఛాన్స్ లేదు. ఒకవేళ తర్వాత ప్లాన్ చేద్దామా అంటే బడ్జెట్ మీద వడ్డీలు పెరిగిపోవడంతో పాటు ఓటిటితో చేసుకున్న ఒప్పందం ఇబ్బంది పెడుతుంది. అందుకే ఈ గోలంతా ఎందుకు లెమ్మని డైరెక్ట్ డిజిటల్ అనుకుని ఉండొచ్చు.గేమ్ ఛేంజర్ ఎంత హిట్టయినా దాని ప్రభావం భారతీయుడు 3 మీద సానుకూలంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే ట్రోలింగ్ కంటెంట్ గా మారిన సెకండ్ పార్ట్ మాములు నెగటివిటీ తీసుకురాలేదు. క్లైమాక్స్ విజువల్స్, కాజల్ అగర్వాల్ పాత్ర, సేనాపతి తండ్రిగా కమల్ మూడో పాత్ర, భారీ నిర్మాణం వగైరాలు థర్డ్ పార్ట్ కి సంబంధించి ఆసక్తికరంగా అనిపించాయి.

## ముందు జాగ్రత్త పడుతున్న కిరణ్ 'క'



హిట్లకన్నా ఫ్లాపులే కన్నా ఎక్కువ చూసి సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న కిరణ్ అబ్బవరం ఆశలన్నీ త్వరలో విడుదల కాబోయే 'క' మీదే ఉన్నాయి. ఇది తన మొదటి ప్యాన్ ఇండియా మూవీ.సస్పెన్స్ ఎలిమెంట్స్ తో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ థ్రిల్లర్ లో హీరో పాత్ర పోస్ట్ మ్యాన్.ఒక గ్రామంలో జరిగే అనూహ్య సంఘటనల చుట్టూ అదిరిపోయే ట్విస్టులు ఉంటాయని టీమ్ సభ్యులు అంటున్నారు. ఆ మధ్య వచ్చిన విరూపాక్షకు రెండింతల థ్రిల్స్ ఉంటాయని ఊరిస్తున్నారు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్, లిరికల్ సాంగ్ ప్రేక్షకులకు బాగానే రీచ్ అయ్యాయి. ఇప్పుడు రిలీజ్ డేట్ బాకీ ఉంది.విశ్వసనీయ సమాచారం మేరకు 'క' ను అక్టోబర్ 31 థియేటర్లకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఆ టైంలో పోటీ బలంగా ఉంది. విశ్వక్ సేన్ 'మెకానిక్ రాకీ' ముందే ప్రకటించారు కానీ ఇప్పుడు వాయిదా పడొచ్చనే టాక్ కిరణ్ కు సానుకూలంగా మారుతుంది. దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' డేట్ మారకపోవచ్చు. దానికి అనుగుణంగానే బాలయ్య అన్ స్టాపబుల్ సీజన్ 3 ఎపిసోడ్ లో టీమ్ పాల్గొంది. సత్యదేవ్ 'జీబ్రా' మెల్లగా ఆసక్తిని పెంచుతోంది. వెరైటీ కాన్సెప్ట్ తో పాటు భారీ తారాగణం, రవి బస్రూర్ సంగీతం లాంటి ఆకర్షణలు బజ్ తీసుకొస్తున్నాయి. శివ కార్తికేయన్ 'అమరన్' సైతం రేసులో ఉంది.వీటి మధ్య 'క' తీసుకొస్తే ఖచ్చితంగా రిస్క్ అవుతుంది. అయితే మెకానిక్ రాకీ, లక్కీ భాస్కర్ లు తప్పుకోవచ్చనే సమాచారం ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తన సినిమాని సిద్ధం చేసి పెట్టుకునే ఆలోచనలో కిరణ్ అబ్బవరం ఉన్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే నవంబర్ లో కంగువ వస్తుంది. తెలుగులోనూ భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు.



# క్రీడలు



## 3 ఏళ్లలోనే కోహ్లీ ప్రపంచ రికార్డ్‌కు బ్రేకులు



విరాట్ కోహ్లీ క్రికెట్ ప్రపంచంలో చాలా పాపులర్ పేరు. ఏ రికార్డు పుస్తకంలో చూసినా విరాట్ కోహ్లీ పేరు కనిపిస్తుంది. అయితే, టీ20 గురించి మాట్లాడుకుంటే రన్ మెషీన్ కంటే సూర్యకుమార్ యాదవ్ నాలుగడుగులు ముందున్నట్లు కనిపిస్తున్నాడు. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. స్కై విరాట్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే దిశగా ఉంది. కోహ్లీ సాధించడానికి 10 ఏళ్లు పట్టిన స్థానాన్ని సూర్యకుమార్ యాదవ్ కేవలం 3 ఏళ్లలో సాధించాడు. ఈరోజు సూర్యకుమార్ సామర్థ్యాన్ని ఎవరూ తక్కువగా చూడలేరు. అతడిని టీ20లో కింగ్ అని పిలుస్తుంటారు. అయితే సూర్య సామర్థ్యాన్ని సెలక్టర్లు చాలా ఆలస్యంగా అర్థం చేసుకున్నారు. ఎన్నో ఒడిదుడుకుల తర్వాత 30 ఏళ్ల తర్వాత టీమ్ ఇండియాలో అరంగేట్రం చేశాడు. వన్డే, టెస్టుల్లో సూర్య బ్యాట్ సైలెంట్‌గా నిలిచినా.. టీ20లో స్కై పేరిట ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. కేవలం మూడేళ్ల వ్యవధిలోనే విరాట్ కోహ్లీ ప్రపంచ రికార్డును సూర్యకుమార్ యాదవ్ సమం చేశాడు. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో విరాట్ రికార్డును స్కై వదిలేశాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20 ఇంటర్నేషనల్‌లో కేవలం 71 మ్యాచ్‌లలో 16 ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. 125 మ్యాచ్‌ల్లో విరాట్ పేరిట 16 అవార్డులు ఉన్నాయి. స్కై మరో అవార్డును గెలుచుకుంటే, ఈ రికార్డు అద్భుతం కంటే తక్కువేం కాదు. ఏ బ్యాట్స్‌మెన్ ఈ రికార్డును చేరుకోవడం అసాధ్యం. కాబట్టి సూర్య ఈ మైలురాయిని చాలా త్వరగా సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20 ప్రపంచ కప్ 2026 కోసం సిద్ధమవుతున్నాడు. టీ20కి శాశ్వత కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇటీవల శ్రీలంక టూర్‌లో టీమిండియాకు స్కై అద్భుత విజయాన్ని అందించిన సంగతి తెలిసిందే. ఇందులో అతను అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బంగ్లాదేశ్‌పై స్కై ఎలా రాణిస్తాడనే విషయం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## తెలుగోళ్ళని తొక్కేస్తున్నారా..?



ఇండియాలో క్రికెట్ కి విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ క్రమంలోనే దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంతోమంది టాలెంటెడ్ క్రికెటర్లు అటు భారత జట్టులోకి రావడం చూస్తూ ఉంటాం.కానీ తెలుగు క్రికెటర్ల విషయంలో మాత్రం అటు బీసీసీఐ ఎప్పుడు వివక్షపూరితంగానే వ్యవహరిస్తుంది అనే వాదన వినిపిస్తూ ఉంటుంది. ఎందుకంటే ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ ఎంతలా నిరూపించుకున్నప్పటికీ తెలుగు క్రికెటర్లకి భారత జట్టులో అతి తక్కువగా అవకాశాలు దక్కడం చూస్తూ ఉంటాం. గతంలో అంబటి రాయుడు దగ్గర నుంచి మొన్నటికి మొన్న తిలక్ వర్మ వరకు కూడా ఇదే జరుగుతూ వస్తుంది..అయితే తెలుగు క్రికెటర్లను తొక్కేస్తున్నారు సరైన అవకాశాలు ఇవ్వడం లేదు అన్నది మరోసారి నిరూపితం కాబోతుంది అన్నది తెలుస్తోంది. ఇటీవల భారత జట్టు బంగ్లాదేశ్ తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ ను క్లీన్‌స్వీప్ చేసింది. సీనియర్ల పోరాట స్ఫూర్తితో ఇక ఇప్పుడు టి20 సిరీస్ ని కూడా కైవసం చేసుకోవాలని సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని యువ బృందం పట్టుదలతో ఉంది. అయితే తొలి టీ20 మ్యాచ్ లో జట్టు కూర్పుపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. అయితే తొలిసారి టీం ఇండియాకు ఎంపికైన తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ తుది జట్టులో చోటు దక్కించుకుంటారా లేదా అనే విషయంపై ఆసక్తి నెలకొంది. జైస్వాల్, గిల్ కు విశ్రాంతి ఇవ్వడంతో ఓపెనర్ గా అభిషేక్ శర్మ సంజూలు బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇక వన్ డౌన్ లో కెప్టెన్ సూర్య ఆ తర్వాత రియాన్, రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, శివం దుబే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్ ఆర్డర్లో వస్తారు. ఈ క్రమంలోనే ఫేస్ ఆల్రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, దుబే తూది జట్టులో ఉండడంతో ఇక తెలుగు క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి ని పక్కన పెట్టే అవకాశం ఉంది అన్నది తెలుస్తోంది. దీంతో ఇక తెలుగు క్రికెటర్లు ఎంత అద్భుతమైన ప్రదర్శన కనపరిచినప్పటికీ.. ఎప్పుడూ ఇలా పక్కన పెడుతూనే వస్తున్నారు అంటూ ఇక తెలుగు క్రికెట్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.

# బంగ్లాదేశ్, పాకిస్తాన్ బోణీ



ఐసిసి మహిళల టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లు బోణీ కొట్టాయి. గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు స్కాట్లాండ్‌పై 16పరుగుల తేడాతో, పాకిస్తాన్ జట్టు శ్రీలంకపై 31పరుగుల తేడాతో విజయం సాధించాయి. షార్జా వేదికగా జరిగిన గ్రూప్–బిలో ఈ రెండు మ్యాచుల్లోనూ స్వల్ప స్కోర్లే నమోదయ్యాయి. తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 119పరుగులు చేసింది. బంగ్లా బ్యాటర్లు శోభన(36), షాతీ రాణి(29), నిగర్ సుల్తానా(18) బ్యాటింగ్‌లో రాణించారు. బంగ్లాదేశ్‌ను స్కాట్లాండ్ బౌలర్లు సస్కియా హెర్లే(3/13), ఒలివియా బీల్(1/23)లు రాణించారు. స్వల్ప ఛేదనలో స్కాంట్లాండ్ ఆది నుంచి తడబడింది. ఓపెనర్ సస్కియా హెర్లే(8)ను ఫహిమా ఖాతూన్ ఔట్ చేసి స్కాంట్లాండ్‌ను దెబ్బకొట్టింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ క్యాథరిన్ బ్రిసే(11), ఐసా లీస్టర్(11)లు సైతం ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయారు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ బ్రైసీ(49 నాటౌట్) మాత్రం పట్టు వదల్లేదు. బంగ్లా బౌలర్లు ఒత్తిడి పెంచుతున్నా సరే.. జట్టును గెలిపించేందుకు చివరిదాకా పోరాడింది. కానీ, మరుఫా అక్తర్, రితు మొనిలు పరుగులు కట్టడి చేసి బంగ్లాను గెలుపు దిశగా నడిపించారు. బంగ్లా బౌలర్లలో రీతు మోనికి రెండు, మరుఫా అక్తర్, నహిద అక్తర్, ఫాతిమా, రబయా ఖాన్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రీతు మోనికి లభించింది. మరో మ్యాచ్‌లో పాకిస్తాన్ మహిళలు శ్రీలంక స్పిన్నర్ల ముందు స్వల్ప స్కోర్‌కే పరిమితమయ్యారు. ఆసియా కప్ చాంపియన్ శ్రీలంక స్పిన్నర్ల ధాటికి పాక్ బ్యాటర్లు తేలిపోయారు. సుగంధిక కుమారి(3/19), కెప్టెన్ చమరి ఆటపట్టు (3/18)ల విజంభణతో వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. కెప్టెన్ ఫాతిమా సనా ఖాన్(30)కి తోడు నిదా ధార్(23) బ్యాటింగ్‌లో రాణించారు. ఆ తర్వాత చమరి సైతం తిప్పేయగా పాక్ అమ్మాయిలు చేతులెత్తేశారు. 13వ ఓవర్లో వరుస బంతుల్లో ఇద్దరిని ఔట్ చేసిన లంక కెప్టెన్ పాక్‌ను దెబ్బ తీసింది. 84కే 8 వికెట్లు పడిన దశలో ఫాతిమా సనా ఖాన్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దీంతో పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 116 పరుగులకే పరిమితమైంది. స్వల్ప ఛేదనలో శ్రీలంక ఓపెనర్ గుణరత్నే(20) రాణించినా.. మిగిలిన బ్యాటర్లు నిరాశపరిచారు. 3వికెట్ల నష్టానికి 47పరుగులతో పటిష్టంగా ఉన్న లంక జట్టును పాకిస్తాన్ బౌలర్లు ఫాతిమా(2/10), సదియా ఇక్బాల్(3/17), సొహైల్(2/17), సంధు(2/15) కట్టడి చేశారు. దీంతో శ్రీలంక జట్టు పవర్‌ప్లే ఓవర్లు ముగిసాక వరుసగా వికెట్లు కోల్పోయింది. లంక జట్టు 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 85పరుగులే చేయగల్గింది. దీంతో పాకిస్తాన్ 31పరుగుల తేడాతో ఘన విజయం సాధించగా.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫాతిమాకు లభించింది.

## ఆదుకున్న అభిమన్యు



ఇరానీ ట్రోఫీ రెస్టాఫ్ ఇండియా బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్(151) అజేయ శతకంతో మెరిసాడు. ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో 537పరుగుల భారీ స్కోర్‌ను అందుకునే క్రమంలో మూడోరోజు ఆట ముగిసే సమయానికి రెస్టాఫ్ ఇండియా జట్టు 4వికెట్ల నష్టానికి 289పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 9వికెట్ల నష్టానికి 536పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ముంబయి మరో పరుగు జతచేసి జునైద్ ఖాన్(0) వికెట్‌ను కోల్పోయింది. ఆ వికెట్‌ను ముఖేష్ కుమార్ పడగొట్టాడు. రెస్టాఫ్ ఇండియా బౌలర్లు ముఖేష్ కుమార్‌కు ఐదు, యశ్ దయాల్, ప్రసిధ్ కృష్ణకు రెండేసి, శరణ్ జైన్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్టాఫ్ ఇండియాకు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(9) నిరాశపరిచాడు. పడిక్కల్(16) కూడా నిరాశపరిచినా.. అభిమన్యు ఈశ్వరన్.. సాయి సుదర్శన్(32), ఇషాన్ కిషన్(38) సహకారంతో అజేయ సెంచరీతో కదం తొక్కాడు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి అభిమన్యు ఈశ్వరన్‌కు తోడు ధృవ్ జురెల్(30) క్రీజ్‌లో ఉన్నారు. ముంబయి బౌలర్లు మోహిత్ అవస్థికి రెండు, జునైద్ ఖాన్, తనుష్ కోటియన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

# 15 ఏళ్లకే టీమ్ ఇండియాలోకి వచ్చేలా ఉన్నాడే?



ఇండియాలో క్రికెట్ కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో రకాల క్రీడలు ఉన్నప్పటికీ క్రికెట్ నే అమితంగా అభిమానిస్తూ ఉంటారు క్రీడ అభిమానులు.క్రికెట్ మ్యాచ్ వస్తుందంటే చాలు ఎన్ని పనులు ఉన్నా సరే పక్కన పెట్టేసి టీవీలకు అతుక్కుపోతూ ఉంటారు. ఇంకొందరు డబ్బులు ఖర్చు పెట్టుకుని మరీ స్టేడియం కు వచ్చి ప్రత్యక్షంగా మ్యాచ్ చూడటానికి ఇష్టపడుతూ ఉంటారు. ఇక తమ అభిమాన క్రికెటర్లను దేవుళ్ళ లాగా ఆరాధించే ప్రేక్షకులు కోట్లాదిమంది ఉన్నారు అనడంలో సందేహం లేదు. అయితే ఇటీవల కాలంలో ఇండియన్ క్రికెట్లో ఎప్పటికప్పుడు కొత్త ఆటగాళ్లు తమ ప్రతిభతో అందరిని ఆశ్చర్యపరుస్తూనే ఉన్నారు. ఐపీఎల్ సహా దేశవాలి క్రికెట్లలో అదరగొట్టి టీమిండియాలోకి వస్తున్నారూ. ఇక ఇప్పుడు ఇలాంటి ఒక నయ టాలెంట్ తెరమీదకి వచ్చింది. అతని వయసు కేవలం 13 ఏళ్ళు మాత్రమే. కానీ అతని టాలెంట్ చూస్తే ఈ వయసులోనే టీమిండియాలోకి వచ్చేలా కనిపిస్తూ ఉన్నాడు. అతని వయసు 12 నుంచి 13 ఏళ్లు మాత్రమే ఉంటాయి. ఇప్పటికే రంజీ ట్రోఫీ కూడా ఆడేశాడు. అంటే ఏకంగా క్రికెట్ దిగజాలు సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్ ల కంటే చిన్న వయసులోనే దేశవాలి క్రికెట్ లో అత్యుత్తమమైన ఫస్ట్ క్లాస్ క్రికెటర్గా అదరగొడుతూ ఉన్నాడు. 13 ఏళ్లకే అండర్ 19 జాతీయ జట్టుకు ఆడుతూ సెంచరీ కూడా నమోదు చేశాడు. అది కూడా అతి తక్కువ బంతుల్లోనే సెంచరీని కొట్టి చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు భారత్లో పర్యటిస్తుంది. మొన్నటి వరకు టి20 సిరీస్ ఆడింది. ఇప్పుడు నాలుగు రోజుల మ్యాచ్లో భారత యువ జట్టుతో చెన్నైలో తలబడుతుంది. ఈ మ్యాచ్ లో అత్యంత వేగంగా సెంచరీ కొట్టాడు ఓ కుర్రాడు. అతను కుర్రాడు కాదు పిల్లాడు మాత్రమే. ఎందుకంటే అతని వయసు 13 ఏళ్లు. అతని పేరు వైభవ్ సూర్యవంశి. 58 బంతుల్లో సెంచరీ కొట్టేశాడు. భారత్ తరపున అత్యంత వేగవంతమైన యూత్ టెస్ట్ సెంచరీ ఇదే కావడం గమనార్హం. 13 ఏళ్ల వయసుకే ఇలాంటి ప్రదర్శన చేస్తున్న ఇతగాడు.. 15 ఏళ్లకే టీం ఇండియాలోకి వచ్చేలాగే కనిపిస్తూ ఉన్నాడు అని ఎంతోమంది క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## హిందీనగర్ లో డిజిటల్ కార్డ్ వివరాల సేకరణ



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:శుక్రవారంనాడు గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్ హిందీనగర్ ప్రాంతంలో 1000 గృహలను డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా వివరాలు సేకరించడం జరిగింది. అప్లికేషన్ లో ఇంటి నెంబర్ మరియు ఫోన్ నెంబర్ల యొక్క వివరాలు లేకపోవడం వల్ల ఇంబ్బంలు అవుతున్నాయి.సంబంధిత అధికారులకు మనవి ఏమనగా సరైన వివరాలు అందించి అర్హతలు వున్న ప్రతి పేదవారికి మేలు జరగలానే ముఖ్యమంత్రివర్యులు సంకల్పం నిజం చేయగలరని మనవి. ఈ కార్యక్రమంలో సర్కిల్ 14 ఏఎమ్సీ శైలజగారు సిఓ సమయ్య గారు సర్కిల్ 14 పిఓలు మరియు బద్దం సతీష్గౌడ్కన్వీనర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్.నిర్మల్ కుమార్ యాదవ్ ఏఐసీసీ ఓమీసీ కన్వీనర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్‌రాజ్,శ్రీనివాస్,నగేష్ ,చేతన్ తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా కోర్టు లో బతుకమ్మ వేడుకలు. హాజరైన జిల్లా జడ్జి



కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:బతుకమ్మ పండుగలో భాగంగా కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలోని బతుకమ్మ వేడుకలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ హాజరై బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. మహిళ న్యాయమూర్తులు, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అధిక సంఖ్య లో పాల్గోన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయ వాదులు



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఖలీమ్ పై సైదాబాద్ ఎస్ ఐ , కానిస్టేబుల్ దాడిని ఖండిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ హైదరాబాద్ వారి పిలుపు మేరకు తమ విధులను శుక్రవారము బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతు న్యాయ వాదులను లక్ష్యం గా చేసుకొని పోలీసులు దాడి చేస్తున్నారని, న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సెక్రటరీ భీమా సాయెబ్ , మేంబర్ బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ గుప్త, నరేష్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, కొలకాని భూమయ్య, కె చంద్రమౌళి, కొత్త నరసింహ రెడ్డి, ఎస్ శ్రీధర్ రావు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పేరుక శ్రీనివాస్, తిరుపతి, పటేల్, శ్రీనివాస్, సింగ్, భార్గవ్, స్వామీ, సుధాకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## 18 వ డివిజన్ వాటర్ వర్క్స్ అధికారులకు పిర్యాదు



**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 04** అక్టోబరు 2024:మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ కార్య కర్తలు సేకరించిన ప్రజాభి ప్రాయ సేకరణ ద్వారా డాలర్ హిల్స్ కాలనీ, ఖిజ్రా కాలనీ దగ్గర బూస్టర్ నిర్మించడం అట్టి బూస్టర్ ట్రాన్స్ఫార్మర్ లేదని కొద్దికాలం తరువాత సాంకేతిక కారణాల వల్ల వినియోగంలో లేదనీ అట్టి విషయమై వాటర్ వర్క్స్ 18 వ డివిజన్ జనరల్ మానేజర్ ఆఫీసులో వ్రాత పూర్వక పిర్యాదు బి.ఆర్.ఎస్ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో కార్య నిర్వాహక అధ్యక్షుడు కుంభగాళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, మహమ్మద్ కలీం, షేక్ ఆరిఫ్, సంగం శ్రీకాంత్, యలాల కిరణ్, జైరాం, టైగర్ రేఖ, అశ్వక్ అలీ, ఈదులకంటి మహేష్, కృపాకర్ మొదలగు వారందరు కలసి ఇవ్వడం జరిగినది.

## ఖమ్మంలో ప్రజల ఆకలి తీరుస్తున్న అన్న కాంటీన్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లాలో టిడిపి రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో మొబైల్ కాంటీన్ ద్వారా రోజు కు 300 మందికి పైగా పేద ప్రజలకు ఆహారం అందిస్తూ ఆకలి తీరుస్తున్నారు తన సొంత ఖర్చులతో పేదలకు వైద్యం చేపిస్తున్నాడు అంతేకాకుండా కరోనా కాలంలో వరదల కాలంలో అనేక మందికి దుస్తులు బియ్యం సరుకులు పంపిణీ చేశారు రోజు రెండు కూరలు సాంబార్ తో అన్నదానం చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి ఖమ్మం రూరల్ మండలం నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకి ప్రభుత్వం ప్రకటించిన తక్షణ ఆర్థిక సహాయం 16,500 అందరికీ వేయాలి సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ డిమాండ్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మంలో మున్నేరు వరద ముంపున గురైన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన 16,500 వెంటనే వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షునిగా సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ ఆగస్టు 31 వ తారీఖున వచ్చిన వర్షాలకు మున్నేరు వరద ఉప్పొంగి 3 టౌన్ ప్రాంతంలో వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ మోతి నగర్ పెద్దమ్మ తల్లి గుడి పంపింగ్వేల్ రోడ్డు సుందరయ్య నగర్ ఈ ప్రాంతాలన్నీ కూడా వరద ముంపుల గురై ఇంట్లో సామాన్లు మొత్తం టీవీ ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ బట్టలు చదువుకునే పిల్లల పుస్తకాలు ఇంటి డాక్యుమెంట్స్ పిల్లల సర్టిఫికెట్లు అన్నీ కూడా వరద ముంపనకు గురై పనికిరాకుండా పోయినాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పెట్టి అరాకొర సర్వేలు చేసి చాలామంది నిర్వాసితులకు బాధితులకు నష్టపరిహారాన్ని అందించడంలో అధికారులు విఫలమయ్యారు. కావున ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో బాధితులకు 16,500 తో పాటు వరదలలో నష్టపోయిన ఆస్తి నష్టానికి 3 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరడం జరిగింది. దానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గారు మరల ఏదైతే వర్ధముంపును గురైన ప్రాంతాలు ఉన్నాయో ఆ ప్రాంతాలకు అధికారులను పంపించి సర్వే చేయించడం జరుగుతుందని మీరు కోరిన డిమాండ్ ఏదైతే ఉందో అది ప్రభుత్వానికి తెలియపరుస్తానని ఆయన సానుకూలంగా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, సిపిఎం ఖమ్మం 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, షేక్ హి, శీలం వీరబాబు,నాయిని నరసింహారావు, సారంగి పాపారావు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బెటి పుల్లయ్య, సిద్ధల రాజు, షేక్ అమీనా, హెచ్ పీరయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో తప్పులు జరుగకుండా పకడ్బందీగా నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ గౌతమ్





ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 4:ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో ఏలాంటి తప్పులు జరుగకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పొట్రు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మూడు చింతల పల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో నమోదైన వివరాల నివేదికలను జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా తో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వేలో కుటుంబాల వివరాలను తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సర్వేలో కుటుంబాల వివరాలను పారదృకంగా సేకరించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానులుగా నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని కొన్ని సమస్యలను తీర్చాలని కలెక్టరుకు అర్జీలను అందజేసారు. కలెక్టరు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి అక్టోబర్ 4:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వంలో కల్పించిన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మూడుచింతల పల్లిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భవనం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సౌకర్యాలు అన్ని బాగున్నాయని, వీటిని వంద శాతం వినియోగించాలని అన్నారు. రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచంచారు. యూపిహెచ్సిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలలో ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్న సందర్భంగా జ్వరంతో వచ్చే పేషంట్లకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టరు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ రఘునాథస్వామి, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి** అక్టోబర్ 04 : మంచిర్యాల జిల్లాలో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు-అశోక్రోడ్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, ఇందు కొరకు మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలలోని ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వేను సకాలంలో పూర్తి చేసి 9వ తేదీన వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఒకేసారి పూర్తి వివరాలు సేకరించాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారి నుండి వివరాలు సేకరించాలని, కుటుంబంలో వయస్సు రీత్యా పెద్దవారైన మహిళను కుటుంబ పెద్దగా నిర్ణయించి మిగిలిన వారిని ఆ వ్యక్తితో కలిగిన సంబంధంతో సహా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సర్వే బృందాలకు అందించిన జాబితా ప్రకారం పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు.

ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి తహసీల్దారు కార్యాలయం నిర్మాణ పనుల పరిశీలన

### మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



నూతనంగా నిర్మిస్తున్న మూడుచింతలపల్లి తహసీల్దారు కార్యాలయంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్టాంగ్ర్ రూమ్ లను ఆధునీకురణ పద్ధతులతో నూతన భవనాన్ని నిర్మించి, నిర్మాణం ఒక ఉదాహరణగా ఉండేలా చూడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తహసీల్దారు వెంకట నర్సింహారెడ్డికి సూచించారు.

శుక్రవారం మూడుచింతలపల్లిలో నిర్మిస్తున్న తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అద్దెభవనంలో ఉంటున్న తహసీల్లారు కార్యాలయానికి సొంత భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, కార్యాలయ నిర్మాణంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్టాంగ్ర్ రూమ్ లను ఆధునీకురణ పద్ధతులతో నిర్మించాలని అన్నారు. కంప్యూటర్ రూములు, సిబ్బందికి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఇంకా ఎన్నిరోజులలో నిర్మాణం పూర్తవుతుందని, ఇప్పటి వరకు ఎంత ఖర్చు ఐందని, ఇంకా ఎంత ఖర్చు అవుతుందని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

## యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాల వైపు పయనించడం హర్షణీయం..

**గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో హొటల్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన**

**..... నీలం మధు ముదిరాజ్‌లి**

**కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి.**



**సంగారెడ్డి అక్టోబర్ 04 ప్రజ బలం ప్రతినిధి:** జిల్లాలోని గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో హొటల్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్.

అంతకముందు టీపీసీసీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి మరియు గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, ప్రతాప్ రెడ్డి గార్లతో గుమ్మడిదలలో మర్యాదపూర్వకంగా భేటీ అయి పలు విషయాలపై చర్చించడం జరిగింది.

యువత ఉద్యోగం ఒకటే కాకుండా సొంతంగా స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకుని ఆదాయం పొందే విధంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం హర్షినియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి కామన్ వద్ద దోమడుగు గ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు భరత్ శెట్టి గారి శ్రీ రాఘవేంద్ర భవన్ హొటల్ మరియు నాగరాజు గారి నూతన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాలు ఎంచుకోవడంతో తమ కాలమీద తామే నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. భారత్ శెట్టి మరియు నాగరాజు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమలవాసు, నర్సింలు,గారెల మల్లేష్, తుడుం శ్రీనివాస్, రవి చారి, నర్సింలు, వెంకటేష్, శంకర్,బిక్షపతిరెడ్డి, వీరేష్, అశోక్, హుస్సేన్, మోసిన్, సురేష్, శేఖర్,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04** :మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో రోడ్లు-భవనాలు, పోలీస్,ట్రాఫిక్, జాతీయ రహదారులు, రవాణా,ఆబ్కారీ-మద్యనిషేధ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై కొన్ని ప్రాంతాలలో సరైన విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, ఈ విషయంపై జాతీయ రహదారుల శాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించి సకాలంలో లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, మూలమలుపు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో వాహనదారులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని నిరోధించే విధంగా వేగపరిమితి బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలోని షాపింగ్ మాల్స్, బహుళ అంతస్తుల భవనాలలో తప్పనిసరిగా వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక స్థలాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ప్రాంతాలలో వీధి విక్రయదారులు రోడ్లపై కూరగాయలు, ఇతర వ్యాపారాలు జరుపకుండా ప్రత్యేక స్థలాలు కేటాయించాలని తెలిపారు. రహదారులపైకి వచ్చిన పశువులను అదుపులోకి తీసుకొని ప్రత్యేక స్థలంలో ఉంచి వాటి యజమానులు వచ్చినప్పుడు జరిమానా విధించాలని, రహదారులు, మూలమలుపు, అటవీ చెకోపోస్టుల వద్ద రేడియంను వినియోగించి సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం - పొనకల్ బస్టాండ్ ప్రాంతంలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నందున నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, కె.జి. వీల్స్ కారణంగా రహదారులు పాడవకుండా మొదటిసారి హెచ్చరించాలని, మళ్ళీ వచ్చినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిని రహదారుల మరమ్మత్తుల కొరకు చేపట్టవలసిన చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూరారంలో ప్రొసీడింగ్స్ పంపిణీ

## హామీలను అమలు చేస్తున్నాం

## కాంగ్రెస్ నాయకుడు అన్నవేణి భాను



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ అక్టోబర్ 04** : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నవేణి భాను పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సూరారం గ్రామపంచాయతీలో ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సంబంధించిన ప్రొసీడింగ్స్ సూరారంలో అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉందన్నారు. అక్టోబర్ మొదటి వారంలో అందరికీ కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగరెడ్డి మల్లారెడ్డి, నాగిరెడ్డి రవి, చెల్ల శ్రీనివాస్,ఎండి రహీం,జల్లిల్,ఇబ్రహీం, కాజా మియ గ్రామ ప్రజలు,గ్రామ సెక్రెటరీ వీనతి,కారోబారి బండి మల్లేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కంటి పరీక్షలు



**ఇల్లందకుంట ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 4** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంట మండల వైద్య అధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాసు మాట్లాడుతూ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య అధికారి ఉప వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.వారి కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్ కంటి పొరల సమస్యలు ఉన్నవాళ్ళకు ఆపరేషన్ కి రిఫర్ చేశామని, ఆపరేషన్ అవసరంలేని కార్మికులకు కంటి అందాలను అందజేసినట్టు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ జలంధర్.ఎంపీడీఓ పుల్లయ్య.ఏపీఓ రాజేశ్వర్ రావు, డాక్టర్ కళ్యాణ్,శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు, ఇల్లు కోసం పోరు పాదయాత్ర

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వెన్నెల నగర్ లోని ప్రజలకు 75 గజాలు స్థలమిచ్చి ఈరోజు వరకు వారికి సరైన ఇల్లు, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు సమస్య తెలిపినా పట్టించుకోకపోవడంతో సేవ్ కొత్తగూడెం- సేవ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ప్రజలు పోరు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా జలాల్ మాట్లాడుతూ.... గత కొంతకాలం క్రితం 75 గజాలు స్థలం ఇచ్చిన ప్రభుత్వం వారికి కనీస ఇల్లు, మౌలిక సదుపాయాలు కల్పించకపోతే నిరుపేదలు ఎలా జీవించాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇల్లు లేని వారికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, 832 కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

### రూ.4 కోట్ల గంజాయి దగ్ధం

ఖమ్మం జిల్లాలో పట్టుబడిన 1611.947 కేజీల గంజాయిని అధికారులు కాల్చివేసారు. వీటి విలువ దాదాపు రూ. 4 కోట్లు వుంటుంది. ఖమ్మం జిల్లాలోని నాలుగు పోలీస్ స్టేషన్లోని గంజాయిని దగ్దం చేసారు. ఖమ్మం ఎక్సైజ్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లో పరిధిలో 1611.94 కిలోల గంజాయిని దగ్ధం అయింది. ఖమ్మం జిల్లా ఐఎన్ టి సి కాంప్లెక్స్ లోని ప్రభుత్వ అనుమతి పొందిన ఏ డబ్ల్యు ఎం కన్సల్టింగ్ కేంద్రంలో అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ ఆధ్వర్యంలో గంజాయిని ద్వంసం చేసారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 4** శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ ఏరియాలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫర్హానుద్దున్ ఆధ్వర్యంలో 16 వ వార్డులో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. నలుగురికి జ్వర పీడితులకు ఆర్ డీ టి కిట్స్ ద్వారా డెంగీ మరియు మలేరియా వ్యాధులకు సంబందించిన పరీక్షలు నిర్వహించడం జరిగినది. అదేవిధంగా 29 వ వార్డులో డాక్టర్ చందన, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 44 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఇద్దరికీ జ్వర పీడితులకు ఆర్ డీ టి కిట్స్ ద్వారా మలేరియా మరియు డెంగీ పరీక్షలు చేయడం జరిగింది.రెండు వైద్య శిబిరములకు వచ్చిన ప్రజలకు అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్త పోటు పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి తగిన మందులు ఇవ్వడం జరిగినది. సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించనైనది. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం ప్రతి ఒక్కరు డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, 16 వ వార్డ్ 29 వ వార్డ్ కౌన్సిలర్స్ కుతాడి రాజయ్య, రావి కంటి రాజకుమార్, ఏఎన్ఎం లు వాణిశ్రీ,రాధ,సజీదాపర్వీన, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాటు చేయాలి.
## మండల ప్రత్యేక అధికారి పుల్లయ్య.



**ఇల్లందకుంట ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 4**సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ప్రజలు ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బతుకమ్మ ఘాట్లలో ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి పుల్లయ్య అన్నారు. ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజున బతుకమ్మ ఏర్పాట్లపై కార్యదర్శిలు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చెరువుల దగ్గర కుంట్ల దగ్గర అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# వెంకట్రావుపేటలో 500 రూపాయల సబ్సిడీ పత్రాలు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 :** గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు సబ్సిడీ పత్రాలు మహిళాలకు లబ్దిదారులకు పంపిణీ శుక్రవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నెలిమేల రాజు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న 6 గ్యారంటీలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలో ఇది ఒకటి అనగా గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ,ఎంపీవో కార్యదర్శి మండల ప్రత్యేక అధికారాలు,లక్షెట్టిపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,యూత్ అధ్యక్షుడు అంకతి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నలిమెల సత్తయ్య, మాజీ సర్పంచ్ నిమ్మాద్రి మాజీ ఉప సర్పంచ్ కోన క్రిష్ణయ్య,మాజీ వార్డు సభ్యులు బండి రాయలింగు,తోట రాజయ్య,మెరుపు లింగన్న,బత్తుల మురళి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోతురాజుల రామచంద్ర,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పైన చిన్నయ్య ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి బుచ్చన్న వెంకట్రావుపేట్ గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు మందమడు ఉపాధ్యక్షుడు కుందారపు ప్రసాద్,సురేష్,శేఖర్, యూత్ అధ్యక్షుడు మంద మధు,తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ డే బ్యానర్ ఆవిష్కరణ

జయశంకర్ భూపాలపల్లి, ఓల్డ్ హార్ట్ డే బ్యానర్ ఆవిష్కరించిన జయశంకర్ భూపాలపల్లి డి ఎం ఎన్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్. ఈ యొక్క ప్రోగ్రాం వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడం వలన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం యొక్క ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ డిఎన్ఏ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలియజేశారు.

50 ఏళ్లు దాటిన వారు మాంసా కృతులు తీసుకోకూడదని శాకాహారం మాత్రమే తీసుకోవాలని తెలిపారు. రక్తనాళాలలో కొవ్వు పేరుకొని గుండె పోటుకు దారితీస్తుందని దీనివలన సడన్ గా హార్ట్ ఎటాక్ కానీ ఫ్రెండ్స్ తో గాని రావచ్చునని, 50 ఏళ్లు పైబడిన వారు ప్రతి ఒక్కరు లిపిడ్ ప్రొఫైల్ ద్వారా వారి శరీరంలోని కొవ్వు శాతాన్ని గుర్తించి ఇంతకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో డెమో శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు

# కొర్విచెల్మ గ్రామంలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు సబ్సిడీ పత్రాలు మహిళకు పంపిణీ



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ అక్టోబర్ 04** : మంచిర్యాలలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామ పంచాయతీలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ పత్రాలను మహీళకు శుక్రవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో ఇది ఒకటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయల సబ్సిడీ సిలిండర్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు.హామీలో ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జూనెద్ కాంగ్రెస్ సినియర్ నాయకుడు ముద్దసాని వేణు యంగ్ %డ%డైనమిక్ లీడర్ ముత్తె వెంకటేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పిసారీ సత్తయ్య,మునిమాడుగుల శ్రీను,యూత్ స్టార్ గట్టెపల్లి సత్యం,అబ్దుల్ నబీ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్పన్ ప్రయాస్




**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4:** శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఘట్‌కేసర్ విద్యార్థులు నిర్వహిస్తున్న సేవా సంస్థ బచ్పన్ ప్రయాస్ వారి కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అజ్ఞానాన్ని నిర్మూలించి, పిల్లలకు సుఖమయమైన బాల్యాన్ని అందించాలనే సంకల్పం గురించి వివరించారు.

'బచ్పన్ ప్రయాస్' అనే విద్యార్థులే నడిపించే ఈ ఎన్జీవో, అనాధాశ్రమాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల తాగునీటి శుద్ధి పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన వస్తువులను అందించడం ద్వారా సమాజానికి విశేష సేవలందిస్తున్నది.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి మాట్లాడుతూ, "విద్య అనేది సమాజాన్ని మారుస్తుంది. ఈ విద్యను అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలు ఉత్తమ జీవితాన్ని గడపడానికి మార్గం సుగమమవుతుంది" అని అన్నారు. విద్యార్థులు నిర్వహించే ఈ సేవా కార్యక్రమాలు సమాజంపై మంచి ప్రభావాన్ని చూపడం వలన, విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.

శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఘట్‌కేసర్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా వాక్ ఫర్ ఏ కాజ్, సపోర్టింగ్ హ్యాండ్స్ వంటి కార్యక్రమాలు విస్తృత ప్రజాదరణ పొందుతున్నాయని, విద్యార్థుల కృషి మరింత పురోగమించాలని ఆకాంక్షించారు.

# లే-అవుట్లక్రమబద్దీకరణప్రక్రియవేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 :** మంచిర్యాల జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్.) ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పట్టణ ప్రణాళిక అధికారి,డి.టి.సి.పి. అధికారి బి.సంపత్, నీటి పారుదల శాఖ ఎ.ఈ.ఈ.,రెవెన్యూ శాఖ ఆర్.ఐ.లతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం,వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తు సంబంధిత ప్లాట్ ఈ అంశాల పరిధిలో ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం దరఖాస్తును తిరస్కరించి దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని తెలిపారు. అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు.నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నాలాలు, ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్లను పరిశీలించడం జరుగుతుందని, వీటి సమీపంలోని ప్లాట్లకు దరఖాస్తులను పరిశీలించి నిబంధనలకు లోబడి నిరభ్యంతర పత్రాలు (నో-అబ్జక్షన్) జారీ చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన ప్లాట్లకు రహదారులు, సరిహద్దులను పంచాయతీ కార్యదర్శులు నిర్ధారించడం జరుగుతుందని, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. పథకంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన భూముల సర్వే నంబర్ ప్రకారం రికార్డులు,మ్యాప్లు సరి చూసుకొని తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

ఖమ్మం జిల్లాలో పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీలో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు, ఒకటి పట్టణ, రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబం లో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com